మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 25.09.2026 | సంపుటి : 01 | సంచిక : 266 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | FRIDAY | 25.09.2026 | Volume : 01 | Issue : 266 | Pages : 12 | Cost : 2/-

## 22ఏ భూముల వ్యవహారంపై
# కొత్త కమిటీ

● పలు జిల్లాల్లో భూ అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై విచారణకు ప్రభుత్వం నిర్ణయం




**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** తెలంగాణలో 22ఏ భూముల వ్యవహారంతో పాటు పలు జిల్లాల్లోని భూములకు సంబంధించిన అక్రమాలు, నిబం ధనల ఉల్లంఘనలపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 16న శాసనసభలో 22ఏ భూముల అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చ అనంతరం మరింత లోతైన పరిపాలనా విచారణ అవసరమని ప్రభుత్వం నిర్ణయించింది. కమిటీకి కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్ ఎ. శ్రీదేవసేన అధ్యక్షురాలిగా వ్యవహరించనున్నారు. రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సభ్యులుగా ఉంటారు. సంబంధిత జిల్లాలకు

మిగతా2లో...



## నెల రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా తనిఖీలు

### - మంత్రి దామోదర కీలక ఆదేశాలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ప్రతి ఆస్పత్రి కూడా ఫైర్, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ మెయింటనెన్స్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించేలా, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లోనూ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను పటిష్టంగా అమలు చేసేలా సమగ్ర గైడ్‌లైన్స్ రూపొందించాలని అధికారులను రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రోగులు, సిబ్బందిని సురక్షితంగా తరలించేలా వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో నెల రోజుల్లో ఫైర్, ఎలక్ట్రికల్, స్ట్రక్చరల్ సేఫ్టీల ఆడిట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆస్పత్రుల్లో ఫైర్, ఎలక్ట్రికల్, స్ట్రక్చరల్ సేఫ్టీలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇక నుంచి ఫైర్, ఎలక్ట్రికల్ సేఫ్టీలపై ప్రతి ఆరు నెలలకోసారి, భవనాల నిర్మాణ పటిష్టతపై

మిగతా2లో...

# వెల్‌కమ్...కామ్రేడ్

● జిన్‌పింగ్‌కు రెడ్‌కార్పెట్ స్వాగతం ● స్వయంగా ఆహ్వానించిన ట్రంప్



**వాషింగ్టన్ సెప్టెంబర్ 24 :** వాణిజ్యం, సాంకేతికత, తైవాన్, ఇరాన్ వంటి అంశాలపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికాలో చైనా అధినేత జిన్‌పింగ్ పర్యటన ప్రారంభమైంది. అగ్ర రాజ్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు పరీక్ష పెట్టే మూడు రోజుల పర్యటన కోసం వాషింగ్టన్ చేరుకున్న జిన్‌పింగ్‌కు

మిగతా2లో...

## దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

### - హైకోర్టు తీర్పులో జోక్యానికి నిరాకరణ.. పిటిషన్ కొట్టివేత



**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సంబం ధించిన అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించినట్లు పేర్కొంటున్నా రు. ఒక రాజకీయ పార్టీ నుంచి ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం మరో పార్టీ

మిగతా2లో...




## జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

### - ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ

**హైదరాబాద్:సెప్టెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ వ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ప్రక్రియపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే సర్ సర్వే పై కేంద్ర ఎన్నికల కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తాయని జాతీయ మీడియాల్లో కథనాలు వచ్చాయి. దీంతో ప్రధాన ఎన్నికల

మిగతా2లో...

## 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

### - కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే



2లో

## నీటి సంపుల్లో పడి ఇద్దరు బాలుర మృతి

### - మహబూబ్‌నగర్ జిల్లాలో విషాదం



**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బాలురు నీటి సంపుల్లో పడి మృతి చెందారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్రలో బీహార్‌కు చెందిన ఎనిమిదేళ్ల ఆర్యన్ నీటి సంపులో పడి మృతి చెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరో ఘటనలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం తిరుమలగిరికి చెందిన 13 ఏళ్ల హనుమంతు కొండారెడ్డిపల్లి

మిగతా2లో...

# జూరాలకు కృష్ణా జలాలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో వానాకాలం పంటలను కాపాడటంతో పాటు తాగునీటి అవసరాలు తీర్చేందుకు కృష్ణా జలాలను జూరాల ప్రాజెక్టుకు విడుదల చేయించినట్లు రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గురువారం వనపర్తి కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులతో కృష్ణా జలాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాగు, తాగునీటి అవసరాల కోసం సుమారు 18.19 టీఎంసీల నీరు అవసరమవుతుందని తెలిపారు. ప్రస్తుతం జూరాలలో ఉన్న సుమారు 7 టీఎంసీల నీటితో పాటు కర్ణాటక నుంచి వచ్చే నీరు, ఇతర వరద

మిగతా2లో...

# ఆయిల్‌పామ్ రైతులకు దెబ్బ

### - సుంకం తగ్గింపుపై మంత్రి తుమ్మల ఆగ్రహం



**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను దెబ్బ తీసేలా కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వైపు రైతులను ఆయిల్ పామ్

మిగతా2లో...



## నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు
# ప్రచారం

● దానంపై సుప్రీం తీర్పు.. రేవంత్‌కు చెంపపెట్టు : హరీశ్‌రావు ● పరువు నష్టం కేసులో ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరు

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వాళ్లు బురదలో ఉండి.. ఆ బురదను తమకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో ఎవరినీ వదిలిపెట్ట బోమని హెచ్చరించారు. తాను క్షుద్రపూజలు చేయిస్తున్నానని ఆరోపించిన కాంగ్రెస్ నేతలపై పరువునష్టం దావా వేసిన హరీశ్‌రావు.. ఈ కేసు విచారణకు గురువా రం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు

మిగతా2లో...

శుక్రవారం,
సెప్టెంబర్ 25, 2026
ప్రజావాణి తెలుగు దైలీ



# 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

**హైదరాబాద్:సెప్టెంబర్ 24 :** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను చేయాలని 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ భారతదేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించారని డిప్కే ఆరోపించారు. ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి, ఎవరు ఓటు వేయాలి , ఎవరు వేయకూడదు అనే విషయాన్ని ప్రభుత్వమే నిర్ణయిస్తోందని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా 13 కోట్లకు పైగా ఓట్లు తొలగించబడ్డాయి. ఇది చిన్న సంఖ్య కాదు, ఈ తొలగింపు మొత్తం ఓట్లలో సుమారు 13-14 శాతానికి సమానమని తెలిపారు. ఈ నేపథ్యంలో తాజా పత్రికా సమావేశంలో అభిజీత్ దీప్కే సీఈసీ జ్ఞానేశ్ కుమార్పై మండిపడ్డారు. ఈ ఉదంతాలు ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశంలోనే అతిపెద్ద దేశద్రోహి అని నిరూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాబోయే 48 గంటల్లోగా ఆయన రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు తెరతీస్తామని అల్టిమేటమ్ జారీ చేశారు.

# నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. విచారణ అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ.. ఈ నెల 30న తన స్టేట్మెంట్ను నమోదు చేస్తామని కోర్టు చెప్పిందన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడాలని స్పీకర్ ప్రయత్నించారని, కానీ.. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పు ఆ ఎమ్మెల్యేలకు గుణపాఠంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతైనా వారికి కనువిప్పు కలగాలన్నారు. రాజ్యాంగ సంరక్షకుడిగా వ్యవహరిస్తానన్న కాంగ్రెస్ నేత రాహుల్గాంధీ ఇప్పుడేమి చేస్తున్నారని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో ఆయన రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్కు పాల్పడుతోందని, సీఎం రేవంత్రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీల అమలు ఏమైందని హరీశ్రావు ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా ఇప్పటివరకు డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని, సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చినా స్పీకర్ పట్టించుకోవడం లేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు మాటలతో కాలం గడుపుతున్నారని, రాష్ట్రం తిరోగమ నం దిశలో పయనిస్తోందని విమర్శించారు. ఎల్నినో పేరు చెప్పి చేతులు దులుపుకొంటున్నారని, ప్రతిపక్షం గా ప్రభుత్వాన్ని నిలదీస్తే సహించలేక పోతున్నారని అన్నారు.

# నెల రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదికోసారి ఆడిట్లు నిర్వహించాలనీ, ఆడిట్లో గుర్తించిన లోపాలను నివేదికలకే పరిమితం చేయకుండా నిర్దిష్ట టైమ్బాండ్తో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. **సమగ్ర గైడ్లైన్స్, చెక్లిస్ట్తో జీవో** ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీకి సంబంధించి అన్ని అంశాలను కవర్ చేసేలా సమగ్ర గైడ్లైన్స్, స్టాండర్డ్ చెక్లిస్ట్తో ప్రత్యేక జీవో జారీకి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ఫైర్ అలారం, ఫైర్ ఎక్స్టింగ్విషర్స్, హైడ్రెంట్స్, స్ప్రింక్లర్ సిస్టమ్, ఫైర్ వాటర్ లైన్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్స్, ఎమర్జెన్సీ లైటింగ్, ఎలక్ట్రికల్ ప్యానెల్స్, వైరింగ్, డీజీ సెట్లు, ఏసీ యూనిట్లు, ఆక్సిజన్ సప్లై వ్యవస్థలు తదితర అంశాలతో పాటు ఎమర్జెన్సీ రెస్పాన్స్, ఎవాక్యుయేషన్ ప్రోటోకాల్స్ను కూడా చెక్లిస్ట్లో చేర్చాలని సూచించారు. ప్రతి ఆస్పత్రిని కూడా సెన్సిటివ్, నాన్-సెన్సిటివ్ జోన్లుగా విభజించాలనీ, సెన్సిటీవ్ జోన్లలో ప్రత్యేక భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి సిబ్బందికి క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహించి శిక్షణ ఇవ్వాలని సూచించారు.

# 22ఏ భూముల వ్యవహారంపై కొత్త కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన అంశాలను పరిశీలించే సమయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు కూడా కమిటీలో భాగస్వాములుగా వ్యవహరించనున్నారు. **పలు అంశాలపై సమగ్ర విచారణ** కమిటీ కేవలం 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ భూములు, మిగులు భూములు, అసైన్డ్ భూములు, జాగీర్, భూదాన్, ఇనాం, అటవీ భూములు, భూసేకరణ, పునరావాసం, నీటి వనరులు, వాటి పరీవాహక ప్రాంతాలు, భూ రికార్డులకు సంబంధించిన అంశాలను కూడా పరిశీలించనుంది. చట్టాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారిక ఆదేశాల ఉల్లంఘనలు జరిగాయా అనే అంశాన్ని పరిశీలించి బాధ్యతను నిర్ధారించడంతో పాటు అవసరమైన చర్యలను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. విచారణకు అవసరమైన పత్రాలు, రికార్డులు, సమాచారాన్ని ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా, జిల్లా కలెక్టర్ల నుంచి, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఆధీనంలోని ఇతర సంస్థల నుంచి కోరే అధికారం కమిటీకి ప్రభుత్వం కల్పించింది. అవసరాన్ని బట్టి నిర్దిష్ట అంశాలపై మధ్యంతర నివేదికలను కూడా సమర్పించవచ్చు. తుది నివేదికను వీలైనంత త్వరగా ప్రభుత్వానికి అందించాలని ఆదేశించింది. **పలు జిల్లాల్లోని భూములపై దృష్టి** ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివిధ జిల్లాల్లోని పలు భూ వ్యవహారాలను పరిశీలనకు చేర్చినట్లు నివేదికలు వెల్లడించాయి. సిద్దిపేట, రంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మహబూబ్నగర్, హైదరాబాద్ తదితర జిల్లాల్లోని భూములకు సంబంధించిన అంశాలు ఇందులో ఉన్నట్లు సమాచారం. ఇందులో మాజీ ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు, అనుబంధ వ్యక్తులు లేదా సంస్థలకు సంబంధించిన భూములపై వచ్చిన ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇవి విచారణలో పరిశీలించాల్సిన ఆరోపణలు మాత్రమేనని, కమిటీ తుది నిర్ధారణ చేయాల్సి ఉంది. **గతంలో మరో కమిటీ ఏర్పాటు** ఇదిలా ఉండగా, 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సెప్టెంబర్ 18న మరో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీకి భూపరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేశ్కుమార్ అధ్యక్షుడిగా, న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, రిజిస్ట్రేషన్లు-స్టాంపుల శాఖ ఉన్నతాధికారి రాజీవ్గాంధీ హనుమంతు సభ్యులుగా నియమితులయ్యారు. 22ఏకు సంబంధిం చిన 12 రకాల సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించడం ఆ కమిటీ ప్రధాన ఉద్దేశం. తాజాగా ఏర్పాటు చేసిన కమిటీ మాత్రం 22ఏ అంశం తో పాటు పలు రకాల భూ అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలను పరిశీలించనుంది. దీంతో రాష్ట్రంలో భూములకు సంబంధించిన వివాదాలు, నిషేధిత జాబితా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ రికార్డుల అంశాలపై ప్రభుత్వం విస్తృతంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# ఆయిల్పామ్ రైతులకు దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

సాగు వైపు ప్రోత్సహిస్తూ.. మరో వైపు విదేశీ పామాయిల్ దిగుమతులకు అనుకూలంగా సుంకాన్ని తగ్గించడం ద్వంద్వ విధానానికి నిదర్శనమని విమర్శించారు. క్రూడ్ పామాయిల్ పై మొత్తం దిగుమతి సుంకాన్ని 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గించడం వల్ల విదేశీ పామాయిల్ కు పోటీ ప్రయోజనం పెరిగి, దేశీయంగా ఆయిల్పామ్ గెలల ధరలపై ఒత్తిడి పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కోరుతున్న సమయంలో కేంద్రం సుంకాన్ని తగ్గించడం బాధ్యతారాహిత్యమైన నిర్ణయమన్నారు. ఆయిల్ పామ్ సాధారణ సీజనల్ పంట కాదని, రైతులు ఏళ్లపాటు పెట్టుబడులు పెట్టి సాగు చేసే దీర్ఘకాలిక పంట అని తుమ్మల తెలిపారు. మొక్కలు నాటిన వెంటనే ఆదాయం రాదని, నీరు,ఎరువులు,నిర్వహణపై నిరంతరం ఖర్చు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఇలాంటి పంటకు మార్కెట్, ధరల విషయంలో విధాన పరమైన స్థిరత్వం అవసరమన్నారు. దిగుమతి విధానాల్లో తరచూ మార్పులు చేస్తే రైతుల్లో నమ్మకం దెబ్బ తింటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3.20 లక్షల ఎకరాల్లో 88 వేలకు పైగా రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. పెట్టుబడి రాయితీలు, మొక్కల విస్తరణ,డ్రిప్ ఇరిగేషన్, మౌలిక వసతులు, ప్రాసెసింగ్ యూనిట్లు, రిఫైనరీల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కేంద్రం కూడా ఎన్ఎంఇఓఓపి పథకం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ ఉత్పత్తిని పెంచి, వంట నూనెల దిగుమతులపై ఆధార పడటాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఒక వైపు సాగు విస్తరణకు లక్ష్యాలు నిర్దేశిస్తూ, మరో వైపు దిగుమతులను ప్రోత్సహించే విధానాలు తీసుకోవడం వల్ల రైతుల్లో నమ్మకం దెబ్బ తింటుందని అన్నారు. తాజా ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర కల్పించాలన్నది రాష్ట్ర రైతుల దీర్ఘకాలిక డిమాండ్ అని తుమ్మల తెలిపారు.



# సింగరేణిలో రూ.1600 కోట్ల బొగ్గు కుంభకోణం

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పడిపోయిందని, అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ తీవ్ర స్థాయిలో మండిపడింది. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తదితర నేతలు గురువారం సింగరేణి సీఎండీకి వినతి పత్రం సమర్పించారు. గతంలో 70 మిలియన్ టన్నులున్న ఉత్పత్తి ఇప్పుడు 58కి పడిపోవడం, థర్మల్ ప్లాంట్ కు నాసిరకం బొగ్గు సరఫరా చేస్తూ పొరుగు రాష్ట్రాలకు మేలైన బొగ్గును అమ్ము కోవడం వల్లే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం తలెత్తిందని వారు ఆరోపించారు. సంస్థలో ఏకంగా రూ.1600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయం కావడంపై సీఏజీతో సమగ్ర విచారణ జరిపించాలని, రాష్ట్ర ప్లాంట్లకు తక్షణమే నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.

# వెల్కమ్...కామ్రేడ్

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనస్వాగతం పలికారు. మూడు సంవత్సరాల తర్వాత అమెరికాలో జిన్పింగ్ జరుపుతున్న తొలి పర్యటన పెద్ద పురోగతిని అందిస్తుందన్న అంచనాలు లేకపోయినప్పటికీ ఇరు దేశాల మధ్య 11 నెలలుగా కొనసాగుతున్న వాణిజ్య ఒప్పందాన్ని పొడిగించేందుకు అంగీకారం కుదిరింది. నవంబరులో ఈ ఒప్పందం కాలపరిమితి ముగియాల్సి ఉండగా వచ్చే సంవత్సరం జనవరి 10వ తేదీ వరకూ దీనిని పొడిగించాలని అంగీకారానికి వచ్చామని అమెరికా వాణిజ్య మంత్రి స్కాట్ బెస్సెంట్ చెప్పారు. చైనా ఉప ప్రధాని హే లిఫెంగ్తో బెస్సెంట్ జరిపిన తాజా చర్చల అనంతరం ఒప్పందం పొడిగింపుపై అంగీకారం కుదిరింది.

# జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై ప్రతిపక్షాలు తమ విమర్శలను తీవ్ర తరం చేశాయి. తాజాగా బీజేపీ, చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ లపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఓట్లను దొంగిలిస్తున్నారని, దీనివల్ల ఎంపీలు చేసిన చట్టాలు చట్టవిరుద్ధం అవుతాయని ఆయన అన్నారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో గాంధీ మాట్లాడుతూ..కుమార్ను దేశద్రోహిగా అభివర్ణించారు.

ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం "నాశనం అవుతుంటే" కాంగ్రెస్ మౌనంగా చూస్తూ ఉండదని హెచ్చరించారు.

# దానం నాగేందర్కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

తరపున కొనసాగుతున్న అంశం ఈ వ్యవహారంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. పార్టీ మార్పు నేపథ్యంలో దానం నాగేందర్ అనర్హతకు సంబంధించిన పిటిషన్పై హైకోర్టు గతంలో విచారణ జరిపి తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు కారణాలు లేవని పేర్కొంటూ పిటిషన్ను కొట్టివేసినట్లు సమాచారం.

ఒక పార్టీ గుర్తుపై ఎన్నికల్లో గెలిచి అనంతరం మరో పార్టీకి మారడం, దానికి సంబంధించిన అనర్హత నిబంధనలు చట్టసభ సభ్యులకు వర్తిస్తాయని కోర్టు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. చట్టసభ సభ్యుల పార్టీ మార్పులకు సంబంధించిన అంశాల్లో రాజ్యాంగంలోని పదో షెడ్యూల్, అనర్హత నిబంధనలు కీలకంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ వ్యవహారంపై వెలువడిన సుప్రీంకోర్టు నిర్ణయం రాజకీయ, న్యాయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

# నీటి సంపుల్లో పడి ఇద్దరు బాలుర మృతి

(మొదటి పేజీ తరువాయి)

శివారులో నీటి సంపులో పడిన మేకను రక్షించేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. బంధువులు బయటకు తీసి ఆస్పత్రికి తరలించగా,
అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# జూరాలకు కృష్ణా జలాలు

(మొదటి పేజీ తరువాయి)

జలాలను జాగ్రత్తగా వినియోగిస్తే పంటలు, తాగునీటి అవసరాలను తీర్చవచ్చన్నారు. డిస్ట్రిబ్యూటరీల వారీగా సమానంగా నీటిని విడుదల చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. లష్కర్లు, ఇతర సిబ్బందిని వినియోగించి ఆన్-ఆఫ్ పద్ధతిలో క్రమబద్ధంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. రైతులకు ముందుగానే వారాబందీపై సమాచారం అందించాలని కలెక్టర్ను ఆదేశించారు. నవంబర్ 27 వరకు ఈ విధానంలో నీటిని విడుదల చేస్తే వానాకాలం పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. **కర్ణాటక సీఎంకు ధన్యవాదాలు** కర్ణాటక సీఎం డీకే శివకుమార్తో సీఎం రేవంత్రెడ్డి చర్చించిన అనంతరం ఎమ్మెల్యేల బృందం కర్ణాటకకు వెళ్లి నీటి విడుదలపై చర్చించిందని జూపల్లి తెలిపారు. అనంతరం జూరాలకు కృష్ణా జలాలు విడుదల చేయించినందుకు కర్ణాటక సీఎంకు జిల్లా రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకుండా అందుబాటులో ఉన్న నీటిని అత్యవసర ప్రాంతాలకు వినియోగించాలని మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు సూచించారు. కోయిల్సాగర్ నింపేందుకు రెండు మోటార్లు వెంటనే ఆన్ చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్రెడ్డి అధికారులను ఆదేశించారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠమని అన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. ఈ నేపథ్యంలో దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని.. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో.. రెండు ఫిరాయింపు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికలో బీజేపీ ఘనవిజయం ఖాయమని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు.దానం నాగేందర్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారని తెలిపారు. దీనిపై తెలంగాణ హైకోర్టును బీజేపీ ఆశ్రయిస్తే.. 2024 ఏప్రిల్ 23 నుంచి ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించిందని.. దీన్ని సుప్రీంకోర్టు తాజాగా సమర్థించిందని అన్నారు. ఈ తీర్పు ఒక్క కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం మాత్రమే కాదని.. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చట్టవ్యతిరేకంగా అనుసరిస్తున్న పార్టీ ఫిరాయింపుల రాజకీయాలకు ఇది ఓ గుణపాఠమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడం.. వారికి మంత్రిపదవులు ఇవ్వడం తెలంగాణ రాజకీయాల్లో ఈ రెండు పార్టీలు ఓ దురదృష్టకరమైన సంస్కృతిగా మార్చారని మండిపడ్డారు. ప్రజా తీర్పును కాలరాయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో పోటీ పడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ఫిరాయింపులను విమర్శించడం అధికారంలోకి వచ్చాక అదే ఫిరాయింపులను ప్రోత్సహించడం ఈ రెండు పార్టీల రాజకీయ ద్వంద్వ వైఖరికి అద్దం పడుతుందని చెప్పారు. ప్రజా తీర్పును తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా కాల రాస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అవకాశవాద రాజకీయాలకు సుప్రీంకోర్టు తీర్పు స్పష్టమైన హెచ్చరిక అని తెలిపారు.దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవి అనర్హత కారణంగా ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిందని పేర్కొన్నారు. ఇప్పుడు ఖైరతాబాద్ ప్రజలు.. అవకాశవాద, స్వార్థ, ఫిరాయింపు రాజకీయాలకు వ్యతిరేకంగా తమ ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం రానుందని అన్నారు.

# తాటిపెల్లిలో వారంలోనే కూలిన డ్రైనేజీ గోడ

- నాసిరకం పనులపై బీజేపీ నేత సుంకపాక టైటస్ ఆగ్రహం




**మల్యాల, సెప్టెంబర్ 24 (మన సమగ్ర ప్రజావాణి):** మల్యాల మండలం తాటిపెల్లి గ్రామంలోని ఓర్రెలో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ రక్షణ గోడ (సిమెంట్ కాలువ) నాసిరకం నిర్మాణం వల్ల కట్టిన వారానికే కూలిపోయిందని బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సుంకపాక టైటస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క చిన్న వర్షానికే అవినీతి బట్టబయలైందని, వరి పొలాల పక్కనే నిర్మించిన ఈ డ్రైనేజీ కాలువను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించలేదని, కేవలం బిల్లులు డ్రా చేసుకోవడానికే ఇలాంటి నాసిరకం పనులు చేశారని ఆయన ఆరోపించారు. సిమెంట్, ఇసుక మిశ్రమం సక్రమంగా వాడకపోవడం వల్లే కట్టిన 7 రోజులకే గోడలు బీటలు వారి కుప్పకూలాయని పేర్కొన్నారు. అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని, అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల స్వార్థం వల్ల లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అయిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ నాసిరకం పనులపై తక్షణమే విచారణ జరిపించి, బాధ్యులైన కాంట్రాక్టర్, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని సుంకపాక టైటస్ హెచ్చరించారు.

# వెల్గనూర్ "మన అంగన్వాడీ -- మన బాధ్యత"



**తేదీ: 24.09.2026 దండేపల్లి : ప్రజావాణి గూడెం:** వెల్గనూర్ "మన అంగన్వాడీ -- మన బాధ్యత" అనే నినాదంతో గ్రామం/వార్డు స్థాయిలో "పోషకాహారం మరియు శిశు సంరక్షణ పద్ధతులపై క్విజ్ పోటీలు" నిర్వహించడం జరిగింది. ప్రధాన లక్ష్యం:
పిల్లలు, తల్లులు, సంరక్షకులు మరియు సమాజ సభ్యులకు పోషకాహారం, శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు పిల్లల పెరుగుదలపై పూర్తి అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ముఖ్య కార్యక్రమాలు: క్విజ్ పోటీలు: అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహారం, సమతుల్య ఆహారం, ప్రోటీన్లు, సూక్ష్మపోషకాలు మరియు పిల్లల వయస్సుకు అనుగుణమైన ఆహారంపై క్విజ్ పోటీలు నిర్వహిస్తారు.
అవగాహన అంశాలు: తల్లిపాలు, అనుబంధ ఆహారం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రత, టీకాలు మరియు పిల్లల పెరుగుదల వంటి ముఖ్యాంశాలపై ప్రశ్నలు ఉంటాయి.
చిన్న అవగాహన సదస్సు: క్విజ్ అనంతరం సరైన సమాధానాలను వివరించి, పోషకాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ముఖ్య సందేశాలు:సమతుల్య ఆహారం: ఆరోగ్యకరమైన బాల్యం
పిల్లల సరైన సంరక్షణ: మంచి భవిష్యత్తుకు పునాది
తల్లిపాలు: శిశువుకు తొలి సంపూర్ణ ఆహారం
పోషకాహారంలో అవగాహన: ఆరోగ్యకరమైన కుటుంబానికి మార్గం
ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ మమత, సర్పంచ్ మురుపుటాల మానస, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ ,ఉమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక అంగన్వాడీ టీచర్స్ శైలజ, లక్ష్మీ, తిరుమల ఆశా పద్మ, పాల్గొన్నారు.

# నారాయణఖేడ్: అక్టోబర్ 2న TPUS జిల్లా సమావేశం




**నారాయణఖేడ్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యనిర్వాహక సమావేశం అక్టోబర్ 2న నారాయణఖేడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు.
రాష్ట్ర బాధ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

# మంచాలలో 22.ఏళ్ల యువకుడి ఆత్మహత్య



**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంచాల సెప్టెంబర్ 24 (ప్రజావాణి)**మంచాల: మంచాల గ్రామానికి చెందిన కొనాల సందీప్ కుమార్. 22 ఏళ్ల యువకుడు ఆత్మహత్యకు: పాల్పడిన ఘటన విషాదాన్ని నింపింది. యువకుడు ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలు తెలియ రాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడు ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# దళితుల పై ఇంకెన్నాళ్లు ఈ వివక్ష

- దూల మిట్ట మండల అధ్యక్షుడు నల్ల రాజేష్ మాదిగ



**మద్దూరు సెప్టెంబర్ 24, ప్రజా వాణి,** సిద్దిపేట పట్టణం ఇమాంబాద్ 22వ డివిజన్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగినటువంటి అన్నదాన కార్యక్రమంలో మాదిగలకు ప్రత్యేక కౌంటర్ పెట్టడంపై దూలిమిట్ట మండల ఏం అర్ పి ఎస్ మండల అధ్యక్షులు నల్ల రాజేష్ మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచమంతా అభివృద్ధి వైపు పరిగెడుతుంటే ఈ భారతదేశంలో ప్రజలందరూ కులమత వర్గ పోరాటాల్లోనే వారి సమస్త శాసక్తులు ధారపోస్తున్నారని ఈ పద్ధతి ఇంకా మారాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఖచ్చితంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తుందని నిచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆ సంఘటన పాలుపంచుకున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గుండె రాజు మాదిగ, మొంగి బాలరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడిపైనే కేసా? వత్సవాయి ఎస్ఐ వైఖరిపై తీవ్ర ఆగ్రహం!

- న్యాయం కోసం వెళ్తే రాత్రికి రాత్రే నింది తుడిగా మార్చేశారా? సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించి చర్యలు తీసుకోవాలని
- ఎన్టీఆర్ జిల్లా ఉన్నతాధికారులకు గ్రామస్తుల డిమాండ్



**వత్సవాయి సెప్టెంబర్ 24 మన ప్రజావాణి** న్యాయం కాపాడాల్సిన పోలీసు స్టేషనే అన్యాయానికి నిలయంగా మారిందా? బాధితుడికి అండగా నిలవాల్సిన రక్షక భటులే రివర్స్ కేసులు పెడుతున్నారా? అంటే ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న వరుస పరిణామాలు అవుననే సమాధానమే ఇస్తున్నాయి.
ఫిర్యాది కాస్తా నిందితుడిగా మారిన విచిత్రం!
దేచూపాలెం గ్రామానికి చెందిన అన్నేపాక హరీష్ తనకు జరిగిన అన్యాయంపై చట్టప్రకారం ఫిర్యాదు చేసేందుకు వత్సవాయి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.
అయితే అతనికి న్యాయం చేయడం పక్కన పెడితే, వరుసగా రెండు రోజుల పాటు గంటల తరబడి స్టేషన్‌లోనే కూర్చోబెట్టి వేధింపులకు గురిచేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
బాధితుడి ఫిర్యాదును స్వీకరించకుండా కాలయాపన చేసిన పోలీసులు, అవతలి వర్గంతో చేతులు కలిపి రాత్రికి రాత్రే హరీష్‌పైనే కేసు నమోదు చేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. "బాధితుడిగా వెళ్లిన వ్యక్తి రాత్రికి రాత్రే నిందితుడిగా ఎలా మారాడు?" అని గ్రామస్థులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.
విశ్రాంతి పేరుతో నిర్లక్ష్యం.. బాధితులకు వేధింపులు!
బాధితుడు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన సమయంలో "ఎస్ఐ విశ్రాంతి తీసుకుంటున్నారు" అని రిసెప్షన్ వద్ద సిబ్బంది సమాధానం చెప్పడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
బాధితులు అత్యవసరంగా స్టేషన్‌కు వస్తే డ్యూటీ సమయంలో విశ్రాంతి తీసుకోవడం ఏ రకమైన నిబంధన? దీనికి ప్రత్యేక అనుమతులు ఉన్నాయా లేక అధికార మదమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వత్సవాయి మండలంలో "ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే, తిరిగి వారిపైనే కేసు పెడతారు" అనే ప్రతికూల ప్రచారం జరుగుతోందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.
?ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి -- సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టాలి!
ఈ మొత్తం వ్యవహారం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయి? ఏ స్వార్థ ప్రయోజనాల కోసం అధికారులు ఇలా ప్రవర్తిస్తున్నారనే దానిపై ఉన్నతాధికారులు లోతైన విచారణ జరపాల్సిన అవసరం ఉంది. ఈ క్రింది అంశాలపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు: బాధితుడు హరీష్ స్టేషన్‌కు వచ్చిన సమయం, ఆయన వేచి ఉన్న గంటలకు సంబంధించిన సీసీటీవీ (CCTV) ఫుటేజ్ ను పరిశీలించాలి. స్టేషన్‌లోని జనరల్ డైరీ (GD) ఎంట్రీలు, కేసు నమోదు చేసిన సమయం, దానికి సంబంధించిన ప్రాసెస్ ప్రామాణికతను చెక్ చేయాలి.
బాధితుడి నుంచి ఫిర్యాదు ఎందుకు తీసుకోలేదో బాధ్యులైన అధికారుల నుంచి వివరణ కోరాలి.
సామాన్యుడికి న్యాయం దక్కాల్సిన చోటే అన్యాయం జరిగితే ప్రజలు వ్యవస్థపై నమ్మకం కోల్పోతారు.
వత్సవాయి ఎస్ఐ తీరుపై ఎన్టీఆర్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# భారీ వర్షాలకు కూలిన పాములేరు వాగు వంతెన: స్తంభించిన రాకపోకలు, తృప్తిలో తప్పిన పెను ప్రమాదం!

**ములకలపల్లి, సెప్టెంబర్ 24 (మన సమగ్ర వాణి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో భారీ వర్షాల ధాటికి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ములకలపల్లి - జగన్నాథపురం గ్రామాల మధ్య రాజుపేట కాలనీ సమీపంలో పాల్వంచ, దమ్మపేటలను కలిపే ప్రధాన రహదారిపై ఉన్న పాములేరు వాగు వంతెన తీవ్ర నీటి ప్రవాహానికి తట్టుకోలేక బుధవారం రాత్రి 8:30 గంటల సమయంలో సగం కూలిపోయింది.
సాహసంతో ప్రాణాలు కాపాడిన గ్రామస్తులు:
వంతెన కూలిన సమయంలో అదృష్టవశాత్తూ దానిపై ఎలాంటి వాహనాల రాకపోకలు లేకపోవడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. శబ్దాన్ని విన్న సమీప రాజుపేట కాలనీ గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై ఘటన స్థలానికి చేరుకున్నారు. రాత్రి వేళ చీకటిలో వంతెన కూలిన విషయం తెలియక వస్తున్న వాహనదారులను ఇరువైపులా నిలబడి కేకలు వేస్తూ, సూచనలు చేస్తూ నిలిపివేశారు.



స్థానికుల సమయస్ఫూర్తి వల్ల పదుల సంఖ్యలో ప్రయాణికులు పెను ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారు.
స్తంభించిన రవాణా వ్యవస్థ:
పాల్వంచ - దమ్మపేట మార్గంలో అత్యంత కీలకమైన ఈ వంతెన కూలిపోవడంతో రెండు జిల్లాల మధ్య సంబంధాలు తెగిపోయాయి. ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు, నిత్యం రాకపోకలు సాగించే వ్యాపారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి:
విషయం తెలిసిన వెంటనే పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వంతెన ఇరువైపులా ముళ్లకంపలు, బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. అత్యవసర పనులపై వెళ్లే వారి కోసం అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేయాలని, తాత్కాలిక వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# గుర్వాయిగుడెంలో 'టర్నడో' బీభత్సం: అతలాకుతలమైన పంట తోటలు, చేతికొచ్చిన పంటలు తుడిచిపెట్టుకుపోయి ఆవేదనలో రైతాంగం!

**దమ్మపేట, సెప్టెంబర్ 24 (మన సమగ్ర ప్రజావాణి):** దమ్మపేట మండలం జగ్గారం పంచాయతీ పరిధిలోని గుర్వాయిగుడెం గ్రామంలో అకస్మాత్తుగా సంభవించిన టర్నడో తీవ్ర బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయి, ఊహించని రీతిలో సుడిగాలి (టర్నడో) ప్రభావంతో కూడిన అత్యంత బలమైన ఈదురుగాలులు విరుచుకుపడ్డాయి. ఈ హఠాత్ పరిణామంతో గ్రామ పరిసరాల్లోని విస్తారమైన పంట తోటలు తీవ్రంగా దెబ్బతిని, రూ. లక్షల్లో ఆస్తి నష్టం వాటిల్లింది.
నేలమట్టమైన మామిడి, పామాయిల్ తోటలు:
ఈదురుగాలుల ధాటికి గ్రామ సరిహద్దుల్లో ఏళ్ల తరబడి పెంచిన పెద్ద పెద్ద వృక్షాలు సైతం వేళ్లతో సహా ఉపరితలానికి పెకలించుకుని నేలకొరిగాయి. ముఖ్యంగా మామిడి, జీడి తోటల్లోని భారీ కొమ్మలు విరిగిపడటంతో పాటు పామాయిల్ చెట్లు, పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నాయి. పత్తి చేన్లు నిలువునా తుడిచిపెట్టుకుపోవడంతో రైతులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.
పంట చేతికొచ్చే వేళ తీరని శోకం:
ఏళ్ల తరబడి రక్తాన్ని చెమటగా మార్చి పంట తోటలను సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న తమకు, సరైన దిగుబడి వచ్చి ఆదాయం అందుతుందనుకున్న సమయంలో ప్రకృతి ప్రకోపించడం తీరని ఆవేదనను మిగిల్చిందని బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు. ఒక్కసారిగా వచ్చిన టర్నడో దెబ్బకు తమ ఆర్థిక పరిస్థితి కుదేలైందని వాపోతున్నారు.



తక్షణమే పంట నష్టం అంచనా వేయాలి:
ప్రకృతి వైపరీత్యంతో తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం,



అధికారులు తక్షణమే ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే గ్రామంలో పర్యటించి, దెబ్బతిన్న తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు. సమగ్రంగా పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించి తమ కుటుంబాన్ని గట్టెక్కించాలని వేడుకుంటున్నారు..

# ప్రజలకు మర్యాదపూర్వకంగా నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలి

- సుల్తానాబాద్ పోలీసులకు సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 24:** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీకి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన, విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లోని ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో సీపీ మాట్లాడి కేసుల నమోదు, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, కేసులు మరియు ఇతర రికార్డులను సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేస్తున్న విధానంపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, వాటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితి, పోలీస్ స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్ఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు.
5S విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి
పోలీస్ స్టేషన్‌లో 5S విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని సీపీ అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులు, ప్రజలకు అందించే పోలీస్ సేవల్లో ఎలాంటి



నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సూచించారు.
అదేవిధంగా రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్‌లో ఉన్న వ్యక్తులు, ఇతర నేర చరిత్ర కలిగిన వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు.
సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి
అనంతరం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సీపీ సందర్శించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, మరిన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి
రాజీవ్ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న



ప్రాంతాలను గుర్తించి, వాటిని బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీపీ ఆదేశించారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు, సంస్థలతో సమన్వయం చేసుకుంటూ రహదారి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి వాటి నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.
ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన పోలీస్ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు.
ఈ తనిఖీలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్ఐ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు

# గవర్నర్ చేతుల మీదుగా మల్కాపూర్ విద్యార్థులకు రూ.8 లక్షల నగదు ప్రోత్సాహకాలు

- ఎస్ఎస్సీలో ప్రతిభ చాటిన ఆకుల వైష్ణవి, కుమ్మరి మౌనికకు ఘన సత్కారం.

**కొండాపూర్, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్ఎస్సీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నగదు ప్రోత్సాహకాలు అందుకున్నారు. తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.మల్కాపూర్ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఆకుల వైష్ణవి ఎస్ఎస్సీలో 594 మార్కులు సాధించి రూ.5 లక్షల నగదు ప్రోత్సాహకం అందుకోగా, కుమ్మరి మౌనిక 592 మార్కులు సాధించి రూ.3 లక్షల నగదు ప్రోత్సాహకం అందుకున్నారు. శ్రీరామ్ చిట్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మిషన్ 10ఫ్త క్లాస్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఈ ప్రోత్సాహకాలను అందించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సీ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభను చాటుకోవడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషికి గుర్తింపుగా లభించిన ఈ ప్రోత్సాహకం వారి ఉన్నత విద్యకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి, మల్కాపూర్ డిప్యూటీ సర్పంచ్ ప్రవీణ్ జోగన్నగారి, కొండాపూర్ మండల పి ఆర్ టి యూ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, విద్యార్థుల




తల్లిదండ్రులు, యువత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైష్ణవి, మౌనికలు తమ విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. తమ ప్రతిభను గుర్తించి ప్రోత్సాహకాలు అందించిన శ్రీరామ్ చిట్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, మరింత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.మల్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సాధించిన ఈ ఘనత పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మల్కాపూర్ గ్రామానికి గర్వకారణమని పలువురు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సరైన ప్రోత్సాహం లభిస్తే వారు ఉన్నత స్థాయిలో రాణించగలరని






ఈ విజయం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన ఉప్పల్ శ్రీనివాస్ గుప్త





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 24 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త ఎల్‌బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో అలాగే మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోనినాగోల్ సరూర్ నగర్ లింగోజి గూడకొత్త పేట హయత్ నగర్ జై పూర్ కాలనీ ఆర్కె పురం ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పూజజ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో శ్రీ వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ప్రజలందరిలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించే పవిత్రమైన పండుగ అని అన్నారు.వినాయక మండపాల నిర్వాహకులు, యువత, భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ శుభాలు కలగాలని శ్రీ వినాయక స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నరేశ్ గుప్త లోకేష్ గుప్త మాణిక్ గుప్త గుప్త తదితరులు పాల్గొన్నారు

# అక్షిత రాణి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- హత్య ఘటనపై ప్రత్యేక దర్యాప్తు.. నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు
- బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగం కల్పిస్తాం:
- మంత్రి అడ్లూరి, ప్రభుత్వ విప్ విజయరమణారావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 24** సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో ఇటీవల హత్యకు గురైన తాండ్ర అక్షిత రాణి కుటుంబాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తదితరులు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు

ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. అక్షిత రాణి హత్య ఘటనపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి, నిందితులను గుర్తించి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసు దర్యాప్తును పటిష్టంగా చేపట్టి, ఆధారాలను సేకరించి, నిందితులపై చార్జిషీట్ నమోదు చేసేలా పోలీసు శాఖకు ఆదేశాలు ఇస్తామని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.4.12 లక్షల పరిహారం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మరో రూ.4,12,000 పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించేందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వ విప్ విజయరమణారావుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.తాను ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా అక్షిత రాణి



కుటుంబానికి న్యాయం జరిగేలా అన్ని విధాలుగా అండగా ఉంటానని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళలపై ఇలాంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించే బాధ్యత నాదే

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ.. అక్షిత రాణి కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసే రూ.5 లక్షల ఇందిరమ్మ ఇంటిని నిర్మించే బాధ్యతను తానే తీసుకుంటానని తెలిపారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇటుకలు, సిమెంట్, కంకర తదితర నిర్మాణ సామగ్రిని సమకూర్చి, బాధిత కుటుంబంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా దగ్గరుండి పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అక్షిత రాణి హత్యకు బాధ్యులైన నిందితులు ఎవరైనా సరే, చట్టం పరిధిలో కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.

కేసు దర్యాప్తు వేగంగా కొనసాగుతోందని, ఇప్పటికే సుమారు 90 నుంచి 95 శాతం వరకు ఆధారాలు, క్లూలను సేకరించినట్లు తెలిపారు. రానున్న ఒకటి రెండు రోజుల్లో దర్యాప్తు పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిందితులకు చట్ట ప్రకారం గరిష్ఠ



శిక్ష పడేలా దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియను పటిష్టంగా కొనసాగిస్తామని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు.

పెద్దపల్లి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో సుల్తానాబాద్‌లో జరిగిన ఘటనలో 24 గంటలు గడవకముందే నిందితుడిని పోలీసులు పట్టుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుత ఘటనపై కూడా పోలీసులు వేగంగా దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు.

మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై వేధింపులకు పాల్పడే వారెవరైనా, ఎంతటి వారైనా చట్ట ప్రకారం శిక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.అనంతరం బాధిత కుటుంబానికి రూ.4,12,500 విలువైన పరిహారం చెక్కును అందజేశారు. కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, సంబంధిత ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, జిల్లా అధికారులు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# భారీ వర్షాల ప్రభావంతో రహదారిపై పడిన చెట్టు

- తక్షణమే స్పందించిన మఠంపల్లి పోలీసులు.

**హుజూర్నగర్ సెప్టెంబర్ 24 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం లోని రఘునాథపాలెం నుంచి కిష్టాపురం వెళ్లే ప్రధాన రహదారిపై భారీ మర్రిచెట్టు నేలకూలి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందిన వెంటనే మఠంపల్లి పోలీసులు తక్షణమే స్పందించి, స్థానిక ప్రజలు మరియు అగ్నిమాపక శాఖ సిబ్బంది సహకారంతో రహదారిపై పడిన చెట్టును తొలగించారు. అనంతరం రహదారిపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రహదారులపై చెట్లు లేదా ఇతర అడ్డంకులు ఏర్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మఠంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ సూచించారు.







# పేదలకు సి.యమ్ రిలీఫ్ ఫండ్ ఊరట



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 24, ప్రజావాణి:** అనారోగ్య సమస్యలతో కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు సి.యమ్ రిలీఫ్ ఫండ్ నిధులు పెద్ద ఊరటనిస్తాయని కురవి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్, కురవి గ్రామ పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేందర్ కుమార్ అన్నారు.

గురువారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సహకారంతో రూ.4.10 లక్షలు మంజూరు చేశారని వారు తెలిపారు లబ్ధిదారులు మామిడాల వెంకటేష్‌కు రూ.24,500, అంగడి మంగమ్మకు రూ.21,000, దూదికట్ల రఘుకు రూ.21,000, కాట్యాల వసంతకు రూ.16,500, మచ్చ అనసూర్యకు రూ.56,000, కానుగంటి లావణ్యకు రూ.22,500, దుర్బాకుల సరితకు రూ.32,500, కొణతం నవ్యకు రూ.1,75,000, దూదికట్ల సుజాతకు రూ.22,500 చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో కురవి మండల ఉపాధ్యక్షుడు ఆవిర మోహన్‌రావు, వార్డు సభ్యులు బాధే వీరభద్రం, దైద భద్రయ్య, మాజీ సర్పంచ్ తుకారం నాయక్, కురవి దేవస్థానం మెంబర్ చిన్నం గణేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంగడి నరసయ్య, బుక్క నాగరాజు, దూదికట్ల నాగేశ్వరరావు, BLA సంగెం నాగరాజు తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్, జవహర్ నగర్ పిఓడబ్ల్యూ(విముక్తి) కన్వీనర్స్ గా తుమ్మ,రాణి, యమున గౌడ్ ల నియామకం

- మహిళా కార్యకర్తల సమావేశంలో ప్రకటించిన ఆర్గనైజింగ్ సెక్రెటరీ గడిపే సునీత.
- పాల్గొన్న ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి.

**జవహర్ నగర్ సెప్టెంబర్ 24 ప్రజావాణి (ప్రతినిధి )** దేశవ్యాప్తంగా ముఖ్యంగా పీడిత వర్గాల మహిళలపై అమానుష, అమానవీయ, అసమానతాలు, అసహజత్వాలు, అన్యాయాలు, అత్యాచారాలు, హత్యలు, దాడులు, దౌర్జన్యాలు, శారీరక, మానసిక హింసలు స్త్రీలపై ఎన్నడులేనంత గత 13 సంవత్సర కాలంలో తీవ్రమయ్యాయని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు ఎన్ని చట్టాలు చేసిన అవి ఉన్నత వర్గాల ప్రయోజనాలు పరిరక్షించే చుట్టాలుగా, సామాన్య పేద, మధ్యతరగతి స్త్రీలకు తగిన రక్షణ, భద్రతను కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని ఎత్తిచూపారు. 2026, సెప్టెంబర్-24, గురువారం రోజు, కీసరసర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలోగల ధళిత సంక్షేమం భవనంలో సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ సంస్థ ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ-విముక్తి) గ్రేటర్ హైదరాబాద్ మహిళా కార్యకర్తల సమావేశం ఆ సంస్థ రెండు తెలుగు రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ గడిపే సునీత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న షేక్ షావలి 79 ఏళ్ళ స్వతంత్ర భారతదేశంల శ్రామిక మహిళల స్వేచ్చను,స్వతంత్రను, అభివృద్ధిని గుర్తించలేక పోతున్నారని పేర్కొన్నారు. నేటికి అన్నిరకాల దోపిడీ, పీడన, అణిచివేతలతో పాటుగా రెండవ తరగతి శ్రేణిగా, బానిసగా మార్చే సంస్కృతిని పెంచి పోషిస్తున్నారని గుర్తుచేశారు. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ కలిగిన భారతదేశం లాంటి దేశాలలో నేడు సాంకేతికంగా ఎంత అభివృద్ధిని సాధించిన కుల, మతోన్మాదులు మూడ అంధవిశ్వాలను పెంచి, వారి చైతన్యాన్ని మొద్దు బారిస్తున్నారని ఆరోపించారు. తద్వారా తమ విధానాలను వ్యతిరేకించే







మహిళలపై అన్నిరకాల హింసలకు గురిచేస్తారని అన్నారు. వారి హక్కుల సాధనకై ఉద్యమించే మహిళా కార్యకర్తలు, నాయకులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులు అకారణంగా తప్పుడు కేసులకు గురిచేసి, ఎళ్ళ తరబడి ఎలాంటి విచారణలు లేకుండా జైళ్ళల్లో నిర్బంధిస్తున్నారని అన్నారు. ప్రతి మహిళా మనిషిని మనిషిగా గుర్తించే సమసమాజ స్థాపనకు జరిగే వర్గ పోరాటాలలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం ద్వారానే అన్నివర్గాల మహిళలకు సంపూర్ణ విముక్తి సాధ్యం అని గుర్తించి, తమపై జరిగే అన్నిరకాల వేధింపులకు వ్యతిరేకంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని, సమాజంలో మహిళల అంటే చులకన భావాన్ని ప్రదర్శించే పురుషాధిక్యత సంస్కృతి,భావజాలానికి వ్యతిరేకంగా సంఘటితం గా ఉద్యమిస్తే తప్ప, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంఘీక సమానత్వాన్ని సాధించలేమని షేక్ షావలి మహిళా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ పిఓడబ్ల్యూ(విముక్తి) కన్వీనర్ గా తుమ్మ రాణి, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ కన్వీనర్ గా యమునా గౌడ్ లను నియమిస్తున్నట్లుగా గడిపే సునిత ప్రకటించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రాంకీ డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేయాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# సర్వాపూర్ లో చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి - రాకపోకలకు తీవ్ర అంతరాయం

- పట్టించుకోని అధికారులు, తీవ్ర ఇబ్బందుల్లో గ్రామస్తులు

**మల్యాల, సెప్టెంబర్ 24, (ప్రజావాణి):** మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి పరిస్థితి దారుణంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా గుంతలమయమై, బురదమయంగా మారి చెరువును తలపిస్తోంది.గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారిలో భారీ గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బైకులు, ఆటోలు, కార్లు బురదలో చిక్కుకుపోతున్నాయి. వృద్ధులు, చిన్న పిల్లలు, పాఠశాల విద్యార్థులు రోడ్డుపై నడవాలంటే భయపడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు పోవడానికి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, రోడ్డు మరమ్మతులు చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సర్వాపూర్ ప్రధాన రహదారిని వెంటనే మరమ్మతు చేయించి, గుంతలు పూడ్చి, ప్రజల ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# గణపతి లడ్డును దక్కించుకున్న కోలా శ్రీకాంత్ గౌడ్

● లడ్డు బహుకరణ చేసిన వ్యక్తి లింగాల నవీన్ రెడ్డి. 5.kg. లు




**సెప్టెంబర్ 24 ప్రజావాణి న్యూస్/సంగెం** సంగెం మండలంలోని గవిచర్ల.శ్రీ గుండా బ్రహ్మయ్య దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి లడ్డూ వేలంపాటలో కోలా శ్రీకాంత్ గౌడ్ లడ్డూను దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలంపాటను ఆసక్తిగా వీక్షించారు. లడ్డూను దక్కించుకున్న శ్రీకాంత్ గౌడ్‌కు ఆలయ నిర్వాహకులు, భక్తులు అభినందనలు తెలిపారు. గణపతి నవరాత్రుల పూజా లడ్డును కోలా శ్రీకాంత్ గౌడ్ 35.516 రూపాయలులడ్డు దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుదర్శన్ రెడ్డిఆలయ కమిటీ చైర్మన్ కొంతం యాదగిరి.పాలకవర్గ సభ్యులు గ్రామ సర్పంచ్ సదయ్య ఉపసర్పంచ్ సంపత్ మాజీ వార్డ్ నెంబర్లు ప్రజాప్రతినిధులందరూ.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అందరూ ఉత్సాహంగా లడ్డు దక్కించుకున్న శ్రీకాంత్ గౌడ్ శాలువా కప్పి సన్మానించడం కమిటీ సభ్యులు జరిగింది గణపతి లడ్డు పురోహితులచే పిల్లలమర్రి కార్తీక్ శాస్త్రి లడ్డు వారి చేతిలో పెట్టి అందరికి శుభం జరగాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరడం జరిగింది

# మా భూములు మాకు కావాలి ఏ లాంటి పరిహారం వద్దు

● రైతుల పక్షాన గలమెత్తిన ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 24 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మా భూములు మాకు కావాలి ఎలాంటి పరిహారం వద్దు జీఓ 240 వద్దు రైతుల పక్షాన గళమెత్తిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మూసీ పరీవాహక అభివృద్ధి పథకంలో భాగంగా భూముల స్వాధీనానికి ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 240పై ఉప్పల్ నియోజకవర్గ రైతుల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రైతులతో కలిసి మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని కలిశారు.ఈ సందర్భంగా రైతులు మా భూములు మాకు కావాలి.. ఎలాంటి పరిహారం వద్దు జీఓ 240 వద్దు అంటూ తమ ఆందోళనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రైతుల అభిప్రాయాలను కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే, వారి భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోకుండా రైతుల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మూసీ నదికి సుమారు కిలోమీటర్ పరిధిలోని భూముల స్వాధీనం అంశంపై రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. చిన్నచిన్న కమతాలు కలిగిన రైతులు, ఇప్పటికే నివాస ప్రాంతాలు ఏర్పడిన భూముల యజమానులు, ఖాళీ స్థలాలు కలిగిన రైతుల విషయంలో ప్రభుత్వం అనుసరించనున్న విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని కోరారు.

# యూపీఐ లావాదేవీలపై చార్జీలు ఉపసంహరించుకోవాలి

● సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 24(ప్రజా వాణి** )యూపీఐ ద్వారా జరిగే లావాదేవీలకు అదనపు చార్జీలు వసూలు చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురువారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగిన పార్టీ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రూ. రెండు వేల కంటే ఎక్కువ లావాదేవీలపై 0.4 శాతం మేర మర్చంట్ డిస్కౌంట్ రేట్ ఎండీఆర్ విధించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.అమెరికాకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని,అగ్రరాజ్య ఒత్తిళ్లకు మోడీ ప్రభుత్వం తలొగ్గడం సిగ్గుచేటని విమర్శించారు.మొదట డిజిటల్ ఇండియా నగదు రహితం అని చెప్పిన కేంద్ర ప్రభుత్వం నగదు రహిత లావాదేవీలను ప్రవేశపెట్టి ప్రోత్సహించిందని,ఇప్పుడు యూపీఐ ఉచితం కాదు అని ప్రకటించడం బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తుంది అనడానికి చక్కటి ఉదాహరణగా చెప్పవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, భూక్య హరినాయక్, ధరావత్ వీరన్న,భూక్యా పుల్ సింగ్,దార్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్‌కు బంగారుబాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే ఎం. రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సెప్టెంబర్ 24 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లో విద్యార్థుల భవిత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి పోటీలు ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీఠ్ వేదికగా ఆయన ప్రారంభించారు. క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పరేడ్ మార్చ్‌తో ఘనస్వాగతం పలికారు. పిల్లల గౌరవవందనం స్వీకరించిన మల్‌రెడ్డి జెండా ఊపి, క్రీడల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ సమాజ మార్పు విద్యతోనే సాధ్యమని ఇందుకోసమే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మారుమూల ప్రాంతం అట్టడుగు వర్గాలకు సైతం నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు దృష్టి సారించినట్లు, ఇందులో భాగంగానే ఫ్యూచర్‌సిటీలో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యా విప్లవానికి ఆరుట్ల నుంచే శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పిన మల్‌రెడ్డి తల్లి దండ్రుల కలల్ని పిల్లలు సాకారం చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అనంతరం విద్యార్థుల పలు విజ్ఞాపనలను స్వీకరించిన ఎమ్మెల్యే స్పోర్ట్స్ యూనిఫాం, ఇతర సౌకర్యాల కల్పనకు హామీఇచ్చారు.

# టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

● గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో టీబీ అవగాహన
-- ఎన్ఎస్ఎస్ ఫార్మేషన్ డే కార్యక్రమం







**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 24:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఫార్మేషన్ డేను పురస్కరించుకొని టీబీ (క్షయ) వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న టీబీ నివారణ, నిర్మూలన కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, పరీక్షలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి మాట్లాడుతూ.. గతంలో టీబీ మందులు వాడిన వారు, వారి కుటుంబ సభ్యులు, 60 సంవత్సరాలు పైబడిన వారు, ఎత్తుకు తగిన బరువు లేని వారు, మద్యం సేవించే వారు, అధికంగా సిగరెట్, బీడీ, చుట్ట, పొగాకు వినియోగించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 15 రోజులకు మించి దగ్గు, కఫంతో కూడిన దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి ఎక్స్‌రే, కఫం పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టీబీ రహిత రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని కోరారు. ఎన్ఎస్ఎస్‌తో సమాజ సేవకు విద్యార్థులు ముందుకు రావాలి కళాశాల ప్రిన్సిపల్ జే. రవీందర్ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ ద్వారా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో పాల్గొనే అవకాశం లభిస్తుందని అన్నారు. సమాజ శ్రేయస్సు పట్ల బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవాభావాన్ని విద్యార్థుల్లో పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. “నాట్ మీ బట్ యూ” అనే సేవా స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు.
అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ. సమద్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపల్ జే. రవీందర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు చేయూతనిచ్చిన పోతంగల్ లయన్స్ క్లబ్ సభ్యులు

■ సుదాం నవీన్,రవీంద్రబాబుల చొరవతో ప్రభుత్వ పాఠశాలకు అందిన చేయూత.
■ విద్యార్థులకు సౌండ్ సిస్టం బహూకరించిన దాత లయన్స్ క్లబ్ సభ్యులు సుదాం నవీన్.
■ విద్యార్థులకు పెన్నులు,పెన్సిళ్లు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ సభ్యుడు రవీంద్రబాబు.




**కోటగిరి/ప్రజావాణి:**-పోతంగల్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలకు పోతంగల్ లైన్స్ క్లబ్ సభ్యులు సుదాం నవీన్ గురువారం సౌండ్ సిస్టంను అందజేశారు.పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల కోరిక మేరకు సుదాం నవీన్ సుమారు రూ.20 వేల పైనే విలువ చేసే సౌండ్ సిస్టం ను విద్యార్థులకు అందించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతను అందించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సౌకర్యాలను కల్పించాలన్న లక్ష్యంతోనే ఈ సౌండ్ సిస్టంను అందించినట్లు సుదాం నవీన్ తెలిపారు.పాఠశాలకు విలువైన సౌండ్ సిస్టంను అందించిన సుదాం నవీన్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రవీంద్రబాబు రూ.5,000 విలువ చేసే పెన్సిళు ,,పెన్నులు ఇతర వస్తువులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల,పోతంగల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్,కార్యదర్శి నాగయ్య,కోశాధికారి అనిల్,లయన్స్ సభ్యులు పల్లెంపాటి శ్రీధర్,సితాలే రమేష్,ఉమా పార్వతి,బండారి హనుమాన్లు,సంతోష్ పటేల్,చిత్తరి శ్రీనివాస్,రత్నాకర్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్లాబ్ కూలి వీధిన పడ్డ దళిత వితంతువు!

■ ‘కేసముద్రం’లో భారీ వర్షాలకు కూలిన ఆర్‌సీసీ ఇల్లు!
■ తృటిలో తప్పిన ప్రాణాపాయం.. సర్వస్వం కోల్పోయిన కుటుంబం!
■ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని ‘వెంకటమ్మ’ కన్నీటి ఆవేదన!





**కేసముద్రం సెప్టెంబర్ 24.ప్రజావాణి.** ఆమె ఒక నిరుపేద దళిత మహిళ. ముప్పై ఏళ్లుగా ఆ రెండు గదుల పాత ఇంట్లోనే కాలం వెళ్లదీస్తోంది. భర్త లేకపోయినా, రెక్కాడితే గాని డొక్కాడని కూలిపని చేసుకుంటూ పిల్లలను సాకుతోంది. కానీ, నిన్న, ఈరోజు కురుస్తున్న రాకాసి వర్షాలు ఆమెకున్న ఒక్కగానొక్క నీడను కూడా లాగేసుకున్నాయి. నిన్న రాత్రి ఒక్కసారిగా ఇంటి పైకప్పు కుప్పకూలడంతో ఆ కుటుంబం సర్వస్వం కోల్పోయి రోడ్డున పడింది. కేసముద్రం మున్సిపాలిటీ 1వ వార్డు లక్ష్మీనగర్‌లో గురువారం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.

మృత్యువు నోట్లోకి.. తృటిలో తప్పిన ప్రమాదం!

లక్ష్మీనగర్‌కు చెందిన చారి వెంకటమ్మ (50) అనే దళిత వితంతువు తన పిల్లలతో కలిసి పాత ఆర్‌సీసీ ఇంట్లో నివసిస్తోంది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిన్న రాత్రి ఒక్కసారిగా ఇంటి స్లాబు పెచ్చులు పెచ్చులుగా ఊడి, సుమారు 70 శాతం మేర కుప్పకూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో వెంకటమ్మ తన పిల్లలతో కలిసి పక్క గదిలో ఉండటంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. దేవుడి దయ వల్ల ప్రాణాలు దక్కాయి కానీ, కట్టుబట్టలతో వీధిన పడ్డామని ఆ బాధితురాలు కన్నీరుమున్నీరవుతోంది.ఇల్లు కూలిన వేగంలో లోపల ఉన్న నిత్యావసరాలు, బియ్యం, బట్టలు, వంట సామాగ్రి పూర్తిగా శిథిలాల కింద పడి పాడైపోయాయి. ప్రస్తుతం మిగిలిన ఇల్లు కూడా ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాదకర స్థితిలో ఉంది. దీంతో ఆ కుటుంబం చలిలో, వర్షంలో బయట తలదాచుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రెక్కాడితే గానీ గడవని ఆ కుటుంబానికి ఇప్పుడు తినడానికి తిండి, ఉండటానికి నీడ లేక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

అధికారులు స్పందించాలి.. ‘ఇందిరమ్మ ఇల్లు’ ఇవ్వాలి!

ప్రభుత్వం పేదలను ఆదుకుంటామని చెప్తున్నా, క్షేత్రస్థాయిలో వెంకటమ్మ లాంటి నిరుపేదలకు ఇంకా న్యాయం జరగడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి బాధితురాలికి అత్యవసర ఆర్థిక సహాయం, నిత్యావసరాలు అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అర్హతురాలైన ఈ దళిత వితంతువుకు ‘ఇందిరమ్మ ఇల్లు’ పథకం కింద కొత్త ఇల్లు మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# రోడ్లపై యువత చక్కర్లు.. చేజారుతున్న భవిష్యత్తు!






**రాయికల్, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** మండలంలోని పలు గ్రామాల్లో యువత దారి తప్పుతోంది. చదువు, ఉపాధి, ఎలాంటి పని లేకుండా రోజంతా బైకులు పట్టుకుని రోడ్ల మీద అటూ ఇటూ చక్కర్లు కొడుతూ కాలాన్ని వృథా చేసుకుంటున్నారు. చేతిలో సెల్ ఫోన్, చెవిలో ఇయర్ ఫోన్లు, మితిమీరిన వేగంతో బైక్ రేసులు, విన్యాసాలు చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును తమ చేతులారా నాశనం చేసుకుంటున్నారు.ఉదయం నుంచి రాత్రి వరకు కూడళ్లలో, ప్రధాన రహదారులపై, ఖాళీ ప్రదేశాల్లో గుంపులుగా చేరి అరుపులు,కేకలు, హారన్ మోతలతో హల్ చల్ చేస్తున్నారు. చాలా మంది విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లకుండా బంగ్ కొట్టి బైకులపై తిరుగుతున్నారు. తల్లిదండ్రులు కష్టపడి కొనిచ్చిన బైకులను దుర్వినియోగం చేస్తూ, పెట్రోల్ కోసం ఇంట్లో గొడవలు పడుతూ, చెడు వ్యసనాలకు బానిసలవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి.ఈ నిర్లక్ష్యపు తిరుగుళ్ల వల్ల రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి. హెల్మెట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ తో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల మండలంలో జరిగిన పలు రోడ్డు ప్రమాదాలకు యువత నిర్లక్ష్యపు డ్రైవింగే కారణమని స్థానికులు చెబుతున్నారు. తమ పిల్లలతో పాటు ఎదురుగా వచ్చే అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తున్నారు.యువత ఇలా గాలికి తిరగడానికి తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, సరైన మార్గదర్శకత్వం లేకపోవడమే ప్రధాన కారణమని పెద్దలు అభిప్రాయపడుతున్నారు. పిల్లలకు బైకులు ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఆలోచించాలని, వారి నడవడికను గమనించాలని సూచిస్తున్నారు.యువత తమ శక్తి సామర్థ్యాలను ఇలా రోడ్లపై వృధా చేసుకోకుండా చదువు, క్రీడలు, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని, పోలీసు, విద్యా శాఖ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించి వారిలో మార్పు తీసుకురావాలని మేధావులు, గ్రామ పెద్దలు కోరుతున్నారు.

# మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఎన్ ఎస్ ఎస్ దినోత్సవ వేడుకలు





**మద్దూరు సెప్టెంబర్ 24, ప్రజా వాణి,** మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలు ఎన్ఎస్ఎస్ చైర్మన్ ఢ ప్రిన్సిపల్ కొలను శ్రీనివాస్ అధ్యక్షతన జాతీయ సేవ పథకం స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ . ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ను 1969 సెప్టెంబర్ 24 వ తారీఖున ఆనాటి కేంద్ర విద్యా శాఖ మంత్రి డాక్టర్:వి.కే .ఆర్.వి.రావు సూచన మేరకు ఎస్.రాధా కృష్ణ నేతృత్వంలో యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ ప్రతినిధుల సమావేశంలో ఎన్ఎస్ఎస్ ను ఏకగ్రీవంగా ఆమోదించారు. దేశంలో మొట్టమొదటి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన కే.గుప్తా ,మరియు ఎన్ ఎస్ ఎస్ పితామహునిగా డాక్టర్ వి కే ఆర్ వి రావును పిలుస్తారు.

ఎన్ ఎస్ ఎస్ చిహ్నం ;

ఎన్ ఎస్ ఎస్ చిహ్నంను ఒడిస్సా లోని ప్రపంచ ప్రఖ్యాతిగా రాసిన కోణార్క సూర్య దేవాలయంలోని పెద్ద రథచక్రం ను చిహ్నంగా తీసుకోవడం జరిగింది ఈ చక్రంలో 8 గీతలు 24 గంటల సమయానికి సూచిక ఈ చిహ్నం లోని ఎరుపు రంగు యువత యొక్క రక్తమునకు సాదృశ్యము నేవీ బ్లూ మానవజాతి సహకార సంక్షేమాలను సూచిస్తుందన్నారు. ఎన్ ఎస్ ఎస్ నినాదం(నాకోసం కాదు– మీకోసం) అనే నినాదంతో పని చేస్తుందన్నారు

ఎన్ ఎస్ ఎస్ లక్ష్యం;

విద్యార్థులలో సామాజిక సంక్షేమం అనే ఆలోచనను పెంపొందించడం, నిష్పక్షపాతంగా సామాజిక సేవ లో పాల్గొనడం విపత్తు బాధితులకు సేవలు అందించడం,పర్యావరణ అభివృద్ధికి తోడ్పడటం, సామాజిక కార్యకలాపాలలో పాల్గొనడం,గ్రామీణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావటం,పర్యావరణ అభివృద్ధికి కృషి చేయడం,మూఢనమ్మకాల పైన సామాజిక స్పృహను కల్పించటం అనేది, ఎన్ఎస్ఎస్ యొక్క ముఖ్య లక్ష్యాలుగా కార్యకలాపాలుగా పేర్కొన్నారు. ఈ 50 వసంతా లు పూర్తి చేసుకున్న సందర్భంగా మనం కూడా సామాజిక సేవలో పాల్గొని దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో మంగమ్మ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 24(ప్రజా వాణి )** గార్ల మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో మంగమ్మ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. వసతిగృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వసతిగృహంలోని వసతులు,విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థుల హాజరు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వసతులు ఎలా ఉన్నాయి,ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో గార్ల మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మధు నాయుడు,వసతి గృహం సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22 A నిషేధిత జాబితా నుండి తొలగించిన చర్లపల్లి బి ఎన్ రెడ్డి నగర్

- కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 24 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చర్లపల్లి ,బీఎన్ రెడ్డి నగర్‌తో పాటు పలు కాలనీలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించిన నేపథ్యంలో, ఆయా కాలనీల వాసులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి గారిని కలిసి సమస్యలను వివరించారు. 22A నిషేధిత జాబితా నుంచి కాలనీలను తొలగించడం పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అయితే, కాలనీల వాసులకు ఇంకా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా మున్సిపల్ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు, ఇంటి పర్మిషన్ల విషయంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. కాలనీ వాసుల సమస్యలను సానుకూలంగా విన్న జిల్లా కలెక్టర్ మనూ చౌదరి సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీల ప్రజలకు ఇబ్బందులు లేకుండా, వారి సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు స్థలం పరిశీలన చేసిన కలెక్టర్

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** గబ్బిలాల పేటలో అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించేందుకు గాను స్థలాన్ని పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి. గురువారం కాప్రా మండలంలోని గబ్బిలాల పేటలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూలు లోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. అధార్ లేని పిల్లలకు ఆధార్ క్యాంప్ నిర్వహించి ఆధార్ అందించాలని కాప్రా తహాసీల్దారును ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం నూతన భవనాన్ని నిర్మించేందుకు స్థల సేకరణ నిమిత్తం స్థల వివరాలను తహాసీల్దారును అడిగి తెలుసుకున్నారు. గబ్బిలాల పేటలోని సర్వే నంబర్లు 285, 299, 300, 185 లలో అందుబాటులో ఉన్న స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సర్వే నంబర్లలో ఏమైనా భూ సమస్యలు, కోర్టు కేసులు ఉన్నాయా అనే వివరాలను తకు నివేదిక పంపాలని తహాసీల్దారుకు సూచించారు. స్థానికులు 300 లేదా 185 సర్వే నంబర్లలలో నిర్మిస్తే అందరికి అందుబాటులో ఉంటుందని కోరాగా, పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖ వారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాడానికి ముందుగానే అనుమతించడం జరిగిందని వివరించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, కాప్రా మండల తహాసీల్దార్ మతిన్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేద ఆయుర్ వెల్‌నెస్ సెంటర్‌లో కేరళ సంప్రదాయ పంచకర్మ చికిత్సపై 40% ప్రత్యేక రాయితీ

- మొదటి 10 మంది కస్టమర్లకు మాత్రమే పరిమితకాల ప్రీ-బుకింగ్ ఆఫర్




**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** ఆరోగ్య సంరక్షణలో నమ్మకమైన ఆయుర్వేద పద్ధతులను అనుభవించాలనుకునే వారికి వేద ఆయుర్ వెల్‌నెస్ సెంటర్ ప్రత్యేక అవకాశాన్ని అందిస్తోంది. ఆయుర్వేద పంచకర్మ చికిత్సకు పరిమితకాల ప్రీ-బుకింగ్ ఆఫర్ ప్రకటించారు. మొదటి 10 మంది కస్టమర్లకు మాత్రమే 40 శాతం రాయితీ అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్‌లో భాగంగా 10 సెషన్ల పంచకర్మ చికిత్స ప్యాకేజీ లభిస్తుంది. అభ్యంగం, స్వేదనం, కిళి వంటి సంప్రదాయ ఆయుర్వేద చికిత్సా విధానాలు ఇందులో ఉంటాయి. సాధారణ ధర రూ.10,000 కాగా, ప్రీ-బుకింగ్ ద్వారా ఈ పూర్తి ప్యాకేజీని కేవలం రూ.7,000కే పొందవచ్చు. ఆరోగ్య సంరక్షణకు నాణ్యమైన ఆయుర్వేద సేవలను అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆఫర్ మొదటి 10 మంది కస్టమర్లకు మాత్రమే వర్తిస్తుంది. సీట్లు పరిమితంగా ఉన్నందున ఆసక్తి ఉన్నవారు వెంటనే ముందస్తు బుకింగ్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు, ముందస్తు బుకింగ్ కోసం సంప్రదించండి: కాల్ / వాట్సాప్: 9652787151 చిరునామా: వేద ఆయుర్వేదిక్ వెల్‌నెస్ సెంటర్, ప్లాట్ నంబర్ 110, వాహిని నగర్, రోడ్ నంబర్ 4, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్.

# దూలిమిట్ట రైతు వేదికలో ఘనంగా పోషణ మాసం వేడుకలు





**మద్దూరు సెప్టెంబర్ 24,ప్రజా వాణి** పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం చేర్యాల ప్రాజెక్ట్ పరిధిలోని బైరాన్ పల్లి సెక్టార్ స్థాయిలో పోషణ మాసం వేడుకలు దూల్మిట్ట రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్లాక్ కోఆర్డినేటర్ కనకరాజు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ 9వ జాతీయ పోషణ మాసం ఉద్దేశాలను

1. ఆహార వైవిధ్యం
2. అంగన్వాడీలో తాజా వేడిగా వండిన భోజనం (హెచ్ సి ఏం)
3. సామాజిక యాజమాన్యం మద్దతు
4. బాల్యరంభ పోషణ మరియు ప్రేరణ
5. ప్రధానమంత్రి మాతృ వందన యోజన

గురించి వివరించారు. అలాగే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సమతుల్యమైన పోషకాహారాన్ని తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచడం వల్ల రోగాల బారిన పడకుండా ఉంటారు.

ఈ సందర్భంగా సిడిపిఓ రమాదేవి మాట్లాడుతూ పోషణ మాసోత్సవాలు ప్రతి గ్రామంలో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ప్రతి గర్భిణీ బాలింతలు తీసుకోవలసిన ఆహార వైవిధ్యాలు సమతుల్యమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషణతో కూడినటువంటి ప్రీస్కూల్ విద్యను గురించి తల్లిదండ్రులకు గ్రామస్తులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి సి పి యు విభాగం సోషల్ వర్కర్ అనిత మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది మరియు ఏ గ్రామంలో ఎక్కడ బాలవివాహాలు జరిగినా చైల్డ్ లైన్ 1098కి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామ స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లీలా జగన్ మోహన్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్ధేశ్వర్,సూపర్వైజర్ రేణుక ,అంగన్వాడి టీచర్లు గర్భిణీ బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో అమ్మ దేవత శిల్పం



**నంగునూరు, సెప్టెంబర్ 24:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని మల్లన్నగుట్టల వద్ద గుండ్రటి ఆంత్రోపోమార్ఫిక్ రాయిని గుర్తించినట్టు నంగునూరుకు చెందిన ఔత్సాహిక చరిత్ర కారుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిన్నని గుండ్రని రాయికి పై భాగంలో చుట్టు చెక్కిన గంటుగీత ఉంది. అది గీత పైభాగం తలభాగం, కిందివైపు శరీరభాగంగా భావించి గీయబడింది. ఇది ఒక అమ్మదేవత తొలినాళ్ళ శిల్పం, ప్రాచీన కాలంలో స్థానిక తెగల ప్రజలు తమను రక్షించే మాతృదేవత లేదా అమ్మదేవతగా భావించి ఇటువంటి శిలలను పూజించే వారని చెప్పారు. ఇలాంటి గంటు గీతలతో అడుగు ఎత్తున్న దీర్ఘ చతురస్రాకారపు రాతికడ్డి ఒకటి పుల్లూరు మెగాలిథిక్ సమాధుల తవ్వకాలలో పురావస్తు శాఖ వారికి లభించింది. దానిపైన ఉన్న గీతలను బట్టి ఆ శిల అమ్మదేవతగా, ఆ సమాధిలో లభించిన వ్యక్తి అస్థిపంజరం అమ్మదేవత పూజారిగా కొత్త తెలంగాణ చరిత్ర బృందం అధ్యక్షుడు శ్రీరామోజు హరగోపాల్ చెప్పారు. అది మొత్తం తెలంగాణలో మొదటిసారి దొరికిన అమ్మ దేవత రూపం. కొమురవెల్లిలో దొరికిన ఈ శిల అంతకంటె సైజులో చిన్నది. కాని అమ్మ దేవత రూపమే. ఇది కూడా బృహత్ శిల యుగానికి చెందినదే అని చెప్పవచ్చు, చాలా అరుదుగా దొరికే ఇలాంటి వాటిపైన పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉంది. మామూలుగా పసుపును ముద్దగా చేసి, దానికి కుంకుమ అద్ది దానిని దేవత రూపంగా పూజించే సంప్రదాయం తెలంగాణాలో ఉంది. అలానే చిన్న, చిన్న గుండ్రని రాళ్ళను లింగాలుగా భావించి పూజించే ఆచారం గొల్లకురుమల సంస్కృతిలో భాగంగా ఉంది. కొమురవెల్లి ప్రాంతంలో ఒకప్పుడు ఆరాధించిన అమ్మ దేవత శిల్పం అని నిర్ధారించ వచ్చని శ్రీనివాస్ తెలిపారు.

# చిల్కనగర్ లో మంచి నీళ్ల పైప్ లైన్ కొరకు నిధులు కేటాయించండి

- మాజీ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్
- బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 24 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చిల్కానగర్ లో మంచినీళ్ల పైప్ లైన్ కొరకు నిధులు కేటాయించండి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని నవోదయ కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న వీధిలో సీవరేజ్ పైప్ లైన్ పనులు పూర్తయిన వీధిలో వెంటనే మంచినీళ్ల పైప్ లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించమని చిల్కానగర్ డివిజన్లోని నవోదయ కాలనీ బస్తీ వసుల తో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ గారికి వారి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిలుక నగర్ నవోదయ కాలనీలో కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న వీధిలో సీవరేజ్ పైప్ లైన్ పనులు పూర్తయిన విషయాన్ని వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ గారికి తెలుపుతూ వాటర్ పైపుల నిర్మాణం కొరకు వెంటనే నిధులు కేటాయించాలని నవోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. వెంటనే స్పందించిన జిఎం సంతోష్ గారు వీలైనంత త్వరలో పైప్లైన్ సాంక్షన్ కి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో నవోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బాలేందర్, బాల మల్లేష్, నరేష్, రాజ్ కుమార్, రాధాకృష్ణ ,సాయి, బళ్ళు, దుర్గాప్రసాద్, మొదలగు వారు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు గొల్లూరి అంజయ్య




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 24 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హౌసింగ్ బోర్డు,రాజీవ్ నగర్ లో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం మహా అన్నప్రసాద వితరణలో పాల్గొన్న BRS పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గొల్లూరి అంజయ్య ఉప్పల్ నియోజకవర్గం, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ GHMC డివిజన్-4 పరిధిలోని హౌసింగ్ బోర్డ్ రాజీవ్ నగర్ 30 ఫీట్ రోడ్డులో మరియు రాజీవ్ నగర్ కాలనీలో వినాయక చతుర్థి వేడుకలు ఎంతో వైభవంగా ముగిసాయి. ఈ ముగింపు వేడుకలు మరియు గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం వినాయకుడి లడ్డూ ప్రసాదం దక్కించుకున్న విజేతను శాలువాతో సత్కరించి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు మరియు కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు

## విద్యుత్ సిబ్బందిపై దాడికి యత్నం.. వ్యక్తిపై కేసు నమోదు



**రాయికల్, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని అల్లీపూర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో పనులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది గంగారాజుపై దాడికి యత్నించిన సంఘటన కలకలం రేపింది. విద్యుత్ మరమ్మత్తుల నేపథ్యంలో పనిలో ఉన్న సిబ్బందిని అల్లీపూర్ గ్రామానికి చెందిన ఎర్రవేణి రవి అనే వ్యక్తి నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ కొట్టడానికి ప్రయత్నించినట్లు తెలిసింది.దీంతో అప్రమత్తమైన విద్యుత్ శాఖ అధికారులు రాయికల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.రాయికల్ విద్యుత్ శాఖ ఏఈ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది రాయికల్ పోలీస్ స్టేషన్ వెళ్లి ఎస్సై సుధీర్ రావు ను కలిసి జరిగిన విషయాన్ని తెలిపి, సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఈ నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది ఎండనక వాననక ప్రజలకు నిరంతరం వెలుగు సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మరమ్మత్తుల వల్ల తాత్కాలికంగా వెలుగులు నిలిచిపోతాయని, దీనిని అర్థం చేసుకోకుండా పనిలో ఉన్న సిబ్బందిపై దాడికి పాల్పడటం, దురుసుగా మాట్లాడటం తగదన్నారు. పనిలో ఉన్న విద్యుత్ సిబ్బందికి ఆటంకం కలిగించినా, బెదిరించినా, కొట్టినా కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వెలుగుల సరఫరాకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని,సిబ్బందితో గొడవకు దిగవద్దని,వారి పనులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## రోడ్డుపై బురద.. అందులోనే నాట్లు వేసి నిరసన!



**తంగళ్లపల్లి, సెప్టెంబర్ 24, ప్రజావాణి:** తంగళ్లపల్లి మండలం కస్బే కట్కూరు, ఆమ్లెట్ గ్రామమైన చింతలపల్లిలో వర్షపు నీరు రోడ్డుపై నిలిచి బురదగా మారడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో మహిళలు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రోడ్డుపై పేరుకుపోయిన బురదలోనే నాట్లు వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. వర్షం పడిన ప్రతిసారి రోడ్డుపై నీరు నిలిచి బురదమయంగా మారడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు..

## మద్యపాన నిషేధం కోసం ఉద్యమాన్ని విజయవంతం చేయాలి

- ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు
- తడుగుల విజయ్ మాదిగ బొడ్డు శాంతి సాగర్
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామంచ నరేష్




**ప్రజావాణి హనుమకొండ నడికూడా సెప్టెంబర్ 24:** మద్యపాన నిషేధం కోసం అక్టోబర్ 2న మహిళలతో కలిసి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా నడికూడా మండల కేంద్రంలో నూతన మండల, గ్రామ అధ్యక్షులతో మండల సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామాంచ నరేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, కో ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ, మండల ఇన్‌చార్జి బొడ్డు శాంతిసాగర్ మాదిగ హాజరై మాట్లాడారు.అక్టోబర్ 2న నిర్వహించే ధర్నాతో పాటు అక్టోబర్ 7న అమరావతిలో జరగనున్న నూతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల కమిటీల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మేకల రవి మాదిగ, కో ఇన్‌చార్జి సుంచు రజినికుమార్ మాదిగతో పాటు దుప్పటి మొగిలి మాదిగ, వేల్పుల రమేష్ మాదిగ, దుప్పటి ప్రవీణ్ మాదిగ, చెరుపల్లి రాము మాదిగ, దండు సుధాకర్ మాదిగ, శనిగరం అశోక్ మాదిగ, బొల్లారం నాగరాజు మాదిగ, మేకల సాంబయ్య మాదిగ, శ్యాం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతికి ఆదాయం లేదు...

- ఉద్యోగాలు తగ్గుతున్నాయ్.. వేతనాలూ అంతంతే..
- అప్పులతో నడుస్తున్న ఆర్థిక బండి.
- ఖర్చులు పైపైకి.. ఆదాయంలో స్తబ్దత.
- పెరుగుతున్న సంపన్నుల సంపద.
- ప్రజా సేవలకు నై..నగదు బదిలీలకు సై.
- కేంద్రం తీరుతో దేశ ఆర్థిక విధానాలపై ఆందోళన.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24** మోడీ సర్కారు పాలనలో ఆర్థిక వృద్ధి గణాంకాలు పేరుకే వెలిగిపోతున్నాయి. కానీ దేశంలోని సామాన్య భారతం పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. మధ్యతరగతి కుటుంబాల ఆదాయాలు అంతగా పెరగకపోగా..విద్య , వైద్యం , రవాణా, రోజు వారీ ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. దీంతో కుటుంబాల వినియోగా న్ని ఇప్పుడు ఆదాయం కాకుండా అప్పులే నడిపిస్తున్నాయి. మరో వైపు సంపన్న వర్గం సంపద వేగంగా పెరుగు తోంది. ప్రభుత్వ సేవల స్థానంలో నగదు బదిలీ లపై ఆధారం పెరుగు తున్న తీరు..దేశ ఆర్థిక విధానాల పై కీలక ప్రశ్నలను లేవనెత్తుతోంది.మోడీ పాలనలో భారత మధ్యతరగతి ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారి పోతోంది. ఒకప్పుడు ఉద్యోగం , వేతనం పెరిగితే కుటుంబ వినియోగం పెరిగేది. ఇప్పుడు ఆదాయం పెరగక పోయినా ఖర్చులు మాత్రం ఆగడం లేదు. ఫలితంగా రుణాలు తీసుకుని జీవన అవస రాలను కొన సాగించాల్సిన పరిస్థితి ఏర్పడు తోంది. ఇదే సమయంలో దేశంలో అత్యంత సంపన్న వర్గం సంపదను వేగంగా పెంచు కుంటూ అధిక విలువైన ఇండ్లు , కార్లు , ఇతర వస్తువుల కొనుగోళ్లను పెంచుతోంది. ఇది జీవన నాణ్యతా ప్రమాణాలపై ప్రశ్నలు సంధిస్తోంది.

మధ్యతరగతి మార్కెట్ బలహీనం...

గత రెండు దశాబ్దాలుగా భారత ఆర్థిక వ్యవస్థకు మధ్యతరగతి వినియోగ మే ప్రధాన వనరుగా నిలిచింది. షాంపూ , ప్యాకేజ్డ్ ఆహారం నుంచి ద్విచక్ర వాహనాలు , కార్లు , ఏసీల వరకు మార్కెట్ విస్తరించింది. ఇప్పుడు ఆ వినియోగ శక్తి మందగిస్తోంది. ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్( ఎఫ్ఎంసీజీ) ఉత్పత్తుల పరిమాణ విక్రయాల వృద్ధి 2011లో 11-12 శాతం ఉండగా.. 2026 లో కేవలం మూడు శాతానికి పడిపోయింది. వినియోగ వస్తువుల వృద్ధి కూడా రెండంకెల స్థాయి నుంచి మధ్యస్థ అంకెలకు చేరింది. ఉద్యోగాలే కీలక సమస్య. మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగింది. భారత్‌లో ఏటా సుమారు 80 లక్షల మంది కొత్తగా ఉద్యోగ మార్కెట్లోకి వస్తున్నారు. కానీ పూర్తి స్థాయి వైట్‌కాలర్ ఉద్యోగాలు అందుతున్నది చాలా కొద్దిమందికే. అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ పరిశోధన ప్రకారం నాలుగు శాతం మందికే పూర్తి స్థాయి వైట్‌కాలర్ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఐటీ , బీపీఓ రంగాల్లో ఉద్యోగ ప్రకటనలు తగ్గడం , కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావం పెరగడం వల్ల వైట్‌కాలర్ ఉద్యోగాలపై ఒత్తిడి మరింత పెరుగు తోంది. ఇది కేంద్రంలోని మోడీ ప్రభుత్వ బలహీన విధానాల కారణంగా నేనని విశ్లేషకులు చెప్తున్నారు. సంపన్నుల ఎదుగుదల మరోవైపు దేశంలో కొత్త ధనిక వర్గం వేగంగా ఎదుగుతోంది. చిన్న, మధ్య తరహా నగరాల నుంచి వచ్చిన వ్యాపారవేత్తలు సాంకేతికత ఆధారంగా భారీగా సంపద సృష్టిస్తున్నారు. దాని ప్రభావం రియల్ ఎస్టేట్‌లో స్పష్టంగా కనిపిస్తోంది.

రూ.1.5 కోట్లలోపు ఇండ్ల వాటా 2022 తొలి త్రైమాసికంలో 85 శాతం ఉండగా..2026 తొలి త్రైమాసికానికి 47 శాతానికి పడిపోయింది. రూ.1.5 కోట్ల నుంచి రూ.4 కోట్ల మధ్య ఇండ్ల వాటా మాత్రం 14 శాతం నుంచి 44 శాతానికి పెరిగింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలో సంపన్నుల ఎదుగుదల ఏ విధంగా జరుగుతోందో ఇది తెలియజేస్తోంది. ప్రయివేట్ తుది వినియోగ వ్యయం 2025 ఆర్థిక సంవత్సరంలోని 5.8 శాతం నుంచి 2026లో 7.7 శాతానికి పెరిగింది. 2026-27 తొలి త్రైమాసికంలో ఇది 7.1 శాతంగా నమోదైంది. అయితే ఈ పెరుగు దల వెనుక కుటుంబ ఆదాయాల కంటే రుణాల విస్తరణ ముఖ్యమైన కారణం గా మారింది.

వాహన రుణాలు 18.8 శాతం పెరగగా..బంగారు రుణాలు ఏకంగా 88.1 శాతం పెరిగాయి. అదే సమయంలో క్రెడిట్ కార్డు బకాయిల వృద్ధి 2.3 శాతానికి , వినియోగ వస్తువుల రుణాల వృద్ధి 0.4 శాతానికి తగ్గింది. అంటే ప్రజలు ఖర్చు చేయడం ఆపలేదు.. కానీ ఆ ఖర్చుకు డబ్బు ఎక్కడి నుంచి వస్తోందన్నదే అసలు ప్రశ్న. నగదు బదిలీల వైపు ప్రభుత్వాలు

ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి పైనా ఒత్తిడి పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ వడ్డీ చెల్లింపులు 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.14.04 లక్షల కోట్లకు చేరాయి. ప్రభుత్వ ఆదాయంలో సింహ భాగం వడ్డీ చెల్లింపులకే వెళ్తున్న నేపథ్యంలో ప్రజా సేవలపై ఖర్చు చేయడం తగ్గుతోంది. మరోవైపు మహిళలు , తక్కువ ఆదాయ వర్గాలకు నగదు బదిలీ చేసే పథకాలు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. తక్షణ ఆర్థిక సహాయం అందించడం ద్వారా పేద కుటుంబాలకు తాత్కాలి కంగా ఉపశమనం లభిస్తున్నా..అది దీర్ఘ కాలంలో ప్రతికూల ప్రభావాన్ని చూపే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. ఇక ప్రజలకు కీలకమైన ప్రభుత్వ పాఠశాలలు , ఆస్పత్రులు , ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడంలో మాత్రం మోడీ సర్కారు అంతగా శ్రద్ధ చూపడం లేదు.

ఎవరి చేతుల్లో వినియోగం...?

భారత వినియోగ వ్యవస్థ లో ఇప్పుడు స్పష్టమైన విభజన కనిపిస్తోంది. పైస్థాయిలో సంపన్నుల ఖర్చులు పెరుగు తున్నాయి. ఇటు మధ్య తరగతి రుణాలపై ఆధారపడుతోంది. దిగువ ఆదాయ వర్గాలకు నగదు బదిలీలు ఆధారంగా మారుతున్నాయి. ఉద్యోగాలు , వేతనాలు , ప్రజా సేవలు బలపడ కుండా వినియోగ వృద్ధి కొనసాగితే..ఆ వృద్ధి స్థిరమైందని చెప్పలేమని ఆర్థిక నిపుణులు హెచ్చ రిస్తున్నారు. అప్పులతో వినియోగం మధ్య తరగతి కుటుంబాల ఖర్చులు మాత్రం ఆదాయంతో సరిపోలడం లేదు. విద్య, వైద్యం , రవాణా , ఇల్లు , రోజువారీ అవసరాల ఖర్చులు పెరుగు తున్నాయి. దానికి అను గుణంగా ఆదాయం అంతగా పెరగడం లేదు. దీంతో కుటుంబాలు రుణాల కోసం ఎదురు చూస్తున్నాయి. అప్పుల మీద ఆధారపడటంతో భవిష్యత్తు సంక్లిష్టమవు తోంది. దేశంలో గృహ రుణాలను మినహా యించిన కుటుంబ రుణభారం జీడీపీలో ప్రపంచంలోనే అత్యధిక స్థాయికి చేరిందని గణాంకాలు సూచిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

## చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఈసీసీఈ డే




**నంగునూరు, సెప్టెంబర్ 24:** నంగునూరు మండల కేంద్రంలోని పూర్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ-4, 6 సెంటర్లలో గురువారం ఈసీసీఈ (Early Childhood Care and Education) డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల సంరక్షణ, ప్రాథమిక విద్య, ఆరోగ్యం, పోషణతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారులతో వివిధ ఆటలు, పాటలు, కథలు, అభ్యాస కార్యక్రమాలు నిర్వహించి వారిలో సృజనాత్మకత, ఆసక్తిని పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు సుద్దాల లక్ష్మి, రాజ మల్లవ్వ మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్‌కు బాల్య దశలో అందించే సంరక్షణ, విద్య ఎంతో కీలకమని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ వికాసానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు వయస్సుకు తగిన పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంబంధిత సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లల అభివృద్ధిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే చిన్నారుల్లో మంచి అభ్యాస నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో అగ్నిప్రమాదం

- పాక్షికంగా దెబ్బతిన ఇంటిని పరిశీలించిన
- మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్
- మండల తహసిల్దార్ శ్రీనివాస్
- ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్




**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 24**చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన సంపంగి ఈశ్వర్ ఇంల్లుపిడుగుపాటుకు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని చిన్నంబావి మండల ఎంపీడీవో తాహసిల్దార్ కి సమాచారం ఇచ్చి పిడుగుపాటుకు దెబ్బతిన్న సంపంగి ఈశ్వర్ ఇంటిని పరిశీలన చేశారు. విద్యుత్ వైర్లలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంట్లోని విద్యుత్ పరికరాలు, సామగ్రి దెబ్బతిన్నట్లు సమాచారం. అగ్ని ప్రమాదంతో ఇంట్లో కూలరు, వాషిం, ఇంట్లో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, గోడలు, కరెంటు వైర్లు బోర్డులు మీటరు పైభాగం తదితర ప్రాంతాలు పొగతో నల్లగా మారి పూర్తిగాదెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ఇంట్లోని సామగ్రి, ఇతర ఆస్తులకు నష్టం వాటిల్లడంతో సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబం తెలిపింది. పిడుగుపాటుకు ప్రాణనష్టం తప్పినా.. ఆస్తి నష్టం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ఘటనతో సంపంగి ఈశ్వర్ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి ఘటనను పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రజా పాలనకు ఆద్యుడు సర్వాయి..

- విమానాశ్రయానికి"పాపన్న"పేరు పెట్టాల్సిందే..
- గౌడయువజన సంఘం సుధాకర్ గౌడ్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** ప్రజా పాలనకు ఆధ్యుడైన సర్దార్ సర్వాయి పాపన్న పేరు మామునూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి పెట్టాల్సిందేనని గౌడ మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులు మద్దెల సుధాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ గోలకొండ ప్రజల ఆత్మగౌరవం కోసం 350 సం.ల క్రితమే నైజాం నియంతృత్వ ముస్లిం రాజులను మట్టి కరిపించి తెలంగాణ గోలకొండలో ప్రజారాజ్యానికి శ్రీకారం చుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టడం అన్ని విధాల సరైనదని తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు మద్దెల సుధాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన గురువారం ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ ప్రాంతంలోని కిలాషాపురంలో సాంప్రదాయ గౌడ కుటుంబంలో పుట్టిన పాపన్న మొఘల్ తురక పాలకులపై సింహంలాగర్జించాడన్నారు. తెలంగాణల లో అన్ని వర్గాల ప్రజలను వంచిస్తూ ధన,ప్రాణ, మానాలను దోచుకుంటున్న నైజాం దౌర్జన్య పాలనను తన మిత్రులతో కలిసి పోరుకు పిలుపునిచ్చి యుద్ధం చేసి గోల్కొండ ను పాలించిన పాపన్న పేరు పెట్టడం చారిత్రక నిర్ణయమవుతుందని ఆయన పేర్కొన్నారు. సమ సమాజ పాలనకు నాంది పలికిన పాపన్న గౌడ్ పేరు ఎయిర్పోర్టుకు పెట్టినట్లయితే బహుజనులతో పాటు అన్ని వర్గాల ఆత్మగౌరవానికి తగిన గౌరవం ఇచ్చినట్లు అవ్వడమే కాక అంతర్జాతీయంగా ప్రఖ్యాతి చేకూరుతుందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం నిర్ణయం తీసుకోవాలన్నారు .ఇందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ చూపాలని కోరారు.

## నరేష్ హాస్పిటల్ లో విషాదం..వైద్యం వికటించి వ్యక్తి మృతి

- హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన.
- చికిత్స పొందుతూ ఆంజనేయులు మృతి..
- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆరోపణ.
- సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల డిమాండ్.



**సిరిసిల్ల, ప్రజావాణి** కడుపునొప్పితో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తి చికిత్స పొందుతూ వైద్యం వికటించి మృతి చెందడంతో సిరిసిల్లలోని నరేష్ హాస్పిటల్ ఎదుట తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లె గ్రామానికి చెందిన కంకణాల ఆంజనేయులు సెప్టెంబర్ 23న రాత్రి కడుపునొప్పితో నరేష్ హాస్పిటల్‌కు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వైద్యులు పరీక్షలు నిర్వహించి 2డీ ఈకో చేయగా గుండెకు సంబంధించిన సమస్య ఉన్నట్లు చెప్పి ఆసుపత్రిలో అడ్మిట్ చేసినట్లు బంధువులు పేర్కొన్నారు. చికిత్స కొనసాగుతుండగానే సెప్టెంబర్ 24న ఆంజనేయులు వైద్యం వికటించడం వాళ్లే మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు.

ఆంజనేయులు మృతితో ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు.

వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి సంభవించిందని వారు ఆరోపించారు. ఆంజనేయులు మృతి తో కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు జరిగిన నష్టంపై సమగ్ర విచారణ జరిపించి, న్యాయం చేయ్యాలని డిమాండ్ చేశారు.మృతుడి కి భార్య పద్మ, కుమారులు శివ, అభి, కుమార్తెలు నందు, సింధు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.






**అధికారుల జోక్యం చేసుకొని హాస్పిటల్ ని సిజ్ చెయ్యాలి**

ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఆసుపత్రిలో జరిగిన చికిత్సపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ ని సిజ్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు.

## బీరం హర్షవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన

- కొప్పునూరు బీఆర్ఎస్ నాయకులు
- బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు



**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 24** పితృవియోగంతో బాధలో ఉన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని కొప్పునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. ఈ సందర్భంగా సింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీ.శే. బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ తగరం లక్ష్మి కురుమయ్య, డైరెక్టర్ దేగ శేఖర్, సీనియర్ నాయకులు మహేశ్వర్‌రెడ్డితో పాటు కొప్పునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బీరం లక్ష్మారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు."లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం" బీరం లక్ష్మారెడ్డి మృతి కుటుంబానికే కాకుండా ఆయనతో అనుబంధం ఉన్న వారందరికీ తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మి కురుమయ్య, మండల సీనియర్ నాయకులు ఉలు పాల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య, సొసైటీ మెంబర్ దేగ శేఖర్ యాదవ్, వార్డు మెంబర్లు బిజనముల్లో జగదీష్, బడికల సత్తి, కొట్టే స్వాములు, డ్రైవర్ కురుమయ్య, గుడిసె కురుమయ్య, బొర్గా ఆంజనేయులు, ఉదయ్ కుమార్, బూర్గుల బాలు, మధు, పసుల రాజు, బూరుగుల సురేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## పోతంగల్‌లో చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

- అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పెన్షన్లు అందేలా చర్యలు.
- గడువులోగా ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశం.
- క్షేత్రస్థాయిలో చేయూత దరఖాస్తులను పరిశీలించిన ఎంపీడీవో చందర్ నాయక్.



**కోటగిరి/ప్రజావాణి:**-అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా చేయూత పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పొతంగల్ మండల ఎంపీడీవో చందర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం పోతంగల్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకం కింద నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆయన స్థానిక సర్పంచ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభ్యర్థుల దరఖాస్తులతో పాటు వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చందర్ నాయక్ మాట్లాడుతూ.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులు తదితర వర్గాల వారందరికీ ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా పింఛన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.దరఖాస్తుదారుల వయస్సు ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు వార్షిక ఆదాయ సర్టిఫికెట్లను పరిశీలిస్తూ ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాల జాబితా నుంచి తప్పిపోకుండా క్షేత్రస్థాయి రికార్డులను పక్కాగా నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని ఆయన ఆదేశించారు.అలాగే నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ అప్‌లోడ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి సంధ్యారాణి హన్మండ్లు, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్,మండల ప్రజా పరిషత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద హైస్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

- ఆధ్యాత్మిక చింతన ఉట్టిపడేలా వినాయక నిమజ్జన వేడుకలు.
- భక్తిశ్రద్ధలు,కోలాట నృత్యాలతో కోలాహలంగా సాగిన శోభాయాత్ర





**కోటగిరి/ప్రజావాణి:**-నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్ ఆధ్వర్యంలో గురువారం గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.గత 11 రోజుల పాటు పాఠశాలలో ప్రతిష్ఠించిన గణనాథుడికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థుల ఆధ్వర్యంలో నిత్య పూజా కార్యక్రమాలు కన్నులపండుగగా సాగాయి.ప్రతిరోజూ పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు.చివరి రోజు నిమజ్జన కార్యక్రమం కోసం పాఠశాల వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది.విద్యార్థుల కోలాటాలు ఈ శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే చిన్నారుల ఉత్సాహం,క్రమశిక్షణతో కూడిన ప్రదర్శనలు యాత్రకు మరింత శోభను తెచ్చాయి.మండల కేంద్రంలోని ప్రధాన పురవీధుల గుండా సాగిన ఈ శోభాయాత్రలో విద్యార్థులు భక్తిభావంతో పాటు డీజే పాటలకు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ శోభా యాత్రను తిలకించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.అనంతరం మండల కేంద్రంలోని దామర చెరువు వద్ద శ్గణేష్ ని నిమజ్జనం చేశారు.విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక స్పృహ పెంపొందించడం,పండుగల ప్రాధాన్యతను తెలియజేయడం, ఐక్యత, క్రమశిక్షణ,సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాఠశాల యాజమాన్య సభ్యులు గోగినేని నాగశ్రీ హనుమంతరావు,గోగినేని రజిని శివ శ్రీనివాస్,ఉపాధ్యాయులు నితిన్, రత్నకుమారి ,శివగంగ ,రేణుక,కీర్తన, యమున, లావణ్య,విజయ,సింధు, స్వర్ణలత,శిల్ప, సంయుక్త,శైలజ,నిఖిత, సుజాత,శిరీష,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పట్టు చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం



**ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 24(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని పట్టు చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహ నిమజ్జన కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గోల్ బంగ్లా వద్ద నుంచి గణపతి శోభాయాత్ర ప్రారంభమై పెద్ద బజార్, కాశీ హనుమాన్ గల్లి, జండా గల్లి మీదుగా కొనసాగింది. అనంతరం గూండ్ల చెరువులో గణపతి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని గణపతి నామస్మరణతో సందడి చేశారు. కార్యక్రమంలో పట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు బోచ్కర్ గంగా మోహన్ చక్రు, ఉపాధ్యక్షుడు షికారి శ్రీనివాస్, కార్యదర్శి బోచ్కర్ వందన లక్ష్మీనారాయణ, కోశాధికారి బదాం రాజ్‌కుమార్‌తో పాటు సభ్యులు పడాల్ నరేందర్, పడాల్ గణేష్, పొహార్ శైలేష్, బచ్చేవాల్ రెడ్డి శ్రీనివాస్, ఖాందేష్ సత్యనారాయణ, కర్తన్ గణేశ్యాం, పొహార్ విటోబ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ నగర్ వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్

- ఘనంగా గణనాథుడు నిమజ్జన కార్యక్రమం



**మేడిపల్లి సెప్టెంబర్ 24( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీలో జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం లడ్డు వేలం పాటలు లడ్డు గెలుచుకున్న భక్తులకు గణపతి మహా లడ్డు ప్రసాదాన్ని అందించి, మండప నిర్వాహకులు, కాలనీవాసులతో ఉత్సాహంగా వినాయకున్ని ఊరేగింపుతో నిమజ్జనానికి తరలించారు.ఈ సందర్భంగా కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు గణనాథుడికి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి,మరింత ఉత్సాహంతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని కాలనీవాసులంతా సమిష్టిగా నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి ఉత్సవాలు మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందిస్తాయని,ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని కొత్త కిషోర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ పెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో

- ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు,
- బూర్గంపాడు తహసిల్దార్ కె ఆర్ కె వి, ప్రసాద్,.



**బూర్గంపాడు (ప్రజావాణి ) న్యూస్ సెప్టెంబర్25,.** మండలంలో నేడు, రేపు భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురియనున్న నేపద్యంలో మండలంలోని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్ అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు అనవసర ప్రయాణాలు చేయవద్దన్నారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు , తీగలు, బలహీన నిర్మాణాలకు దూరంగా ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సకాలంలో స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు

## మండల స్థాయిలో సత్తా చాటి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని




**రాయికల్; సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఉపన్యాస పోటీలలో రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మారంపల్లి వెన్నెల అద్భుత ప్రతిభ కనబరిచింది.8, 9, 10వ తరగతుల విద్యార్థులకు "యువతకు పర్యాటక ప్రాముఖ్యత" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఇందులో 8వ తరగతి విద్యార్థిని మారంపెల్లి వెన్నెల ఆత్మవిశ్వాసంతో, చక్కని భావ వ్యక్తీకరణతో ప్రసంగించి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది.విద్యార్థిని విజయంపై పాఠశాలలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, అల్లీపూర్ సర్పంచ్ గౌతమి-వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, ఉపాధ్యాయులు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా అదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కూకట్‌పల్లిలో జగద్గిరిగుట్ట మెకానిక్ షాపుల్లో చోరీలు.. దొంగల కోసం గాలింపు!





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజావాణి)** కూకట్‌పల్లి పరిధిలోని జగద్గిరిగుట్ట, ఆల్విన్ కాలనీ ప్రాంతాల్లో మెకానిక్ షాపుల్లో దొంగతనాలు జరిగినట్లు సమాచారం. ఆల్విన్ కాలనీలోని లక్ష్మీ నరసింహా వైన్స్ షాప్ ఎదురుగా ఉన్న మెకానిక్ షాప్‌తో పాటు, లక్కీ బార్ సమీపంలోని మరో మెకానిక్ షాప్‌లో కూడా చోరీ జరిగినట్లు తెలుస్తోంది.ఈ ఘటనలకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దొంగలను గుర్తించేందుకు పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా దొంగతనాలకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సేవా భావాన్ని చాటుకున్న సర్పంచ్

- ఎంపీడీవో కార్యాలయానికి 75 కుర్చీలు అందజేసిన రామ్ సింగ్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 24(ప్రజా వాణి )** గార్ల మండలం,పెద్దకిష్టాపురం గ్రామపంచాయతీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గంగావత్ రామ్ సింగ్ నాయక్ సామాజిక సేవలో భాగంగా మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు.ఎంపీడీవో మంగమ్మ కోరిక మేరకు ఎంపీడీవో కార్యాలయానికి అవసరమైన 75 కుర్చీలను సుమారు రూ.45 వేల రూపాయల సొంత ఖర్చుతో అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సర్పంచ్ గంగావత్ రామ్ సింగ్ నాయక్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ప్రజా అవసరాలకు స్పందిస్తూ సొంత ఖర్చుతో సహాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీవో శ్రీలక్ష్మి, శ్రీనివాస్, రాజశేఖర్, శశికళ, పెద్దకిష్టాపురం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## నృత్యాలతో హోరెత్తిన గణేశ్ నిమజ్జనం

- పారిగాంలో ఘనంగా గణేశ్ నిమజ్జన వేడుకలు
- యువత, మహిళల ఉత్సాహంతో సందడి
- రంగులు చల్లుకుంటూ నృత్యాలు
- గణపతి బప్పా మోరియా నినాదాలతో మారుమోగిన గ్రామం





**కొమురంభీమ్/ సిర్పూర్ (టి), సెప్టెంబర్ 24, (ప్రజావాణి)**సిర్పూర్(టి): పారిగాం గ్రామంలో గణేశ్ నిమజ్జన వేడుకలు గురువారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. శివాజీ చౌక్ వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడిని నిమజ్జనానికి తరలించే క్రమంలో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గ్రామ వీధులు మారుమోగాయి. భక్తులు, మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## అంజనేయ నగర్ కాలనీ లో వైభవంగా గణేష్ లడ్డూ వేలం పోటాపోటీగా సాగిన వేలం పాట

- రూ 1,36 లక్షలకు దక్కించుకున్న పల్ల నరేందర్ మోహన్ గుప్తా



**మేడిపల్లి సెప్టెంబర్ 24( మన ప్రజావాణి)**బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంజనేయ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా లడ్డూ వేలం పాట కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలు,ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ వేలం పాటలో పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీగా సాగిన ఈ వేలంలో పల్ల నరేందర్ మోహన్ గుప్తా 1,36 వేల రూపాయలకు స్వామివారి దివ్య ప్రసారమైన లడ్డూని సొంతం చేసుకున్నాడు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ మాజీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి,ఆంజనేయ నగర్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ,ఫణి కిషోర్ రెడ్డి,భాను ప్రకాష్, శివప్రసాద్,రమేష్ చంద్ర, శ్రీనివాస్,ప్రశాంత్,సంతోష్, రాజ్ కుమార్,భాను ప్రకాష్,శ్రీకాంత్,గురువా రెడ్డి,నర్సయ్య,రాము, వెంకటయ్య,వెంకట్ రెడ్డి, సుదీప్ రెడ్డి,నందకిషోర్, నరేష్,సతీష్,ఫణి కుమార్, కొండల్ రెడ్డి,దాస్ గౌడ్, హరినాథ్ రావు,రాఘవ రెడ్డి,విజేందర్,నరేందర్ గుప్తా,రాజు,రమేష్, వాసుదేవ్,ఉదయ్, బాలరాజు,గజేంద్రమోహన్,లింగేశ్వర రావు,నవీన్ కుమార్,పృథ్వీరాజ్,ప్రదీప్, రాజ్యలక్ష్మి, మహిళాలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గజ్వేల్ హౌసింగ్ బోర్డు గణపతి లడ్డూ వేలం లో60,116కు దక్కించుకున్న జంగం సుధాకర్ గజ్వేల్ హౌసింగ్ బోర్డు గణపతి లడ్డూ వేలం లో60,116కు దక్కించుకున్న జంగం సుధాకర్



**గజ్వేల్. సెప్టెంబర్ 24.(ప్రజావాణి)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డూ వేలం పాట బుధవారం రాత్రి అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ వేలం పాటలో కాలనీకి చెందిన ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీ పడ్డారు.చివరికి తీవ్ర పోటీ మధ్య హౌసింగ్ బోర్డు నివాసి, ప్రముఖ వ్యాపారవేత్త జంగం సుధాకర్ ?60,116 (అరవై వేల ఒక వంద 16 రూపాయలు) పలికి స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా జంగం సుధాకర్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని కృపతోనే తనకు ఈ లడ్డూ దక్కిందని, ఈ ప్రసాదం వల్ల తమ కుటుంబానికి, కాలనీ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. లడ్డూ వేలం ద్వారా వచ్చిన ఈ నగదును ఆలయ కమిటీ వారు తదుపరి సేవా కార్యక్రమాలకు, ఉత్సవ నిర్వహణకు ఉపయోగించనున్నారు. లడ్డూను దక్కించుకున్న సుధాకర్‌ను కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు, కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి. తిరుపతిరెడ్డి. ప్రధాన కార్యదర్శి. మైపాల్ రెడ్డి, కాలనీ పెద్దలు తోకల జయసింహారెడ్డి. సోమేశ్వర్ రెడ్డి మహబూబ్ రెడ్డి, సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, శ్రీనివాస్ రాజ నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పేర్ల యాదగిరి, ఎం. మధుసూదన్ రావు, పి. రమేష్, భాస్కర్ రావు, నంగునూరి విజయ్, బొడ్డు రమేష్, హౌసింగ్ బోర్డ్ కాలనీ ఇంటి యజమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ములకలపల్లిలో కూలిన వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ!



**ములకలపల్లి, సెప్టెంబర్ 24 (మన సమగ్ర ప్రజా వాణి):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం రాజుపేట శివారులో భారీ వర్షాలకు కూలిపోయిన వంతెనను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్ అండ్ బీ డీఈ విశ్వనాథ్, ఎస్సై మధు ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ నరేష్ కుమార్‌లతో కలిసి ప్రత్యామ్నాయ రాకపోకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ప్రత్యామ్నాయ రహదారుల గుండా రాకపోకలు:

పాల్వంచ - దమ్మపేట ప్రధాన రహదారి మూసుకుపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.

భారీ వాహనాలు: పాల్వంచ నుంచి సత్తుపల్లి మీదుగా ప్రయాణించాలి.

కార్లు, ద్విచక్ర వాహనాలు: మాదారం, అన్నపురెడ్డిపల్లి, బుగ్గపాడు మీదుగా దమ్మపేటకు వెళ్లాలి.

దమ్మపేట నుంచి వచ్చే వాహనాలు: కంపగూడెం అడ్డరోడ్డు నుంచి పాల్వంచ వైపుకు వెళ్లాలని సూచించారు.

రూ. 5 కోట్ల నిధుల మంజూరుకు హామీ:కూలిన వంతెన పునర్నిర్మాణ పనులను త్వరలోనే చేపడతామని, ఇందుకు అవసరమైన రూ.5 కోట్ల నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాగా, గురువారం ఉదయం నాటికి ములకలపల్లి మండలంలో 67.0 మి.మీ అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో వాట్సాప్ గ్రూపులపై నిఘా పెంచాలి

- అభ్యంతరకర సందేశాలు, ఫొటోలు, పోస్టులపై తక్షణ స్పందన -- నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం**మంచిర్యాల జిల్లా, జన్నారం: జన్నారం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వాట్సాప్ గ్రూపుల్లో కొందరు వ్యక్తులు బాధ్యతారహితంగా, ఇష్టానుసారంగా సందేశాలు, ఫొటోలు, పోస్టులు షేర్ చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం తరపున కోరుతున్నారు. సామాజిక మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు చట్టపరమైన నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత. అయితే, ప్రజల్లో ఉద్రిక్తతకు కారణమయ్యేలా, ఇతరుల గౌరవానికి భంగం కలిగించేలా లేదా చట్టవిరుద్ధంగా ఉన్నట్లు ఫిర్యాదు అందే పోస్టులు, సందేశాలు, ఫొటోలపై పోలీసులు తక్షణమే స్పందించి, వాస్తవాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

వాట్సాప్ గ్రూపుల్లో చట్టవిరుద్ధమైన లేదా అభ్యంతరకరమైన కంటెంట్‌పై ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత పోలీసులు వెంటనే పరిశీలించాలని కోరుతున్నారు. అవసరమైతే ఆధారాలను సేకరించి, వర్తించే చట్టాలు మరియు నిబంధనల ప్రకారం కేసు నమోదు చేయడం లేదా ఇతర చట్టపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అదేవిధంగా




జన్నారం మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ముందస్తు చర్యలు చేపట్టి, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా ప్రజలకు ఇబ్బంది కలిగించే ఘటనలపై వెంటనే స్పందించాలని కోరుతున్నారు.




# మహమ్మద్ గౌస్‌పల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

- అక్టోబర్ 7న చలో అమరావతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- గామస్థాయి నుంచి ఉద్యమాన్ని బలోపేతం చేయాలి: చాతల్ల రమేష్ మాదిగ

**మల్లంపల్లి, ప్రజావాణి సెప్టెంబర్ 24:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని మహమ్మద్ గౌస్‌పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మల్లంపల్లి మండల ఇన్‌చార్జ్ కాడపాక శ్యామ్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ఇన్‌చార్జ్ చాతల్ల రమేష్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చాతల్ల రమేష్ మాదిగ మాట్లాడుతూ.. అక్టోబర్ 7న నిర్వహించనున్న చలో అమరావతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా గ్రామ



గ్రామాన ఎమ్మార్పీఎస్ కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కమిటీలను పూర్తి చేసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు కార్యాచరణ కొనసాగిస్తున్నామని చెప్పారు.

ప్రతి గ్రామంలో కార్యకర్తలను సమన్వయం చేసి, ప్రజలను చైతన్యపరిచి ఎమ్మార్పీఎస్ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

నూతన గ్రామ కమిటీ

అధ్యక్షుడు: గోల్కొండ రమేష్ మాదిగ

ఉపాధ్యక్షులు: మామిడిపల్లి నరేష్, జన్నారపు స్వామి

అధికార ప్రతినిధి: బొచ్చు ప్రమోద్

ప్రధాన కార్యదర్శి: మైస బిక్షపతి

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను నాయకులు అభినందించారు. గ్రామంలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేస్తూ అక్టోబర్ 7న నిర్వహించనున్న చలో అమరావతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జన్నారపు శ్రీను, మహమ్మద్ గౌస్‌పల్లి సర్పంచ్ పసుల కార్తీక్, రొట్టె రమేష్, కన్నం రాజు, ఎర్ర కుమార్, తిక్క అభిరామ్, గోల్కొండ బుచ్చయ్య, బాల్య కుమార్, పసుల సాయిరాం, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# వీడ్కోలు వేళ.. అభివృద్ధి జ్ఞాపకాలు

- స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైసీపీ ఆత్మీయ సత్కారం
- రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేద్దాం.. పెద్దిరెడ్డికి విజయాన్ని బహుమతిగా ఇద్దాం

**మన ప్రజావాణి చౌడేపల్లి:** మండలంలోని వైసీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ ప్రజాప్రతినిధులకు ఘన వీడ్కోలు పలికారు. చౌడేపల్లి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు.పుంగనూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో చౌడేపల్లి మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు నాయకులు పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి వసతులు, రహదారులు, గ్రామాలను అనుసంధానించే లింకు రోడ్ల నిర్మాణంతో పాటు ప్రసిద్ధ శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పదవులు ముగిసినా ప్రజలతో మమేకమై పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. సమష్టి కృషితో విజయాలను సాధించి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బహుమతిగా అందించాలని పిలుపునిచ్చారు. ఏ సమస్య ఎదురైనా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

అనంతరం జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ ప్రజాప్రతినిధులను నాయకులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, చౌడేపల్లి జడ్పీటీసీ దామోదర్ రాజు, రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి రుక్మిణమ్మ, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు, మండల అధ్యక్షుడు నాగభూషణరెడ్డి, ఉపాధ్యక్షుడు జంగాలపల్లి వెంకటరమణతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమావాస్య నాడు మాత్రమే తెరుచుకునే అద్భుతం

- పోచాపూర్ బోలేషే వాలీ దర్గా చరిత్ర.

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజావాణి)**ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం అటవీ ప్రాంతంలో వెలసిన మహిమాన్విత క్షేత్రం పోచాపూర్ బోలేషే వాలీ దర్గా.సుమారు 150 ఏళ్ల క్రితం ఈ ప్రాంతానికి వచ్చిన సూఫీ సాధువు బోలేషే వాలీ బాబా ఇక్కడే తపస్సు చేసి సమాధి అయ్యారని పెద్దలు చెబుతారు.

ఆనాటి నుండి ఈ ప్రదేశం మహిమాన్వితంగా మారిందని భక్తుల నమ్మకం.ఈ దర్గా అత్యంత శక్తివంతమైనదని, కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులు విశ్వసిస్తారు.

ఈ దర్గాకు ఒక ప్రత్యేక నియమం ఉంది. నెలలో 29 రోజులు మూసి ఉండి, కేవలం అమావాస్య రోజు మాత్రమే తెరుస్తారు.

అమావాస్య నాడు తెల్లవారుజాము నుండే దర్గా వద్ద భక్తుల రద్దీ మొదలవుతుంది.తాడ్వాయి, గోవిందరావుపేట, ములుగు,ఏటూరునాగారం నుండే కాకుండా వరంగల్, ఖమ్మం,ఇల్లందు,పాల్వంచ, విజయవాడ జిల్లాల నుండి కూడా భక్తులు వస్తారు.




హిందూ ముస్లిం భేదం లేకుండా అందరూ కలిసి దర్గాను దర్శించుకోవడం ఇక్కడి ప్రత్యేకత.

సంతానం లేనివారు, అనారోగ్యంతో బాధపడేవారు ఇక్కడ మొక్కుకుంటే ఫలితం ఉంటుందని ప్రతీతి.

దర్గాలోని మట్టిని తీసుకెళ్లి ఇంట్లో ఉంచుకుంటే శుభం జరుగుతుందని నమ్ముతారు.అమావాస్య రోజున దర్గా వద్ద ప్రత్యేకంగా అన్నదానం కూడా నిర్వహిస్తారు.

దర్గా నిర్వహణను స్థానిక గ్రామ పెద్దలు, వక్ఫ్ బోర్డు సంయుక్తంగా చూసుకుంటున్నారు.

ఒకప్పుడు దట్టమైన అడవిలో ఉన్న ఈ దర్గాకు ఇప్పుడు రోడ్డు సౌకర్యం కూడా ఏర్పడింది.

ప్రతి నెల అమావాస్యకు 5 వేలకు పైగా భక్తులు వస్తున్నారని నిర్వాహకులు చెబుతున్నారు.మత సామరస్యానికి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఈ దర్గా నిలుస్తోంది.

ప్రకృతి ఒడిలో, ప్రశాంత వాతావరణంలో ఉన్న ఈ దర్గా సందర్శన మనసుకు ఎంతో ప్రశాంతతనిస్తుంది.

Score: శ్రీకాంత్ రిపోర్టర్

# కోర్టు ఆదేశాలున్నా పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడం బాధాకరం

- రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి, సెప్టెంబరు 24 (ప్రజావాణి):** గరిడేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట పాస్ పుస్తకాల సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడో రోజుకు చేరుకుంది. దీక్ష చేస్తున్న రైతులకు బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేయకపోవడం బాధాకరమని అన్నారు. కొందరు రైతులు గత 30--40 సంవత్సరాలుగా పాస్ పుస్తకాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. రైతుల సమయం, డబ్బు వృథా అవుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాగవెల్లి జ్యోతి రెవెన్యూ 435కు సంబంధించిన పాస్ పుస్తకం కోసం ఎదురుచూస్తున్నారని, రాయినిగూడెంకు చెందిన దూత ప్రియాంక రెవెన్యూ 433, సర్వే నంబర్ లోని 30 కుంటల భూమికి పాస్ పుస్తకం కోసం సుమారు 30 సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు.
అలాగే రెవెన్యూ 82, సర్వే నంబర్ 82కు సంబంధించి నరసింగు బక్కయ్యకు 16 కుంటల భూమిపై కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ పాస్ పుస్తకం జారీ కాలేదని తెలిపారు. పాస్ పుస్తకం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నరసింగు బక్కయ్య మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉలెందుల వెంకటయ్యకు కూడా కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు పాస్ పుస్తకం అందలేదన్నారు. రైతులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, కోర్టు ఆదేశాలు ఉన్న కేసులతో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని పాస్ పుస్తకాల సమస్యలను వెంటనే పరిశీలించి న్యాయం చేయాలని కుక్కడపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. దీక్షలో పార్వతి, లక్ష్మయ్య, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొప్పుల శ్రీనివాస్, చిత్తలూరి లక్ష్మయ్య, రావుల శ్రీను, ఆంజనేయులు, నర్సింగ్, సైదులు తదితరులు సంఘీభావం తెలిపారు.

# ఎస్టీపీపీ సిఎస్ఆర్ నిధులతో ఎస్సీ బాలుర హాస్టల్ భవన నిర్మాణం

- రూ.1.81 కోట్లతో శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**జైపూర్ , సెప్టెంబర్ 24, ప్రజావాణి:** స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించనున్న ఎస్సీ బాలుర వసతి గృహ భవనానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కలిసి 2024--25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1.81 కోట్ల సిఎస్ఆర్ (ఎస్టీపీపీ) నిధులతో ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు మెరుగైన వసతులతో పాటు విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, డిపిఆర్ఇ రవీందర్ రాథోడ్, ఏసిపి వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ డివైఈఈ సురేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీపతి బాపు రావు, తహసీల్దార్ వనజా రెడ్డి, ఎస్డబ్ల్యూఓ వి. ప్రశాంత్ రెడ్డి, సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్, ఏఈ రాజ్ కుమార్, హాస్టల్ వార్డెన్ సాయి లచ్చన్న,జైపూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు విశ్వంభర రెడ్డి,జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు దమ్మపేట ఎస్టీ హాస్టల్ జలమయం: విద్యార్థుల సురక్షిత తరలింపు, నూతన భవనం కోసం సీపీఎం డిమాండ్







**దమ్మపేట, సెప్టెంబర్ 24 (మన సమగ్ర ప్రజావాణి):** గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల ధాటికి దమ్మపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్టీ బాలుర హాస్టల్ దారుణ పరిస్థితికి చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి ఉధృతంగా వచ్చిన వరద నీరు హాస్టల్ ప్రాంగణాన్ని, విద్యార్థుల గదులను ముంచెత్తింది. గదుల్లోకి మోకాలు లోతు వరద నీరు వచ్చి చేరడంతో విద్యార్థుల పుస్తకాలు, బట్టలు, పరుపులు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. భోజన వసతి కరువై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

**కరెంట్ షాక్ భయంతో ప్రాణాలు గుప్పెట్లో**

గోడల్లోకి నీరు నానుతుండటంతో విద్యుత్ వైరింగ్ ద్వారా కరెంట్ సరఫరా అయ్యే ప్రమాదం ఏర్పడింది. దీనితో భయాందోళనకు గురైన విద్యార్థులు కేకలు వేశారు. విషయాన్ని గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే అధికారులకు సమాచారం అందించారు. అధికారులు త్వరితగతిన స్పందించి విద్యార్థులను సమీపంలోని గ్రామ పంచాయతీ కార్యాలయానికి సురక్షితంగా తరలించారు. అదృష్టవశాత్తూ సమయానికి తరలించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

**తక్షణమే నూతన భవనం నిర్మించాలి: సీపీఎం డిమాండ్**

వరద ముంపునకు గురైన హాస్టల్‌ను సీపీఎం నాయకులు ప్రత్యక్షంగా పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న భవనం పాతబడి, వర్షం వస్తే చాలు నీటి మునిగేలా ఉందని, ఇలాంటి చోట పిల్లలను ఉంచడం వారి ప్రాణాలతో చెలగాటమాడటమేనని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును, రక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎస్టీ హాస్టల్‌కు నూతన భవనం మంజూరు చేసి, నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే హాస్టల్‌ను పునర్నిర్మించకపోతే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధి, వసతులపై సమీక్ష.. ఎన్ఎస్‌ఎస్ దినోత్సవంలో మొక్కలు నాటిన అధికారి





**మన ప్రజావాణి చౌడేపల్లి:** చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) రవి నాయక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, విద్యాభివృద్ధి, మౌలిక వసతులను ఆయన పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని, కళాశాలలోని సౌకర్యాలను సంబంధిత అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ దినోత్సవ కార్యక్రమంలో డీఐఈఓ రవి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణకు బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్, కోఆర్డినేటర్ బాలాజీతో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన ప్రసాద వితరణ

- భక్తిశ్రద్ధలతో గణనాథుని నవరాత్రి ఉత్సవాలు
- పాల్గొన్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్







**మేడిపల్లి సెప్టెంబర్ 24( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ గణనాధుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జెనిగే ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. అన్నదానం మహాదానం -- సేవే పరమ ధర్మం అనే స్ఫూర్తితో యూత్ అసోసియేషన్ సభ్యులు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గణనాథుని నవరాత్రి ఉత్సవాలను భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలకు వేదికగా నిర్వహిస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు. వినాయకుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రాంతంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని నిర్వాహకులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటి బాట వివాదం -- మహిళ ఆత్మహత్య చేసుకుని మృతి



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 24. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని భూపతిపేట గ్రామానికి చెందిన, తేజావత్ ద్వాలి అలియాస్ ద్వాలమ్మ, వయస్సు 69 సంవత్సరాలు, తన భూమి నుండి 12 అడుగుల వెడల్పు గల దారిని జక్కుల మునేష్‌కు 2022 సంవత్సరంలో విక్రయించినారు. అనంతరం దారి విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడింది. తేదీ 23.09.2026 ఉదయం సుమారు 09:30 గంటలకు దారి విషయమై జక్కుల రజిత అలాగే తేజావత్ ద్వాలి మధ్య వాగ్వాదం జరిగగా, ఈ సందర్భంగా రజిత తనను కులం పేరుతో దూషించి, అసభ్య పదజాలంతో తిట్టి, "చచ్చిపో" అంటూ అవమానించి, బెదిరించిన కారణంగా ద్వాలి మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుమందు తాగగా, వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం. ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ.. తేదీ 24.09.2026 ఉదయం సుమారు 04:30 గంటలకు ఆమె మృతి చెందారు. ఇట్టి మృతి ఘటనపై మృతురాలి మనవడు తేజావత్ రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనైనదని, గూడూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ - స్పెక్టర్ సిహెచ్. రమేష్ బాబు తెలిపారు.

# సింగరేణి పవర్ ప్లాంట్‌ను సందర్శించిన బీఆర్ఎస్ బృందం

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బాల్క సుమన్ ధ్వజం





**జైపూర్ , సెప్టెంబర్ 24, ప్రజావాణి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ కోతలతో ప్రజలు, రైతాంగం అల్లాడిపోతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల బృందంతో కలిసి జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి)ను గురువారం వారు సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాల్క సుమన్ మాట్లాడారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కరెంట్ కోతలు అమలవుతున్నాయని, రైతులకు కనీసం రోజుకు 4 గంటల విద్యుత్ కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 20 సార్లకు పైగా పవర్ కట్స్ అవుతుండటంతో పరిశ్రమలు, ఐటీ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. జెన్‌కో సంస్థ సింగరేణికి రూ. 52,000 కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్లే, థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా నిలిచిపోయి విద్యుత్ ఉత్పత్తి పడిపోయిందని ఆయన ఆరోపించారు. జైపూర్ థర్మల్ ప్లాంట్‌లో మొత్తం 1,200 మెగావాట్ల సామర్థ్యం (2 ఇ 600 మెగావాట్లు) ఉండగా, ప్రస్తుతం ఒక యూనిట్ పూర్తిగా మూతపడిందని, రెండో యూనిట్‌లో కేవలం 330 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వీడి తక్షణమే బొగ్గు సరఫరాను పునరుద్ధరించి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు శ్రీమతి కోవా లక్ష్మి, అనిల్ యాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, కోనేరు కోనప్ప, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు జాన్సన్ నాయక్, రామకృష్ణారెడ్డి, సమన్వయకర్తలు శ్యామ్, విలాస్, కిరణ్, రమాదేవి,జైపూర్,చెన్నూరు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ సాయి అనుశ్రీ నగర్ లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

- మహాగణపతి లడ్డును లక్ష్మీ వీరమల్లు కుటుంబ సభ్యులు కైవసం





**మేడిపల్లి సెప్టెంబర్ 24,(మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సాయి అనుశ్రీ నగర్లో వినాయక నవరాత్రు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వినాయక నిమజ్జన వేడుకల్లో భాగంగ నిర్వహించిన లడ్డు వేలం పాటలో తొమ్మిది రోజులు విశేష పూజలు అందుకున్న గణపతి మహా లడ్డును కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు,రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు,ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ లక్ష్మీ వీరమల్లు కుటుంబ సభ్యులకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 10 సంవత్సరాలనుండి కాలనీలో వినాయక ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నామని, వినాయక ఉత్సవాలలో భాగంగా కాలనీ సభ్యులు, కమిటీ సభ్యులు,మహిళా మణులు,ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చన,మహా అన్న ప్రసాద వితరణ, నిర్వహించగా చిన్నారులు తమ అట పాటలతో సందడి చేస్తూ వినాయక నవరాత్రులు విజయ వంతం చేశారని,అదేవ దేవుడు వినాయకుని ఆశీస్సులు అందరికి ఉండాలని వేడుకుంటూ కమిటీ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,బాపురెడ్డి,వీర బాబు, మల్లికార్జున రావు, మధుకర్,కృష్ణయ్య,మీశ్రా, రాకేష్,యాదగిరి, సత్యనారాయణ,గిరి, నర్సింహ రావు,ఋషి గణేష్,సంతోష్,రమిత్, పురేందర్,సురేష్,సమ్మి రెడ్డి,సుదర్శన్,నవీన్ రెడ్డి, రత్నకర్ రెడ్డి,కాలనీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్. పార్టీకి బిగ్ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన కొత్తగూడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోగుల రాజిరెడ్డి
- ఏజెన్సీ ప్రాంతాలు మంత్రి ధనసరి అనసూయ సీతక్కతోనే సాధ్యం



**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 24. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కోనాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోగుల రాజిరెడ్డి, ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ?అనంతరం గోగుల రాజిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడనయ్యే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ, నియోజక వర్గ అభివృద్ధిలో భాగస్వామిని కావాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులా తలపిస్తున్న రోడ్లు.



**మన ప్రజావాణి. మంథనిప్రతినిధి.** ముత్తారం మండలం పోతారం గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి వర్షపు నీరు రోడ్లపై భారీగా నిలిచిపోవడంతో పాదచారులు వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను అన్నారు పలుమార్లు విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడంలేదని అన్నారు పిల్లలు స్కూలుకు నడుస్తూ వెళ్లాలంటే భయపడుతున్నారని ముసలి వాళ్లు నడవాలంటే భయపడుతున్నారని అన్నారు గతంలో చాలాసార్లు రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదని అన్నాడు ఇంత దౌర్భాగం స్థితిలో మేము బ్రతుకుతున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం అని అన్నాడు

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద కి ఘన సన్మానం

- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు







**జమ్మికుంట సెప్టెంబర్ 24 (ప్రజావాణి)** బుద్ధ భవన్ లో రెండవసారి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా నేరెళ్ల శారద పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటో ముత్యాల తలంబ్రాలు చైర్మెన్ రామారావు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి మేక మల్ల అశోక్, మడిపల్లి గ్రామ సర్పంచ్ మేకమల్ల తిరుమల వెంకటేష్ ఏ ఎం సి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం తదితరులు పాల్గొన్నారు

## "స్వచ్ఛతా హి సేవా"







**హుజురాబాద్ ప్రజావాణి సెప్టెంబర్ : 24** హుజురాబాద్ రూరల్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామ పంచాయతీలో నాలుగు రకాల వ్యర్థాల వేరు చేయడంపై ఇంటింటి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో వ్యర్థాలను సక్రమంగా వేరు చేయడం, గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకోవడం మరియు పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవడం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, టెక్నికల్ అసిస్టెంట్ (TA), ANM, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల (SHG) సభ్యులు,యువత మరియు పంచాయతీ కార్యదర్శి చురుకుగా పాల్గొన్నారు.ప్రతి ఇంటి నుంచి వ్యర్థాలను తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు మరియు ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వ్యర్థాలుగా వేరు చేసి అందించడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలకు అవగాహన కల్పించారు..

## భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం

- తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పుట్టపాక దశరథ్ యాదవ్



**కోదాడ సెప్టెంబర్ 24( ప్రజావాణి):** గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పుట్టపాక దశరథ్ యాదవ్ కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తితో పాటు ఐక్యత, సోదరభావం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించాయని తెలిపారు.నిమజ్జనంలో యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొంటూనే శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిబంధనలు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. గణపతి బప్పా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ధనలక్ష్మి గణేష్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, శ్రీధర్, అంగడాల నాగేశ్వరరావు, బాబురావు, ఉష, వెంకటేశ్వర్లు, యూత్ సభ్యులు శారద, చంద్రకళ, ప్రసన్న, ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఓటాయిలో లంబోదరుని లడ్డూ వేలంపాట..

- 50 వేలకు దక్కించుకున్న ధనుసరి కుటుంబం!



**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 24. (మన సమగ్ర ప్రజావాణి):**–మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని ఓటాయి గ్రామం లో గణనాథుని సన్నిధిలో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తధానంతరం గణనాధుని లడ్డువేలం పాట భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన ధనుసరి స్వప్న – శ్రీరాములు దంపతులు 50,000 రూపాయలకు వేలం పాటలు విఘ్నేశ్వర స్వామివారి దివ్య లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ?ఆ విఘ్నేశ్వరుని కృపాకటాక్షా లతో, స్వామివారి చల్లని దీవెనలతో వారి కుటుంబం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామ భక్తజనం మనసారా దీవెనలను ఇస్తూ.. దీవించారు.

## ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై ఎఫ్ ఎల్ ఎన్ పేరుతో అధికారులు పర్యవేక్షణ టీంల ఒత్తిడి తగ్గించాలి

- ఆవాల నరహరిజిల్లా అధ్యక్షులు డీ .టీ.ఎఫ్. కరీంనగర్
- చకినాల రామ్‌మోహన్.జిల్లా అ ధ్యక్షులు, డీ.టీ.ఎఫ్. కరీంనగర్.డిమాండ్

**జమ్మికుంట సెప్టెంబర్ 24 ప్రజావాణి** ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై ఎఫ్.ఎల్.ఎన్ పేరుతో అధికారులు పర్యవేక్షణ టీమ్‌లు వేస్తున్న ఒత్తిడిని తగ్గించాలని డీ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి చకినాల రామ్‌మోహన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారుతొలిమెట్టు (ఎఫ్.ఎల్.ఎన్) కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధన కొనసాగించాల్సి ఉంది. అయితే విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించలేకపోవడానికి అనేక కారణాలు ఉంటాయి. సరిపడా తరగతి గదులు లేకపోవడం మౌలిక సదుపాయాలు లేకపోవడం సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రాకపోవడం తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లల చదువుపై శ్రద్ధ చూపకపోవడం వంటి కారణాల నేపథ్యంలో కనీస సామర్థ్యాలు రాకపోవడానికి ఉపాధ్యాయులను మాత్రమే దోషులుగా నిలబెట్టడానికి ప్రయత్నం జరుగుతున్నట్లుగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీ.టీ.ఎఫ్) భావిస్తోందిగత విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో ఎఫ్.ఎల్.ఎన్ పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను టీమ్‌లుగా ఏర్పరచి, ప్రాథమిక పాఠశాలల్లో బోధనను పర్యవేక్షించి ఉపాధ్యాయులకు తగిన సలహాలు-సూచనలు ఇవ్వడం కోసం ఫ్రెండ్లీ అడ్వైజరీ టీమ్‌లుగా పిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యవేక్షణజరిపిస్తున్నారుఅంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం నుంచి ఈ టీమ్‌లకు అదనంగా ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా ఎఫ్.ఎల్.ఎన్ సెల్ ఏర్పాటు చేశారుకొందరు పర్యవేక్షణ అధికారులు టీమ్‌లలో ఉన్న కొందరు ఉపాధ్యాయులు సాటి ఉపాధ్యాయులపై పర్యవేక్షణ పేరుతో అజమాయిషీ చేస్తున్నారని టీమ్ లీడర్లు, టీమ్ మెంబర్లు ఉపాధ్యాయులకు సరైన సలహాలు–సూచనలు చేయాలని అవసరమైతే వారు వెళ్లిన పాఠశాలలో తరగతి గది బోధన చేయాలని, వారి అనుభవంలోని బెస్ట్ ప్రాక్టీస్‌ను ఉపాధ్యాయులకు తరగతి గది బోధన ద్వారా తెలియజేయాలని డీ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరారుఇట్టి విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి ఎంఈఓ లకు ఎస్ సి హెచ్ హెచ్ ఎంలకు పర్యవేక్షణ అధికారులకు టీమ్ లీడర్లు మరియు సభ్యులకు ప్రత్యేకంగా సూచనలు చేయాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై ఒత్తిడిని తగ్గించాలని డీ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరిప్రధాన కార్యదర్శి చకినాల రామ్ మోహన్ డిమాండ్.చేశారుఉపాధ్యాయులు కూడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ అవసరమైన మార్పులు సూచనలు సంఘాల ద్వారా ప్రాతినిధ్యం చేసి అంతిమంగా విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేద్దామని పేర్కొన్నారు

## తాళ్లమల్కాపురం--కీతవారిగూడెం రహదారి తాత్కాలిక మూసివేత

- భారీ వర్షాలకు రోడ్డు కోత.. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాన్ని వినియోగించాలి
- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.. గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రచారం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీకాంత్ సూచన



**గరిడేపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):**గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లమల్కాపురం--కీతవారిగూడెం రహదారిపై ఉన్న బ్రిడ్జి వద్ద భారీ వర్షాల కారణంగా వరద నీటి ప్రవాహం పెరిగి రోడ్డు కోతకు గురైంది. దీంతో రహదారిపై పెద్ద గుంత ఏర్పడటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యగా రహదారిని తాత్కాలికంగా మూసివేసినట్లు గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.కీతవారిగూడెం, పరిసర గ్రామాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు కొత్తగూడెం మీదుగా ఉన్న ప్రత్యామ్నాయ మార్గాన్ని వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. రహదారి మూసివేత, రూట్ డైవర్షన్‌పై ఆయా గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రజలకు సమాచారం అందించారు. అలాగే వాహనదారులు అప్రమత్తంగా ఉండేందుకు ప్రమాద ప్రాంతంలో హెచ్చరిక ఫ్లెక్సీలు, సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.రాత్రి వేళల్లో కూడా వాహనదారులు ప్రమాదానికి గురికాకుండా పోలీసు సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. రహదారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు పోలీసులకు సహకరించాలని, మూసివేసిన మార్గంలో ప్రయాణించకుండా ప్రత్యామ్నాయ రహదారిని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

-- ప్రజావాణి, గరిడేపల్లి మండల ప్రతినిధి

## భగీరథుడా.. నీవెక్కడున్నావు?

- 45 రోజులుగా ఉప్పరపల్లికి నిలిచిన తాగునీరు!
- ఐదు వేల జనాభాకు తప్పని గుక్కెడు నీటి గోస!
- స్పందించకుంటే ఊరు కదులుతుంది ఎంసీపీఐయూ!



**కేసముద్రం సెప్టెంబర్ 24.ప్రజావాణి.**ఇంటింటికీ తాగునీరు పథకాలు కాగితాలకే పరిమితమవగా, సామాన్యుడి దాహం తీరడం లేదు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గత 45 రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు చుక్క నీటి కోసం అల్లాడిపోతున్నారు. సుమారు 5,000 మంది జనాభా ఉన్న ఈ గ్రామంలో నెలన్నర రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయినా అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ సమస్యపై గ్రామంలో ఎంసీపీఐయూ, ఏఐసీటీయూ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. ఐదు వేల మంది నివసించే గ్రామానికి నెలన్నర కాలంగా నీళ్లు ఇవ్వకపోవడం అధికారుల ఘోర నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. రోజువారీ అవసరాల కోసం కూలీనాలీ చేసుకునే పేదలు ప్రైవేటు ట్యాంకర్లపై వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన నీటి సరఫరాను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో గ్రామస్థులను కలుపుకొని మండల కేంద్రాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలుస సంపత్, కంకల శ్రీనివాస్, మల్లేశం, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## జల్లాపల్లి ఫారంలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు

- చిన్నారులకు అన్నప్రాసన,గర్భిణీలకు శ్రీమంతం.





**కోటగిరి/ప్రజావాణి:-**ఐసీడీఎస్ ప్రాజెక్ట్ బోధన్ పరిధిలోని పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం గ్రామ పంచాయతీ ఆవరణంలో జల్లాపల్లి తండా,జల్లాపల్లి ఫారం గ్రామాలకు చెందిన అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో గురువారం పోషకా హార వారోత్సవాలను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ స్వప్న,ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ పుష్ప,స్థానిక సర్పంచులు,ఉప సర్పంచ్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు ఘనంగా అన్న ప్రాసన జరిపించగా గర్భిణీలకు సంప్రదాయ బద్ధంగా శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం పోషకాహార ప్రాముఖ్యత గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించారు.అలాగే బాల్యవివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తదనంతరం అంగన్వాడి టీచర్లు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షేక్ దస్తగిరి,జల్లాపల్లి తండా సర్పంచ్ ధారావత్ రాజు,జల్లాపల్లి ఫారం ఉప సర్పంచ్ బుగుడాల సునీత,జల్లాపల్లి తండా ఉప సర్పంచ్ విస్లావత్ ఫకీరా, అంగన్వాడి సూపర్వైజర్ కొమురవ్వ, అంగన్వాడి టీచర్లు రజియా బేగం, సి.హెచ్.జయ,తల్లులు,గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలకు 12 నామినేషన్లు

- 25న నామినేషన్ల పరిశీలన.. 26న ఉపసంహరణకు అవకాశం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 24:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఏర్పాటు కోసం చేపట్టిన ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల స్వీకరణ పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుల ఆదేశాల మేరకు నిర్వహణ కమిటీ సభ్యుల పదవులకు నామినేషన్ల స్వీకరణ చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్ 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తు గది నంబర్ 233లో నామినేషన్లను స్వీకరించినట్లు పేర్కొన్నారు.

ఈ ప్రక్రియలో మొత్తం 12 నామినేషన్లు అందినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎం. రాజశేఖర్ వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 25న ఉదయం 10 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే, నామినేషన్ల ఉపసంహరణకు సెప్టెంబర్ 26న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలకు 12 నామినేషన్లు

- 25న నామినేషన్ల పరిశీలన.. 26న ఉపసంహరణకు అవకాశం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 24:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఏర్పాటు కోసం చేపట్టిన ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల స్వీకరణ పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుల ఆదేశాల మేరకు నిర్వహణ కమిటీ సభ్యుల పదవులకు నామినేషన్ల స్వీకరణ చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్ 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తు గది నంబర్ 233లో నామినేషన్లను స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో మొత్తం 12 నామినేషన్లు అందినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎం. రాజశేఖర్ వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 25న ఉదయం 10 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే, నామినేషన్ల ఉపసంహరణకు సెప్టెంబర్ 26న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# సిరిసిల్లకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్

- రూ.200 కోట్ల నిధుల మంజూరుపై మండేపల్లిలో విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు





**తంగళ్లపల్లి, సెప్టెంబర్ 24, ప్రజావాణి:** సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడంతో పాటు భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిగేల రాజు ఆధ్వర్యంలో మండేపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మునిగేల రాజు మాట్లాడుతూ నియోజకవర్గానికి ప్రతిష్టాత్మకమైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. పాఠశాల భవన నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మండేపల్లి సర్పంచ్ సాగర్, ప్రిన్సిపాల్ మామిళ్ల విఠల్, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అస సందీప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం అధ్యక్షుడు గుగ్గిళ్ల భరత్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ గడ్డం మధుకర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గొల్లగూడెంలో మహా అన్నదాన కార్యక్రమం

- గొల్లగూడెం విఘ్నేశ్వరుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో
- హాజరైన గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 24. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున స్థానిక గూడూరు మేజర్ గ్రామ పంచాయతీలోని గొల్లగూడెంలో ప్రతిష్ఠించిన కొలువుతీరిన గణనాథుడిని దర్శించుకొని, గణనాథుని సన్నిధిలో నిర్వహించిన పూజలను తిలకించి, వారి ఆశీస్సులు పొంది, గూడూరు మండల ప్రజలు వినాయకుని చల్లని దీవెనలతో, మరుసటి సంవత్సరం గణనాధుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకునే విధంగా ఆ శివపార్వతుల తనయుడు వినాయకుడు కాపాడాలని, మనసారా ఆ భగవంతుని వేడుకున్నారు. తదానంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్న గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, వార్డు మెంబర్ వాంకుడోత్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వినాయకుని ఉత్సవ కమిటీ సభ్యులు, గొల్లగూడెం ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్ కు దూరంగా.. ఇంటి ఫుడ్ కు దగ్గర

- మన అంగన్‌వాడీ- మన బాధ్యత







**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి)** తాడ్వాయి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పసరా సెక్టార్, పసరా-4 అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ ప్రేమలత హాజరై తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాల వరకు 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ఇస్తున్న పౌష్టికాహారం ప్రాముఖ్యతను తెలిపారు. శరీరానికి హాని కలిగించే జంక్ ఫుడ్ తినకూడదని, ఇంట్లో తయారు చేసిన ఆహారమే తీసుకోవాలని అన్నారు. పిల్లలకు స్నాక్స్, బిస్కెట్స్, చిప్స్, కూల్ డ్రింక్స్ లాంటివి ఇవ్వకూడదని, తల్లులు ఇంట్లోనే ఆరోగ్యకరమైన స్నాక్స్ తయారు చేసి ఇవ్వాలని కోరారు. పిల్లలను 3 సంవత్సరాల నుండి తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపించాలని, అక్కడ ఇస్తున్న ఒక్కపూట భోజనం, పాలు, గుడ్లు, కురుకురే, బాలామృతం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. సాామ్, మాామ్ పిల్లలకు బాలామృతం ప్లస్ తప్పకుండా తినిపించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాన్ని “మన అంగన్వాడి - మన బాధ్యత” గా భావించాలని, సరైన పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం తల్లులు తాము పాటిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ శారద, అంగన్వాడి టీచర్ పద్మరాణి, ఆయా రాజ్యం, ఆశా వర్కర్ శ్యామల, తల్లులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఏంఆర్ఓ అశోక్ ఆకస్మిక తనిఖీ

- పరిశుభ్రత, భోజనం, వసతులపై సంతృప్తి.. విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం









**కొండాపూర్, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** కొండాపూర్‌లోని తెలంగాణ ఎస్సీ బాలుర హాస్టల్‌ను కొండాపూర్ ఏంఆర్ఓ అశోక్ జీపీఓతో కలిసి తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వసతులు, విద్యార్థులకు అందుతున్న భోజనం, పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించగా అవి మంచి పరిశుభ్రతతో, సక్రమమైన నిర్వహణలో ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నివాస గదులను కూడా పరిశీలించి, వాటి పరిస్థితిని తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి ఆహారం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్‌లోని వాష్‌రూమ్‌లను పరిశీలించగా అవి కూడా పరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశంపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఏంఆర్ఓ అశోక్ సూచించారు. హాస్టల్‌లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి సూచించినట్లు సమాచారం. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు వారి విద్యాభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఈ తనిఖీ ద్వారా స్పష్టమైంది.

# బాపూజీ బాటలో చేనేతకు బలమైన బాట

- ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు ఘన ఏర్పాట్లు



**జమ్మికుంటసెప్టెంబర్ 24 (ప్రజావాణి)** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఈ నెల 27న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించనున్నట్లు వీణవంక మండలం వాల్బపూర్ గ్రామానికి చెందిన ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ పద్మశాలి సంఘాల నాయకులు తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు గూడూరు శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారుఈ వేడుకలకు కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ జాయింట్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు గాదె గుణసాగర్ వెల్లడించారుఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలు చేనేత రంగం అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అందించిన సేవలను స్మరించుకోనున్నారుచేనేత బలమే తెలంగాణ బలం చేనేత వృత్తిని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత” అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుణసాగర్.తెలిపారురాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి చేనేతపద్మశాలి సంఘాల ప్రతినిధులు చేనేత కార్మికులు బీసీ సంఘాల నాయకులు ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు చెప్పారుఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించేందుకు చేనేత బీసీ పద్మశాలి సంఘాల ప్రతినిధులు సామాజిక కార్యకర్తలుప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఫౌండేషన్ తరఫున గాదె గుణసాగర్ పిలుపునిచ్చారు

# ప్రభుత్వం పరిగి కొత్తచెరువును అభివృద్ధి చేయాలి

- కొత్తచెరువు విషయంలో పరిగి ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి,
- తెలంగాణ ఉద్యమకారులు,బిజెపి నేత ముకుంద నాగేశ్వర్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్24** :సుమారు 28 ఎకరాలకు పైగా ఫ్ టీఎల్ ఉన్న చెరువులో ఐదు,ఆరు గుంటల భూమిలో గజం లోతు మట్టిని తీసి భూమి ఎత్తులో చెక్ డ్యాం కట్టి,చెరువును పునరుద్ధరించామని ప్రకటించుకుని,ఆ తర్వాత వర్షాలు పడ్డప్పుడు ఆరు గుంటల గజం లోతు భూమిలో నీళ్లు నిండి చెక్ డాం పైనుంచి వస్తే అలుగు పారిందని పూజలు చేసి చెరువు పునరుద్ధరణ చెరువు అభవృద్ధి జరిగింది అంటే సరిపోతుందా? ప్రస్తుత ప్రభుత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ ఇలాగే జరుగుతున్నాయా?కొత్తచెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభవృద్ధి చేయాలి.చెరువులో బోటింగ్ చేసే విధంగా ఎల్లప్పుడూ నీళ్లు ఉండే విధంగా అభివృద్ధి చేయాలి.పరిగిలో రాబోవు సంవత్సరం నుండి వినాయక నిమజ్జన కార్యక్రమాలు పరిగి కొత్త చెరువులోనే జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేయాలి.కొత్తచెరువులో లే-అవుట్ కు అనుమతి ఇచ్చినటువంటి మాజీ సర్పంచ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.చెరువు ఫ్ టీఎల్ లో ప్లాట్లు కొని ఇల్లు కట్టుకోలేక అవసరానికి అమ్ముకోలేక ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు ద్వారా న్యాయం చేయాలి.కొత్తచెరువు అభివృద్ధి విషయంలో ప్రభుత్వం నీటిపారుదల,రెవెన్యూ మరియు సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి చెరువు అభివృద్ధికి కృషి చేయాలి.ం

# పల్లె దావఖానా వైద్య అధికారులకు ఏ ఎన్ ఎమ్ లకు టిబి వ్యాది పై శిక్షణ కార్యక్రమం

- టిబి రహిత గ్రామాలే లక్ష్యం డాక్టర్ హిమబిందుజిల్లా క్షయ నియంత్రణ అధికారి







**జమ్మికుంట సెప్టెంబర్ 24 (ప్రజావాణి)** స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం లో జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక మండల పల్లె దావఖానా వైద్య అధికారులకు ఏ ఎన్ ఎమ్ లకు టిబి వ్యాది పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు డా హిమబిందు హాజరు అయ్యి ప్రతి గ్రామంలో టిబి అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఎక్కువగా టిబి సోకే అవకాశం ఉన్న వారికి అవసరమైన పరీక్షలు చేసి టిబి సోకిన వారికి త్వరగా చికిత్స చేసి మన గ్రామాలన్నీ టిబి రహిత గ్రామాలుగా చేసుకొని ప్రభుత్వం చేత గోల్డ్, సిల్వర్ అవార్డులు పొందటానికి వీలైనన్ని ఎక్కువ గ్రామాలు కృషి చేయాలని కోరారుఈ కార్యక్రమంలో డా హిమబిందు తో పాటు డా ప్రభుదాస్ డిప్యూటీ డి ఎమ్ ఎహ్ ఓఇంపాక్ట్ఇండియా ఎన్ జి ఓ నుండి జిల్లా కో ఆర్డినేటర్ ప్రభాకర్ మండల కో ఆర్డినేటర్లు గీతాంజలి తిరుపతి జమ్మికుంట క్లస్టర్ టిబి సూపర్ వైసర్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు

# బలరామ భగవాన్ జయంతి సందర్భంగా రైతు దినోత్సవం



**పెద్దారెడ్డిపేట, సెప్టెంబర్ 24: మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** బలరామ భగవాన్ జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని భారతీయ కిసాన్ సంఘ్ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందేశం టైమ్స్ అందోల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కే. మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో, జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షులు వి. యాదగిరి రెడ్డి, గ్రామ భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షులు పి. శేఖర్ నేతృత్వంలో జెండాను ఎగురవేసి రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వి. యాదగిరి రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడి ఖర్చులు రెట్టింపైన నేపథ్యంలో రైతులకు లాభసాటి ధరలు కల్పించాలని, అన్ని పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చెరకు టన్నుకు రూ.5,000 ధర ప్రకటించాలని, గణపతి షుగర్స్ కూడా ఈ ధరను ప్రకటించాలని కోరారు. వ్యవసాయానికి రాత్రి 12 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 18 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బ్యాంకుల విలీనం కారణంగా ఐఎఫ్ఎస్సి కోడ్ మారడంతో ప్రభుత్వం మంజూరు చేసిన రైతు రుణమాఫీ నిధులు కొంతమంది రైతుల ఖాతాల్లో జమ కాక తిరిగి ప్రభుత్వానికి వెళ్లాయని తెలిపారు. ఆ రుణమాఫీ నిధులను తిరిగి రైతుల ఖాతాల్లో జమ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, గ్రామ ప్రతినిధులు పి. ఆంజనేయులు, యాదయ్య, ఎల్లాగౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిళ్లగూడెంలో డ్రైనేజీ నిర్మాణానికై నాయ్ అధికారులకు వినతి పత్రం అందజేత.......

- జాతీయ రహదారి 365 బిబి పూర్తయి సంవత్సరాలు గడుస్తున్న రహదారి వెంబడి డ్రైనేజీ నిర్మించని అధికారులు
- రహదారి వెంట డ్రైనేజీ నిర్మించిని కారణంగా ఏమాత్రం వర్షం వచ్చిన జలమయమైతున్న పలు గృహాలు





**ప్రజావాణి మోతే సెప్టెంబర్ 24:** మోతే మండలం మామిల్లగూడెం గ్రామంలో జాతీయ రహదారి 365బిబి పూర్తి అయి సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణ సంస్థ వారు ఇంతవరకు గ్రామంలో డ్రైనేజీ నిర్మించలేదు దీని కారణంగా ఏమాత్రం వర్షం వచ్చినా గ్రామంలో రెండు కిలోమీటర్ల మేర పలు నివాసాలు జలమయం అవుతున్నాయి ఈ విషయమై జాతీయ రహదారి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని మాతో సమస్య పరిష్కారం కావట్లేదని గ్రామ కార్యదర్శికి మరియు గ్రామ సర్పంచి కి విన్నపించుకోగా వారు తక్షణమే స్పందించి స్వయానా గ్రామ ప్రజల సమక్షంలో నా అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పలు సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల గ్రామంలోని ప్రజలు గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజీ నిర్మించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కవిత, సర్పంచ్ నాగమణి వీరస్వామి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నవీలే శ్రీను, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, వీరేందర్, హేమసాయి,శ్రీను జాతీయ రహదారి అధికారులకు వినతి పత్రం అందజేశారు.

## చిలిపిచెడ్ మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం.. శాలువాలు, ప్రశంసా పత్రాలతో సత్కారం



**చిలిపిచెడ్, సెప్టెంబర్ 24 ప్రజావాణి** మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి పి. విఠల్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డు గ్రహీతలకు పురస్కారాలను అందజేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు విష్ణువర్ధన్, సుభాష్, యాదగౌడ, శర్వాన్, మహేష్, అజయ్, శ్రీనివాస్, హిందూరాణి, ఉషారాణి, ఉషాశ్రీ, భవాని, సుజాత, అశ్విని, నవీన్, మదర్, అంజలి తదితర ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వీరితో పాటు మండలంలోని ఇతర ఉత్తమ ఉపాధ్యాయులను కూడా వారి విద్యా సేవలను గుర్తిస్తూ సన్మానించారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ రమేష్, ధనమూర్తి, కృష్ణ, నాగరాజు, తారాసింగ్ తదితరులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమానికి సహకారం అందించిన లింగ గౌడ్‌ను కూడా మండల విద్యాశాఖ తరఫున సన్మానించారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్ల దరఖాస్తులపై అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష



**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రెండు విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం, చేయూత పెన్షన్ల దరఖాస్తుల పరిశీలనపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, డీఆర్డీఓ, హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓలు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు.ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా 6,339 ఇండ్లకు ముగ్గు పోశామని, 5,294ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 4, 756ఇండ్లు గోడల లెవెల్ లో, 4,467స్లాబ్ లెవెల్ లో, 3,832 ఇండ్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ముగ్గు పోసిన వారికి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో 289 ఇందిరమ్మ ఇండ్లు గుడిసెల్లో ఉన్న వారికి మంజూరు అయ్యాయని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కింద మంజూరు అయిన ఇండ్ల పై ఆరా తీసి.. వాటి పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.

ప్రతి ఎంపీడీఓ ఇండ్ల పురోగతిని పరిశీలించాలని సూచించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. చేయూత పెన్షన్ల దరఖాస్తుల పరిశీలనపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేయూత పెన్షన్ ప్రయోజనం అందేలా పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్, ఎంపీడీఓలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ సత్యనారాయణ గౌడ్, ఈరవత్రి రాజశేఖర్





**ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 24(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని పెర్కిట్ ప్రాంతం కుక్కల గుట్ట (భైరవ గుట్ట) నందీశ్వర కాలనీలో నందీశ్వర గణేష్ మండలి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీఐ సత్యనారాయణ గౌడ్, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్, ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ గౌడ్, ఈరవత్రి రాజశేఖర్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఐ సత్యనారాయణ గౌడ్‌ను నందీశ్వర కాలనీ అధ్యక్షుడు రాము గౌడ్, కాలనీవాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఈరవత్రి రాజశేఖర్‌ను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు టైలర్ వినోద్, పిప్రి భీమయ్య, దినేష్, గట్టడి పవన్ తదితరులతో పాటు నందీశ్వర కాలనీ అధ్యక్షుడు రాము గౌడ్, కాలనీవాసులు పింజ సుదర్శన్, స్వామి, గంగనారాయణ, లచ్చయ్య, శ్రావణ్, గోపి, విష్ణు ప్రకాష్, నయన్, నరసింహ, రుద్రాన్ష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగా సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్.



**రాయపోల్ సెప్టెంబర్ 24.) ప్రజావాణి)** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ప్రభుత్వ బడుల బలోపేతం లక్ష్యంగా సెప్టెంబర్ 25 న నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేట జిల్లా రాయపోల్ లోఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయాలి, ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలి, రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 18 శాతం నిధులు కేటాయించాలి. వంటి ప్రధానమైన సమస్యలతో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత, ప్రైవేట్ విద్యా సంస్థల ప్రభావం తదితర అంశాలపై చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మాజీ విద్యా కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి చేపడుతున్న తెలంగాణ విద్యా బస్సుయాత్ర గురువారం జగదేవ్ పూర్ మండలం తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో బడి నిద్ర నిర్వహించి శు క్రవారం గజ్వేల్ పట్టణంలో టిపిటిఎఫ్ భవన్ లో ఉదయం 10:00 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, రిటైర్డ్ ఐఏఎస్ చంపాలాల్, ప్రొఫెసర్ పద్మజా,రుబీనా, సృజన్ యాదవ్, ఢిల్లీ జేఎన్టీయూ నిఖిల్, విజయ, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాబట్టి ప్రభుత్వ విద్యను కాపాడేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అండర్ బ్రిడ్జిల్లో మోకాలు లోతు నీరు.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం




**రాయికల్, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** రాయికల్ మండలంలో రాజనగర్–లంబాడీ తండా, ఆలూరు–రాజనగర్ మధ్య ఉన్న రెండు అండర్ బ్రిడ్జిలు ప్రయాణికుల పాలిట మృత్యు గుహలుగా మారాయి. పెద్ద చెరువు పొంగి అలుగు పారడంతో వరద నీరు, రోడ్డును ఆనుకుని ఉన్న పొలాల నీరు కలిసి ప్రధాన రహదారిపైకి ఉప్పొంగింది. దీంతో రాజనగర్ అండర్ బ్రిడ్జి వద్ద మోకాలు లోతు నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడగా, ఆలూరు వద్ద అండర్ బ్రిడ్జిలోకి కాలువ నీరు చేరి వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తోంది. జగిత్యాల–దావన్ పల్లి మధ్య రోజూ నాలుగు సార్లు తిరిగే ఆర్టీసీ బస్సుతో పాటు వందలాది మంది రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తున్నారు. నీరు నిలవడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, పాఠశాల వాహనాలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని నీటిని దాటాల్సిన దుస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షానికే ఇదే పరిస్థితి తలెత్తడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏళ్లుగా అండర్ బ్రిడ్జిలను తొలగించి హై లెవల్ వంతెనలు నిర్మించాలని గ్రామస్తులు మొత్తుకుంటున్నా రోడ్లు భవనాల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మతుల పేరుతో నిధులు వృథా చేస్తూ శాశ్వత పరిష్కారం చూపడం లేదని రాజనగర్, ఆలూరు, లంబాడీ తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు ప్రాణాలకు తెగించి ప్రయాణం చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమని, ఏదైనా పెను ప్రమాదం జరిగితే బాధ్యత వహించేది ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని రెండు అండర్ బ్రిడ్జిల స్థానంలో హై లెవల్ వంతెనలను నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

## సెయింట్ డాన్ బాస్కో పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**జోగిపేట, సెప్టెంబర్ 24: మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జోగిపేటలోని సెయింట్ డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఉచిత దంత వైద్య శిబిరం, నోటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ జి. స్నేహిక, డాక్టర్ ఎ. ప్రేరిత మరియు వారి వైద్య బృందం పాల్గొని విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు నోటి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సరైన పద్ధతిలో పళ్లు తోముకునే విధానంపై ప్రదర్శన, ఆహారపు అలవాట్లపై సలహాలు, నోటి పరిశుభ్రతపై సూచనలు అందించారు. అలాగే ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు రెవ. ఫాదర్ ఎన్. సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే దంత సంరక్షణపై అవగాహన కల్పించడం ద్వారా పిల్లలు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకుంటారని అన్నారు.ఉచిత దంత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో ఆరోగ్య అవగాహన కల్పించిన డాక్టర్ జి. స్నేహిక, డాక్టర్ ఎ. ప్రేరిత మరియు వారి వైద్య బృందానికి పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.





విద్యార్థుల ఆరోగ్యం,సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం లో పాఠశాల యాజమాన్యం తన నిబద్ధతను చాటుకుంది.

## గజానాన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గణపతి లడ్డుని దక్కించుకున్న గంగాధగారి మణికంఠ



**కూకట్పల్లి:24 సెప్టెంబర్ 2026 (ప్రజావాణి) దినపత్రిక** నేరెడ్మెట్ కాకతీయ నగర్ లో శ్రీ గజానాన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారు నెలకొల్పిన గణపతి మండపం వద్ద వినాయక చవితి వేడుకల సందర్భంగా మత సామరస్యాన్ని చాటుతు గణేష్ ఉత్సవాల్లో, స్వామివారికి సమర్పించిన పవిత్రమైన లడ్డూ వేలం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ వేలంలో స్దనిక కాలనీకి చెందిన యువకుడు గంగాధరి మణికంఠ పాల్గొని, రూ. 28000 (ఇరువై ఎనమిది వేల రూపాయలు) ధరకు ఆ లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం మణికంఠ మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని యొక్క ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఈ గజానాన యొక్క కమిటీ లడ్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు

## చిన్ననాగారంలో ఘనంగా గణపతి నిమజ్జనం..

- వర్షంలోనూ ఆడి పాడిన భక్తజనం..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండలం లో గణపతి నిమజ్జనాలు భక్తుల భజనలు నృత్యాల మధ్య కొనసాగాయి.వర్షంలోనూ తడుస్తూ స్వామివారి సేవలో తరించిపోయారు.చిన్ననాగారంలో వినాయక చవితి నుంచి భక్తులచే విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వరులను సర్వాంగ సుందరంగా అలంకరించిన రథాలపై ఆసీనులను చేసి అత్యంత భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించి పోయిరా గనపయ్య మళ్లీ త్వరగా రావయ్యా అంటూ ఆయా చెరువులలో ని గంగమ్మ ఒడికి గణపయ్యను చేర్చారు.

గడివాడ గణపతి..

మండలంలోని చిన్ననాగారం గ్రామంలో గడివాడ యూత్ ఆధ్వర్యంలో భక్తులతో పూజలు అందుకున్న విగ్నేశ్వర స్వామిని గంగమ్మ ఒడికి చేర్చడానికి ఘనంగా నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఆడి పాడారు.భజనలు సంకీర్తనలు నృత్య ప్రదర్శనలు గ్రామస్తుల్లో ఆధ్యాత్మికతను పెంపొందించాయి.భక్తులు స్వామి వారిని దర్శించుకుని అనుగ్రహం పొందారు.

అంబేద్కర్ యూత్ లంబోదరుడు..

చిన్ననాగారంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమిటీ వద్ద ఏర్పాటుచేసిన లంబోదరుని నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి భక్తి గీతాలను ఆలపిస్తూ పాడుతూ పాడుతూ నృత్య ప్రదర్శనలు చేశారు. సర్పంచి సుజాత యాకయ్య తో పాటు,అంబేద్కర్ యూత్ ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

కొత్త వాడ వినాయకుడు..

భక్తులచే నిత్య పూజలు అందుకున్న చిన్ననాగారంలోని కొత్త వాడ వినాయకుని నిమజ్జన శోభాయాత్ర పురస్కరించుకొని అందంగా అలంకరించిన వాహనంపై స్వామివారిని పాటలు భజనలు సంకీర్తనలతో గంగమ్మ ఒడికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భగవత్ భక్తులు స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకొని పారవశ్యం పొందుతూ పులకించిపోయారు. కొత్తవాడ యువకులు భక్తులు పాల్గొన్నారు.

# రెవెన్యూ - అటవీ భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అటవీ శాఖ అధికారి బి.లావణ్య లతో కలిసి మహబూబాబాద్ నియోజకవర్గం భూ సమస్యల పరిష్కారంపై సమావేశం
- మహబూబాబాద్ శాసన సభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 24. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెవెన్యూ అటవీ భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమన్వయం తో కలిసి పనిచేయాలని, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అటవీ శాఖ అధికారి బి. లావణ్యలతో కలిసి మహబూబాబాద్ నియోజకవర్గ భూ సమస్యలను పరిష్కారించాలని సమావేశంలో అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని గూడూరు, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, మహబూబాబాద్, లలో ఉన్న భూ సమస్యలను పరిశీలించి తమ పరిధిలో ఉంటే తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రతి మాసం సమన్వయ సమావేశం నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గూడూరు మండలం లోని గుండెంగా భూ సమస్య, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా సమస్య పరిష్కారం. నెల్లికుదురు మండలం జాంగ్ సిపాయి భూముల సమస్య, కేసముద్రం మండలం ఆలేరు, నరసింహుల గూడెం , ఇనుగుర్తి లలో గుర్తించబడిన సమస్యలను పరిష్కరించాలని, మహబూబాబాద్ మండలంలో ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన భూములను పరిరక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, డిఆర్ఓ నాగలక్ష్మి, మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు రాజేశ్వరి, గణేష్, మహబూబాబాద్, కేసముద్రం, గూడూరు, ఇనుగుర్తి, నెల్లికుదురు, తహసీల్దారులు రాజేశ్వర్, గుండు వివేక్, నిమ్మతోట నాగ భవాని, రాజు, నలిని, కలెక్టరేట్ సూపర్డెంట్ మదన గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో రూ.31,500కు గణేష్ లడ్డూ వేలం



**దండేపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** కొండాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేష్ లడ్డూ వేలం పాటను భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ వేలంలో కొండాపూర్ గ్రామానికి చెందిన పోలిశెట్టి పూర్ణచందర్ దంపతులు రూ.31,500కు లడ్డూను దక్కించుకున్నారు.లడ్డూ వేలం సందర్భంగా భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. అనంతరం కొండాపూర్ సర్పంచ్ ఇప్ప రవళి సురేందర్ చేతుల మీదుగా పోలిశెట్టి పూర్ణచందర్ దంపతులు లడ్డూను స్వీకరించారు.

# కాళేశ్వరం ఆలయ పునర్నిర్మాణ పనులపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

- మంత్రి శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని నియోజక వర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 24, ప్రజావాణి** :కాళేశ్వరం ఈవో కార్యాలయంలో మంగళవారం కాళేశ్వరం శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులపై నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబును కొత్త శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరవేన లింగయ్య, పుట్టపాక ఉపసర్పంచ్ ఎడ్ల శ్రావణ్, నాయకులు సవాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట నియోజకవర్గం లో తుఫాను ఉధృతి

- నిండిన చెరువులు.. నిరాశ్రయులైన నిరుపేదలు.
- ఈదురుగాలులకు నేలకొరిగిన వృక్షాలు, కూలిన పూరిగుడిసెలు.
- పెరగనున్న భూగర్భ జలాలు..
- పత్తి, వరి రైతుల్లో చిగురించిన ఆశలు.
- ఇల్లు కోల్పోయిన వారినీ తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని నిరాశ్రయుల ఆక్రందన.
- ములకలపల్లి దగ్గర బ్రిడ్జి కూలి ప్రజా రవాణాకు అంతరాయం.






**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్,సెప్టెంబరు 24:**అశ్వారావుపేట నియోజకవర్గం లో ఇటీవల విరుచుకుపడిన తుఫాను వర్షాలు, ఈదురుగాలులు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. నియోజకవర్గం లోని గ్రామాల్లో,పలు కాలనీల్లోకి భారీగా వర్షపు నీరు చేరి జలాశయాలను తలపించగా, ఈదురుగాలుల దాటికి రావి, వేప తదితర పెద్దపెద్ద చెట్లు నేలకొరిగాయి. రహదారులపై చెట్లు పడిపోవడంతో పలు గ్రామాల మధ్య రవాణా, విద్యుత్ సరఫరాకు తీవ్ర విఘాతం కలిగింది. గాలుల తీవ్రతకు అశ్వారావుపేట మండలం లోని పేరాయిగూడెం లో నిరుపేదల తాటాకు ఇళ్ళు పూర్తిగా కూలిపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దమ్మపేట మండలం లో గుర్వాయిగూడెం లో జీడిమామిడి, పామాఆయిల్ చెట్లు వెర్ల తో సహ పడిపోయాయి.వరి, పత్తి పంటలకు ఊరట ఒకవైపు తుఫాను కొందరినీ కొంపముంచినప్పటికీ, మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపిందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. నియోజకవర్గం లోని అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలల లోని చెరువులు, కొందలు, కుంటలు నిండు కుండలా మారడంతో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి . చెలల్లో ఉన్న పత్తి, వరి పంటలకు ఈ నీరు ఎంతో ప్రాణవాయువులా పనిచేస్తుందని, ఈసారి మంచి దిగుబడి వస్తుందనే ఆశాభావంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డున పడ్డ నిరుపేదలు -- ప్రభుత్వ సాయం కోసం వేడుకోలు:వర్షాల ధాటికి పూరి గుడిసెలు కూలిపోయి నిరాశ్రయులైన బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఉన్న ఒక్క ఆసరా పోవడంతో పిల్లపాపలతో వీధిన పడ్డామని, తలదాచుకోవడానికి నీడ లేక అల్లాడుతున్నామని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి ఆదుకోవాలని , స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పోషకాహారంపై తల్లులు అవగాహన కలిగి ఉండాలి



**రాయికల్, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** పోషకాహార లోపం లేని సమాజం కోసం ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాలని రాయికల్ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ కున్నారపు మానస-భూమేశ్వర్ పిలుపునిచ్చారు. రాయికల్ మున్సిపల్ పరిధిలో గురువారం పోషణ మాసం వేడుకలను ఆమె అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ.. నేటి రోజుల్లో మార్కెట్ లో కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, అందుకే ప్రతి కుటుంబం తమ ఇంటి పెరటిలోనే ఆకుకూరలు, కూరగాయలు పండించుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, పప్పు దినుసులలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, ముఖ్యంగా రక్తహీనతను నివారించే ఐరన్ మునగాకు, తోటకూర, గోంగూర వంటి ఆకుకూరలలో సమృద్ధిగా లభిస్తుందని వివరించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పించాలని తల్లులకు సూచించారు.పోషణ మాసం షెడ్యూల్ లో భాగంగా ప్రీ స్కూల్ పిల్లల తల్లులకు పోషకాహారం, పరిశుభ్రత, బాలింతల సంరక్షణ అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, రమాదేవి, పద్మ, ఉమాదేవి, రాజేశ్వరి, ఆయాలు సుభద్ర, కమల, గర్భిణులు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో వివాదాలకు సత్వర పరిష్కారం

- సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి ఇదో అద్భుత అవకాశం
- కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.. ఉచితంగా న్యాయ సేవలు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 24** సివిల్, క్రిమినల్ కేసుల్లో ఇరువర్గాల మధ్య ఉన్న వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వం ఒక అద్భుతమైన అవకాశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుంచాల సునీత అన్నారు. కోర్టుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోకుండా మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన సమస్యలకు పరిష్కారం పొందవచ్చని తెలిపారు.
గురువారం పెద్దపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సివిల్ లేదా క్రిమినల్ కేసు ఏదైనా, చట్టపరమైన పరిధిలో ఇరువర్గాలు రాజీకి సిద్ధంగా ఉంటే మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

పెద్దల సమక్షంలో సమస్యల పరిష్కారమే మధ్యవర్తిత్వం

గతంలో గ్రామాల్లో పెద్దల సమక్షంలో ఇరువర్గాలు కూర్చొని తమ సమస్యలను చర్చించుకుని సామరస్యంగా పరిష్కరించుకునే సంప్రదాయం ఉండేదని, అదే స్ఫూర్తితో ఆధునిక న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వ విధానం పనిచేస్తోందని న్యాయమూర్తి తెలిపారు. వివాదంలో ఉన్న ఇరువర్గాల అభిప్రాయాలను, వారి సమస్యల స్వభావాన్ని క్షుణ్ణంగా తెలుసుకుని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనేలా మధ్యవర్తులు కృషి చేస్తారని పేర్కొన్నారు.

యాక్సిడెంట్ కేసులకు త్వరిత పరిష్కారం

ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసుల్లో ఇన్సూరెన్స్ వంటి అంశాలు లేని సందర్భాల్లో సంబంధిత వాహన యజమానులతో చర్చించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా సెటిల్‌మెంట్ చేసేందుకు మధ్యవర్తిత్వ విధానం ఉపయోగపడుతుందని కుంచాల సునీత తెలిపారు. ఇరువర్గాల అంగీకారంతో సమస్యలను పరిష్కరించడం ద్వారా కేసుల పెండింగ్‌ను తగ్గించడంతో పాటు బాధితులకు సత్వర ఉపశమనం లభిస్తుందని వివరించారు.

20 మంది శిక్షణ పొందిన అడ్వకేట్లు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక శిక్షణ పొందిన 20 మంది అడ్వకేట్లు మధ్యవర్తులుగా అందుబాటులో ఉన్నారని వెల్లడించారు. మధ్యవర్తిత్వ ప్రక్రియ ద్వారా కేసులను పరిష్కరించుకునే వారికి ఎలాంటి అదనపు ఆర్థిక భారం ఉండదని స్పష్టం చేశారు.
కేసుల పరిష్కారం కోసం ప్రజలు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి సమయం, డబ్బు వృథా చేసుకోకుండా, అర్హత ఉన్న సందర్భాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న మధ్యవర్తిత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వంగర భవాని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్,కోర్టు సూపరింటెండెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా కొంగల నవీన్



**మంచిర్యాల:** మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా కొంగల నవీన్ నియమితులయ్యారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆశీస్సులతో, ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కల్వంపల్లి సత్యనారాయణ కొంగల నవీన్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ సెల్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# నెల్లికుదురులో వర్షానికి కూలిన ఇల్లు..



**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో బుధవారం నుంచి కురిసిన వర్షానికి గురువారం తెల్లవారుజామున ఇల్లు కూలింది. వివరాల్లోకి వెళితే నెల్లికుదురుకు చెందిన నిరుపేద గూడూరు ఆండాళ్లమ్మ కు చెందిన పాత పెంకుటిల్లు చెందిన గోడలు పై కప్పు వర్షానికి కూలిపోయాయి. ఆండాళ్ళమ్మ దంపతులు ఆ సమయంలో కూలిన చోటుకు దూరంగా ఉండటంతో ప్రమాదం తప్పింది.ఈ సందర్భంగా బాధిత ఆండాలమ్మ మాట్లాడుతూ తమది నిరుపేద కుటుంబమని నివసించడానికి ఉన్న గూడు కూలుతోందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రశాంత వాతావరణంలో గణేశుని నిమజ్జనం

- మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో ప్రత్యేక ఏర్పాట్లు..
- నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్







**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 24, ప్రజావాణి:** పట్టణంలోని గోదావరి నదిలో బుధవారం గణనాథుల నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగింది. వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు. నిమజ్జన ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు.గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా క్రేన్‌ను ఏర్పాటు చేసినట్లు చైర్మన్ పేర్కొన్నారు. వర్షం కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు, అవసరమైన చోట తక్షణమే సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. నిమజ్జనానికి వచ్చిన భక్తుల కోసం వైద్య సహాయం, తాగునీరు, వీధి దీపాలు తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిమజ్జన ప్రాంతంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమష్టిగా పనిచేయడంతో వర్షంలోనూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందన్నారు.గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా క్రేన్‌ను ఏర్పాటు చేసినట్లు చైర్మన్ పేర్కొన్నారు. వర్షం కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు, అవసరమైన చోట తక్షణమే సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. నిమజ్జనానికి వచ్చిన భక్తుల కోసం వైద్య సహాయం, తాగునీరు, వీధి దీపాలు తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.
రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిమజ్జన ప్రాంతంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమష్టిగా పనిచేయడంతో వర్షంలోనూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందన్నారు.
గురువారం కూడా గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా భక్తులు, ప్రజలు సహకరించాలని చైర్మన్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఆర్డీఓ కసబోయిన సురేష్, తహసీల్దార్ మహమ్మద్ ఆరీఫొద్దీన్, సీఐ బి. స్వామి, ఎస్ఐ ఎన్. సందీప్ కుమార్, గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గుండా రాజు, పలువురు నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భజనలు నృత్యాలతో వినాయక నిమజ్జనం





**ప్రజావాణి,ఇనుగుర్తి:**మండలంలోని చిన్న ముప్పారం లో వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో యాదవ సెంటర్ వద్ద గ్రామస్తులచే విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వర స్వామి నిమజ్జన శోభాయాత్ర అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు. గ్రామంలోని భగవత్ భక్తులైనటువంటి మహిళలు పురుషులు, భజనలు సంకీర్తనలు,భక్తి పాటలతో ఆధ్యాత్మిక భావాన్ని ఉట్టిపడేలా చేశారు. దీంతో గ్రామస్తులు విఘ్నేశ్వరుని నామస్మరణ చేస్తూ గణపతి పప్పా మోరియా అంటూ హోరెత్తించారు.అనంతరం స్వామివారిని చెరువు నీటి వద్దకు తీసుకువెళ్లి బై బై గణపయ్య అంటూ గంగమ్మ వడికి చేర్చారు. కార్యక్రమంలో వరసిద్ధి వినాయక యూత్ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీట్ పీజీలో సత్తా చాటిన గాలిపల్లి బిడ్డ

- జాతీయ స్థాయిలో 11 వేల ర్యాంక్ సాధించిన డాక్టర్
- కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి




**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 24:ప్రజావాణి** గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఓ యువ వైద్యురాలు నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో సత్తా చాటి గాలిపల్లి గ్రామానికి, ఇల్లంతకుంట మండలానికి గర్వకారణంగా నిలిచారు. ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామానికి చెందిన పీసు ఎల్లారెడ్డి--సుజాత దంపతుల రెండవ కుమార్తె శిరీష రెడ్డి నీట్ పీజీలో 11 వేల ర్యాంక్ సాధించి ప్రతిభను చాటారు.చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకున్న ఆమె వైద్య విద్యను లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగారు. ప్రతిష్టాత్మకమైన కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ విద్యను పూర్తి చేసి, అనంతరం పీజీ వైద్య విద్యలో ప్రవేశం కోసం నిర్వహించిన నీట్ పీజీ పరీక్షకు హాజరయ్యారు. కఠోర శ్రమ, పట్టుదలతో చదివి జాతీయ స్థాయిలో 11 వేల ర్యాంక్‌ను సాధించారు.వైద్య విద్యలో మరో కీలకమైన అడుగు వేయడానికి సిద్ధమైన ఆమె విజయంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గాలిపల్లి గ్రామానికి చెందిన యువతి వైద్య రంగంలో ఉన్నత స్థాయికి ఎదుగుతూ నీట్ పీజీలో మంచి ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

# ఆర్మూర్‌లో అందుబాటులోకి గుండె వైద్య సేవలు

- ఎంజె ఆస్పత్రిలో ప్రతి నెల రెండో, నాలుగో గురువారం ప్రత్యేక వైద్య సేవలు



**ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 24(మన సమగ్ర ప్రజావాణి):** గుండె జబ్బులు రాకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ వైద్యులు ఎంఎస్ ఆదిత్య సూచించారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని ఎంజె ఆస్పత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎస్ ఆదిత్య మాట్లాడుతూ, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రతి నెల రెండో, నాలుగో గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆర్మూర్‌లోని ఎంజె ఆస్పత్రిలో అందుబాటులో ఉంటామని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, గుండెపోటు, అధిక రక్తపోటు, గుండె దడ, ఆయాసం తదితర గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు తమను సంప్రదించి వైద్య సలహాలు పొందాలని సూచించారు. గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటంతో పాటు, సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్లు సాయినాథ్ రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

# అరిగే పోశెట్టి పంతులకు ఘనంగా సన్మానం

- స్వయంభు గణేష్ భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో అరిగే పోశెట్టి పంతులుకు సన్మానం



**నస్రుల్లాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజావాణి )** నసరుల్లాబాద్ మండల కేంద్రాల చెందిన, అరికే పోశెట్టి ఘనంగా సన్మాన కార్యక్రమం చేశారు. 1983 నుండి,కళాకారుడీగా, భజన మండలి సభ్యుడీగా అరిగె పోశెట్టి పంతులు, కార్యక్రమాలు పాల్గొంటున్నారు, వినాయక చవితి సందర్భంగా, నిర్మల్ జిల్లా, బైంసా మండలం కోతులుగావ్,, గ్రామంలో,, స్వయంభు వినాయకుడు అక్కడ వెలిసిన ఆ యొక్క గ్రామంలో, అక్కడి గ్రామస్తులకు భజన, నాటకం నేర్పించి కళాకారులుగా వాళ్లకు, తీర్చి దిద్దిన, సందర్భంగా, ఆ యొక్క గ్రామ ప్రజలు భజనమండలి సభ్యులు, కళాకారుడు భజన మండలి సభ్యుడు అరిగే పోశెట్టి ముదిరాజ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించి, ఘనంగా సన్మానం నిర్వహించి నగదు కనుక అందించారు, ఈ సందర్భంగా అరిగే, పోశెట్టి పంతులు, మాట్లాడుతూ,నేను వారికి నేర్పిన ఒక కల కళాకారు లుగా, భజన నేర్పించిన సందర్భంగా వారు నాకు ఈ సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు, ఈ ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో, కోతులు గావ్, భజన మండలి సభ్యులు కళాకారులు, రాములు, సట్ల లక్ష్మణ్, పోగుల పోతన్న, కోనేరు,పీరాజీ,,నవీన్,ముత్యం, కోనేరు బీరప్ప ,గ్రామ ప్రజలు, భజనమండలి, సభ్యులు, కళాకారులు గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు, పాల్గొన్నారు

# జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎత్తొండ క్యాంప్ యువతి ఎంపిక.

- తెలంగాణ జట్టు తరఫున సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు తబస్సుం.
- బాల్ బ్యాడ్మింటన్ నేషనల్స్ కి ఎంపికైన తబస్సుంకు సర్పంచ్ గైని వీరమణి అర్జున్, గ్రామ పెద్దల శుభాకాంక్షలు.



**కోటగిరి/ప్రజావాణి:** -సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలంలోని ఎత్తొండ క్యాంప్ గ్రామానికి చెందిన తబస్సుం ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 20 నుండి 22 వరకు హైదరాబాదులోని బాలానగర్ హెచ్ఏఎల్ బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర జట్టుకు సన్నద్ధ శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు.ఈ నెల 24 నుండి 30 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి (శ్రీకాళహస్తి) వేదికగా జరుగుతున్న 72వ సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు తెలంగాణ జట్టు తరఫున తబస్సుం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మహిళా విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తబస్సుంను నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షులు గడ్డం శ్రావణ్ రెడ్డి, చైర్మన్ ప్రీమియర్ దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్యామ్,వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మల విద్యాసాగర్ రెడ్డి, కోశాధికారి రాజేశ్వర్,ఉపాధ్యక్షులు రాజ్ కుమార్,కాశిరెడ్డి,సునీత,రాజేష్,కార్యనిర్వహణ కార్యదర్శులు నాగేష్,నరేందర్, కామారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎల్.నర్సింగరావు, కృష్ణమూర్తి, సంఘ కార్యవర్గ సభ్యులు సురేష్,మధురి, భాగ్యశ్రీ,ఆనంద్,కార్తీక్,ఎత్తొండ క్యాంప్ సర్పంచ్ గైని వీరమణి అర్జున్,గ్రామ పెద్దలు,క్రీడాకారులు అభినందించారు.

# పదో తరగతి జిల్లా టాపర్ అమూల్యారెడ్డికి రూ.2 లక్షల నగదు పురస్కారం

- శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల నగదు బహుమతి
- నగదు పురస్కారాన్ని అందించి సన్మానించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా






**నంగునూరు, సెప్టెంబర్ 24**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించినప్పుడు వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపవచ్చని నిరూపించేలా సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. పదో తరగతి పరీక్షల్లో 587 మార్కులు సాధించి సిద్దిపేట జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అమూల్యారెడ్డిని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అమూల్యా రెడ్డికి రూ.2,00,000 (రెండు లక్షల రూపాయల) నగదు బహుమతి అందజేశారు. విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ బహుమతిని అందించడం విశేషంగా నిలిచింది. అమూల్యారెడ్డి పదో తరగతి పరీక్షల్లో 587 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించడం నర్మేట పాఠశాలకే కాకుండా సిద్దిపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

**అమూల్యా రెడ్డి ప్రతిభకు గవర్నర్ అభినందనలు**

సన్మాన కార్యక్రమంలో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా విద్యార్థిని అమూల్యా రెడ్డిని అభినందించారు. ఆమె సాధించిన ఫలితం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో చదివితే ఉన్నత విజయాలను సాధించవచ్చని సూచించారు.
అమూల్యా రెడ్డి సాధించిన ఈ విజయానికి ఆమె తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అమూల్యా రెడ్డి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అభినందించారు.

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు**

ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థి విజయంలో పాఠశాల ఎంతో కీలకమని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గుర్తుచేశారు. అమూల్యారెడ్డి సాధించిన 587 మార్కులు ఆమె వ్యక్తిగత ప్రతిభతో పాటు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల నిరంతర బోధన, పాఠశాల యాజమాన్య సహకారానికి ప్రతిబింబంగా నిలిచాయని పలువురు పేర్కొన్నారు.నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అమూల్యా రెడ్డి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించడం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య, సమర్థవంతమైన బోధన, విద్యార్థుల కృషితో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ఈ విజయం చాటిచెప్పింది.

**ప్రతిభకు ప్రోత్సాహం అవసరం**

విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు, సన్మానాలు అందించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు భవిష్యత్‌లో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణ లభిస్తుందని స్పష్టం చేశారు.. అమూల్యారెడ్డికి అందించిన రూ.2 లక్షల నగదు బహుమతి ఆమె భవిష్యత్ విద్యాభ్యాసానికి ఉపయోగపడటంతో పాటు, ఇతర విద్యార్థులకు కూడా ఒక ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.

**జిల్లా విద్యార్థులకు స్ఫూర్తిదాయక విజయం**

పదో తరగతి వంటి కీలక దశలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన అమూల్యారెడ్డి భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసించి మరిన్ని విజయాలు సాధించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అమూల్యారెడ్డి తల్లిదండ్రులను, జడ్పీహెచ్ఎస్ నర్మేట ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని సాధించిన ఘనత పట్ల నర్మేట గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రతిభకు ప్రోత్సాహం తోడైతే విజయానికి హద్దులు ఉండవనే సందేశాన్ని అమూల్యారెడ్డి విజయం మరోసారి చాటి చెప్పింది.

# బిట్టుపల్లి లో పిరియాడిక్ లేబర్ ఫోర్స్" సర్వే నిర్వహణ

- ప్రజలు సర్వేకు సహకరించాలి
- గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్






**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 24, ప్రజావాణి:** జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే( పి ఎల్ ఎఫ్ ఎస్)--2026లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మంథని ఆర్డీవో సురేష్ ,తాసిల్దార్ ఆరిపోద్దిను ఎంపీడీవో కంకణాల శ్రీజ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి, సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సర్వేలో మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెల ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని చేసిన గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులు, అలాగే జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా నమోదు చేస్తామని పేర్కొన్నారు.ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతం కావడానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మంథని డివైస్ ఓ వెంకటేశ్వర్లు, మంథని ఎంపీఎస్ఓ సంధ్యారాణి, సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు , వార్డు సభ్యులు ,పంచాయతీ కార్యదర్శి మద్రిపల్లి విజయ్ అంగన్వాడి టీచర్ మంతెన లక్ష్మి, ఆశ వర్కర్ మంతెన కనకలక్ష్మి కరోబార్ మంతెన రాజశేఖర్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# వంటింట్లో మంటలు రేపుతున్న నిత్యవసర ధరలు..

- పేద, బడుగు వర్గాల ప్రజలకు ఆర్థిక పెనుభారం
- పట్టించుకోని అధి కార పార్టీ
- తూతూ మంత్రంగా ప్రతిపక్ష పార్టీలు
- నలిగిపోతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు










**పలాస ప్రజావాణి ప్రతినిధి** అన్ని వర్గాలు ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేస్తామని ప్రజలకు నమ్మబలికి అధికారము లోకి వచ్చిన కూటమి సర్కారు బడుగు వర్గాలు బతుకులు పై అధిక ధరలు భారాన్ని ప్రజలూ పై మోపారని బాధిత కుటుంబాలు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు. ఎన్నడు లేని విధంగా నిత్యవసర సరుకులు ధరలు పెంచి బడుగు బలహీన వర్గాలు పై ఆర్థిక భారము మోపారని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.పెరిగినా ధరలు పై ప్రతి ప్రతిపక్షం తూ తూ మంత్రము అంటూ ప్రచారం చేస్తున్నారని ఇక్కడ ప్రజల్లో చర్చ జరుగుతుంది.రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.నిత్యావసర ధరలు తగ్గించే ప్రభుత్వం మౌనంగా ఉంటుందని ఇక్కడ బాధితులు వాపోతున్నారు.

# ఉపాధ్యాయులపై వైసిపి నాయకులు దాడులు చేయడం దుర్మార్గం.

- రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్



**అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 24 ప్రజా వాణి** గురువులను దైవంగా కొలిచే సమాజం మనదని, అలాంటి ఉపాధ్యాయులపై వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడటం దుర్మార్గమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు,గురువులపై గొడవలకు దిగడం, దాడులు చేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు ఉపాధ్యాయ పోస్టులు వచ్చాయని చెప్పుకోవడానికి శాప్ కార్యాలయానికి వెళ్లిన ఉపాధ్యాయులపై దాడి చేయడం బూతులు తిట్టడం వైసిపి నాయకులకు తగదన్నారు,వైసీపీ అధినేత జగన్ ప్రోత్సాహంతోనే కొందరు కార్యకర్తలు ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడుతున్నారనిఆరోపించారు. ముందు మా నాయకుడు మంత్రి లోకేష్ విసిరిన సవాల్ ను స్వీకరించి జగన్ రెడ్డి 2025 మెగా డీఎస్సీలో గ్రూప్-1 పోస్టులపై చర్చకు రావాలని సవాల్ విసిరారు,ఉపాధ్యాయులపై దాడులకు తెగబడితే ప్రభుత్వం సహించబోదని స్పష్టం చేశారు. 2025 మెగా డీఎస్సీలో టీచర్ అభ్యర్థులు రేయింబవళ్లు కష్టపడి తమ లక్ష్యాన్ని సాధించారన్నారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన టీచర్ అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు.ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేసిందన్నారు ఒక్క నోటిఫికేషన్ కూడా నిర్వహించలేని దద్దమ్మ పార్టీ వైసీపీ పార్టీ అని మాసూలు చంద్రమోహన్ అన్నారు.

# నేడు రాయలసీమ జోనల్-4 కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగుల గర్జన

- నగరంలో భారీ ర్యాలీకి సిద్ధమైన కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులు

**అనంతపురం, సెప్టెంబర్ 24 ప్రజా వాణి** ఆంధ్రప్రదేశ్ వైద్య ఒ ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని, అందుకే తమ ఉద్యమ కార్యాచరణను కొనసాగిస్తున్నామనీ ఏపీ జెఎసి లీడర్లు , ఏపీ ఏ జి సి న ఏ లీడర్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం అనంతపురం నగరంలో నిర్వహించ తలపెట్టిన రాయలసీమ జోనల్ (జోన్-4) మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మరియు భారీ ర్యాలీని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం నగరంలోని సప్తగిరి సర్కిల్ నుండి ప్రారంభమయ్యే ఈ జోనల్-4 భారీ ర్యాలీ వరకు సాగుతుందని తెలిపారు. రాయలసీమ (జోన్-4) పరిధిలోని ఉమ్మడి జిల్లాల జేఏసీ నాయకులు, ఉద్యమ శ్రేణులు, కాంట్రాక్టు ఉద్యోగులు, పారామెడికల్ సిబ్బంది కాంట్రాక్ట్ నర్సులు అందరూ తమ విధులను పక్కన పెట్టి, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని జేఏసీ చైర్మన్ శరత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ.. ఇటీవల కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వ పెద్దలు చర్చలు జరిపారని గుర్తు చేశారు. వచ్చే నెల 3వ తేదీ వరకు గడువు ఇస్తే.. ఈలోగా ఆర్థికేతర (నాన్ ఫైనాన్షియల్) అంశాలన్నింటినీ తక్షణమే క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే ప్రభుత్వం అడిగిన గడువు ముగుస్తున్నా.. ఇప్పటి వరకు ఆ నాన్ ఫైనాన్షియల్ అంశాలపై ఎలాంటి స్పష్టతా ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే తాము రాష్ట్ర స్థాయి ఉద్యమానికి వెళ్లాల్సి వస్తోందని, అందులో భాగంగానే ఈ రాయలసీమ జోనల్ మీటింగ్ నిరసన ప్రదర్శనలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొంటారని చెప్పారు...

# అనంతపురం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఐదేళ్ల పదవీ కాలం విజయవంతం.

- బోయ గిరిజమ్మ కు ఘనంగా జడ్పీటీసీలు, జడ్పీ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు
- ఆత్మీయ సన్మాన కార్యక్రమం





**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 24 ప్రజా వాణి** అనంతపురం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ కు జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులందరినీ శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా విజయవంతమైన ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్నందుకు గాను జిల్లాలోని జడ్పీటీసీలు, జడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓలు పరిపాలనా సిబ్బంది అంతా కలిసి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, ఈ ఉన్నతమైన అవకాశాన్ని కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, తన గెలుపునకు సహకరించిన ఆత్మకూరు మండల ప్రజానీకానికి, సహచర జడ్పీటీసీలకు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల పాలనలో సిబ్బంది సమస్యల పరిష్కారానికి, జిల్లా సమగ్రాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఉద్యోగులకు కారుణ్య నియామకాలు, పదోన్నతులు: జిల్లా పరిషత్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశామని ఆమె తెలిపారు. కారుణ్య నియామకాలు: మొత్తం 180 మందికి ఉద్యోగాలు కల్పించి ఆయా కుటుంబాలకు అండగా నిలిచారు (జూనియర్ అసిస్టెంట్లు -- 67, టైపిస్టులు -- 43, ఆఫీస్ సబార్డినేట్లు -- 70). పదోన్నతులు 301 మంది ఉద్యోగులకు గౌరవప్రదంగా ప్రమోషన్లు కల్పించారు. ( ఏ ఓ నుండి ఎంపీ డి ఓ 32, సీనియర్ అసిస్టెంట్ నుండి డిప్యూటీ ఎంపీడీవో -- 48, సీనియర్ అసిస్టెంట్ నుండి ఏ ఓ-- 42, జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ -- 112, రికార్డ్/ల్యాబ్ అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్ -- 12, ఆఫీస్ సబార్డినేట్ నుండి డ్రైవర్ -- 2, ఆఫీస్ సబార్డినేట్ నుండి రికార్డ్/ల్యాబ్ అసిస్టెంట్ -- 53).

రూ. 129.53 కోట్ల జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి పనులు: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర ప్రగతి కోసం సాధారణ నిధులు (రూ. 24.12 కోట్లు), 15వ ఆర్థిక సంఘం నిధులు (రూ. 105.41 కోట్లు) కలిపి మొత్తం రూ. 129.53 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు: రోడ్ల నిర్మాణం, మరమ్మతులు: రూ. 39.19 కోట్లు. తాగునీటి సౌకర్యాలు: రూ. 64.64 కోట్లు సీసీ డ్రైన్లు: రూ. 11.18 కోట్లుకల్వర్టుల నిర్మాణం: రూ. 5.79 కోట్లు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి: రూ. 59 లక్షలు ఇతర అభివృద్ధి పనులు: రూ. 7.58 కోట్లు పదవి అనేది ప్రజలకు సేవ చేయడానికి దక్కిన బాధ్యత మాత్రమేనని, పదవీ కాలం ముగిసినప్పటికీ భవిష్యత్తులోనూ ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని బోయ గిరిజమ్మ స్పష్టం చేశారు. జిల్లా ప్రథమ పౌరురాలిగా సేవ చేసే భాగ్యం దక్కినందుకు గర్విస్తున్నానని, సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు జిల్లా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# హజ్రత్ చాంద్ పాషా దర్గా వద్ద గ్యార్వీ షరీఫ్ వేడుకలు

- బి ఆర్ ఎస్ మేడ్చల్ పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 24 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నాచారం, ఉప్పల్ నియోజకవర్గంలోని హజ్రత్ చాంద్ పాషా దర్గా వద్ద నిర్వహించిన పవిత్ర గ్యార్వీ షరీఫ్ వేడుకల్లో బీ.ఆర్.ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ శ్రీ రాగిడి లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మా రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని సర్వశక్తిమంతుడిని ప్రార్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవం మన సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వివిధ వర్గాల ప్రజల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బీఆర్‌ఎస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, మత పెద్దలు, కమ్యూనిటీ సభ్యులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. గ్యార్వీ షరీఫ్ సందర్భంగా ప్రతి ఒక్కరికీ రాగిడి లక్ష్మా రెడ్డి గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ శాంతి, సామరస్యం, సోదరభావంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# మందు ఇచ్చేవారు మాత్రమే కాదు.. ఆరోగ్యానికి దిక్సూచాలు ఫార్మసిస్టులు!

- నేడు వరల్డ్ ఫార్మసిస్ట డే
- రాష్ట్ర ఫార్మాసిస్టు అసోసియేషన్ నేత బోనే లు గోపాల్





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర ఎంత కీలకమో.. రోగి సురక్షితంగా మందులు వినియోగించేలా చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర కూడా అంతే కీలకం. డాక్టర్ వ్యాధిని నిర్ధారించి మందు రాస్తే.. ఆ మందును ఏ మోతాదులో, ఎప్పుడు, ఎలా తీసుకోవాలి? భోజనానికి ముందు తీసుకోవాలా.. తర్వాత తీసుకోవాలా? మందుతో పాటు ఏ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి? మోతాదు మించితే ఎలాంటి దుష్ప్రభావాలు కలగవచ్చు? వంటి అనేక విషయాలను రోగికి వివరించే బాధ్యత ఫార్మసిస్టులదే.

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట్ డేను నిర్వహిస్తూ ఫార్మసిస్టుల సేవలను గుర్తుచేసుకుంటున్నారు. ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ఎఫ్ ఇ పి ఆధ్వర్యంలో 2009 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసీ రంగం అందిస్తున్న సేవలు, ఔషధాల అభివృద్ధి, సురక్షితమైన ఔషధ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం.

**మందు సరైన విధంగా వాడేలా చేసేది ఫార్మసిస్టే :**

మందు తీసుకున్న తర్వాత వచ్చే దుష్ప్రభావాలు, ఇతర మందులతో కలిగే ప్రతికూల ప్రభావాలు, పాటించాల్సిన జాగ్రత్తలను ఫార్మసిస్టులు రోగులకు వివరిస్తారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఒకేసారి అనేక రకాల మందులు వినియోగించే సందర్భాల్లో ఔషధాల వినియోగంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరం. ఆరోగ్య విద్య, వ్యాధుల నివారణ, టీకాలపై అవగాహన వంటి కార్యక్రమాల్లోనూ ఫార్మసిస్టులు తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.

ఏ కాలంలో ఏ వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉందో అంచనా వేసుకుని అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడటం కూడా ఫార్మసీ వ్యవస్థలో ముఖ్యమైన అంశం. మందుల కాలపరిమితిని నిరంతరం పరిశీలిస్తూ ముందుగా గడువు ముగియనున్న మందులను ముందుగా వినియోగించే విధానాన్ని గా పాటిస్తారు. దీంతో మందుల వృథాను తగ్గించడంతో పాటు గడువు ముగిసిన ఔషధాలు వినియోగంలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే అత్యవసర ఔషధాలు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేలా వాటి నిల్వ, ఉష్ణోగ్రత, సరైన నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా కోల్డ్‌చైన్ అవసరమయ్యే టీకాలు, ఔషధాలను నిర్దేశిత ఉష్ణోగ్రతలో భద్రపరచడం ద్వారా వాటి నాణ్యతను కాపాడటంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం.

**వ్యాక్సిన్ల నుంచి క్యాన్సర్ నివారణ వరకు:**

ప్రపంచ వ్యాప్తంగా ఫార్మసీ రంగంలో జరుగుతున్న పరిశోధనలు కొత్త ఔషధాలు, కొత్త వ్యాక్సిన్లు అందుబాటులోకి రావడానికి దోహదపడుతున్నాయి. పోలియో సహా అనేక అంటువ్యాధుల నియంత్రణలో వ్యాక్సిన్లు కీలక పాత్ర పోషించాయి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉపయోగించే హెపివి వ్యాక్సిన్ వంటి టీకాలు ప్రజలకు అందుబాటులోకి రావడం కూడా వైద్య, ఔషధ పరిశోధన రంగాల పురోగతికి నిదర్శనం.

క్యాన్సర్ వంటి సంక్లిష్ట వ్యాధుల చికిత్సలోనూ ఆధునిక ఔషధాలు అందుబాటులోకి వస్తున్నాయి. కొత్త మందుల అభివృద్ధి, వాటి నాణ్యత, భద్రత, సమర్థత కోసం ప్రపంచవ్యాప్తంగా ఫార్మసీ రంగం నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తోంది.

**ప్రభుత్వ వైద్య రంగంలోనూ వెన్నెముకలా :**

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రజారోగ్య సంస్థల్లో ఫార్మసిస్టుల బాధ్యత మరింత విస్తృతంగా ఉంటుంది. వైద్యుడు రోగాన్ని నిర్ధారించి మందులు సూచించిన తర్వాత.. ఆ మందులు సరైన విధంగా రోగికి అందేలా చేయడం, మందుల నిల్వలను పర్యవేక్షించడం, అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడటం వంటి బాధ్యతలను వారు నిర్వహిస్తారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాధి నిరోధక కార్యక్రమాలకు అవసరమైన ఔషధాలు, వ్యాక్సిన్ల నిర్వహణలోనూ ,వారి పాత్ర ఉంటుంది. వైద్యుడు వ్యాధిని గుర్తించి చికిత్సను సూచిస్తే.. ఆ చికిత్సను రోగి సురక్షితంగా, సరైన విధంగా పాటించేలా మార్గనిర్దేశం చేసేవారు ఫార్మసిస్టులు. అందుకే ఫార్మసిస్టును కేవలం మందులు అందించే వ్యక్తిగా కాకుండా.. రోగి మరియు వైద్యుడి మధ్య ఔషధ భద్రతకు వారధిగా, ఆరోగ్య పరిరక్షణలో కీలక భాగస్వామిగా గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రజల ఆరోగ్యం కోసం రాత్రింబవళ్లు పనిచేస్తున్న ఫార్మసిస్టుల సేవలకు గుర్తింపుగా నిర్వహించే ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా వారి సేవలను స్మరించుకోవడం, ఔషధాలను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ ఫార్మసిస్టుల సూచనలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా శ్రీకాకుళం ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు రేజేటి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. వైద్యుడు రోగికి వ్యాధిని నిర్ధారించి మందులు సూచిస్తే ఆ మందును సరైన మోతాదులో, సరైన సమయంలో, సరైన విధంగా వినియోగించేలా అవగాహన కల్పించే బాధ్యత ఫార్మసిస్టులపై ఉందన్నారు. ఔషధాల నిల్వ, నాణ్యత, కాలపరిమితి, అత్యవసర మందుల నిర్వహణ, వ్యాక్సిన్ల కోల్డ్‌చైన్ వంటి అనేక కీలక అంశాల్లో ఫార్మసిస్టులు నిరంతరం బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని తెలిపారు.

మారుతున్న వైద్యరంగానికి అనుగుణంగా కొత్త ఔషధాలు, వ్యాక్సిన్లు అందుబాటులోకి తీసుకురావడంలో ఫార్మసీ రంగం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజలకు మందులు అందించడం మాత్రమే కాకుండా.. మందును ఎలా తీసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, దుష్ప్రభావాలు వస్తే ఏం చేయాలి అనే విషయాల్లో అవగాహన కల్పిస్తూ ఫార్మసిస్టులు ఆరోగ్య పరిరక్షణకు మౌన సైనికులుగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఫార్మసిస్ట్ సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటున్నామని, ప్రజల ఆరోగ్యం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రపంచ ఫార్మసిస్ట్ డే శుభాకాంక్షలు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత మెరుగైన ఔషధ సేవలు అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఫార్మసిస్టులు మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అతని అనుచరులు దోపిడి పాలన చేస్తున్నారు

- వైసిపి ప్రభుత్వం లో ఐదేళ్లలో 1000 కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసాం
- ఐదేళ్లలో చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరిద్దాం స్థానిక ఎన్నికల్లో విజయం సాధిద్దాం
- అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకుడు నరేష్ కుమార్ రెడ్డి

**అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 24 ప్రజా వాణి** అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై వైఎస్ఆర్‌సీపీ అనంతపురం అర్బన్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు తిప్పేస్వామి, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి. ముందుగా స్థానిక ఎన్నికలకు సంబంధించి సూచనలు, సలహాలు తెలియజేసిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు

అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అతడి అనుచరులు దోపిడీ పాలన సాగిస్తున్నారు. స్వయంగా టీడీపీ కార్యకర్తలు, నాయకులు కూడా ఎమ్మెల్యే, అనుచరుల అరాచకాల గురించి చెబుతున్నారు. వైసీపీ హయాంలో రెండేళ్లు కోవిడ్ పరిస్థితులు ఉన్నా ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందించాం. అభివృద్ధి పనులు చేశాం. అనంతపురం నగరంలోని రూ.1000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టాం. ఈ రోజు దొంగలంతా ఒక చోట చేరి సవాళ్లు విసురుతున్నారు. మా ఐదేళ్ల సంక్షేమం, అభివృద్ధి.. ఈ రెండున్నరేళ్ల అక్రమాలు, అరాచకాలపై చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. లి పోలీసులకు మేం పర్మిషన్ అడిగితే ఎలాగూ ఇవ్వరు. ఎమ్మెల్యేనే పర్మిషన్ తీసుకుని మునిసిపల్ కార్యాలయం వద్ద అయినా.. టవర్ క్లాక్ వద్ద అయినా చర్చకు సిద్ధమవ్వాలి. ఎమ్మెల్యే, అతడి అనుచరులు తప్పులు చేశారు కాబట్టే పోలీసులు కేసులు పెట్టి జైళ్లకు పంపారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే దగ్గుపాటి దందాలు చేస్తున్నారే గానీ అభివృద్ధి చేయడం లేదు.

వైసీపీ అధికారంలో ఉండగా అనంతపురం నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ, ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. గడపగడపకు ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టి సచివాలయాల పరిధిలోని కాలువలు, డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాం. మూడడుగుల రోడ్డు కూడా లేని కాలనీల్లో అభివృద్ధి పనులు జరిగాయి.

గత ఎన్నికల్లో మనం చేసిన మంచిని చెప్పుకోలేకపోయాం.



త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో మనం చేసిన అభివృద్ధి, ప్రతి ఇంటికి అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిద్దాం. కృషి, చిత్తశుద్ధి, ఐకమత్యంతో ముందుకెళ్దాం. అనంతపురం నగరంలోని 62 డివిజన్లతో పాటు మేయర్ స్థానాన్ని గెలుద్దాం.

అందరి సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. మీ డివిజన్లలో మీరే అభ్యర్థులను నిలబెట్టుకుని గెలిపించుకోవాలి. సెలెక్ట్.. ఎలెక్ట్ అనే విధానంతో ముందుకెళ్దాం. గతంలో కార్యకర్తలను విస్మరించిన మాట వాస్తవం. ఈ విషయాన్ని మాతో పాటు అధినేత కూడా గుర్తించారు. భవిష్యత్‌లో అలాంటి పరిస్థితి ఉండదు. కార్యకర్తే అధినేత. రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల మందికి వివిధ హోదాల్లో పదవులు ఇచ్చాం. అనంతపురం నియోజకవర్గంలో 6600 మందికి పదవులు వచ్చాయి. ఇంకా ఎవరైనా ఉంటే అందరికీ పదవులు ఇచ్చి ఐడీ కార్డులు అందజేస్తాం. ఐడీ కార్డులే భవిష్యత్‌లో మీకు గుర్తింపు. ప్రతి ఒక్కరికీ గౌరవం ఐడీ కార్డుతోనే వస్తుంది. మనం అధికారంలో ఉండగా అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణకు రూ.300 కోట్లు కేటాయించి సర్జికల్ బ్లాక్ మొదటి అంతస్తు వరకు నిర్మించాం. ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణానికి ఆర్‌అండ్‌బి స్థలం ఎంపిక చేశాం. కానీ ఇప్పుడు పనులు ఆపేశారు.

గుత్తి రోడ్డు నుంచి తడకలేరు వరకు.. పంగల్ రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు జాతీయ రహదారులను విస్తరించాం.

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎక్కడకు వెళ్లినా గత ఐదేళ్లలో ఏం జరగలేదు.. 30 ఏళ్లుగా జరగని అభివృద్ధి చేస్తున్నాం అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. కార్పొరేటర్లుగా పనిచేసిన వాళ్లతో పాటు ఆయా డివిజన్లలోని నాయకులు, కార్యకర్తలంతా మనం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయండి. రెండున్నరేళ్ల దోపిడీ పాలనను వివరించండి.

అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే ముఖ్యంగా ముందుకెళ్దాం. రిజర్వేషన్లు ఖరారయ్యాక మేయర్ అభ్యర్థి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుంది. ఈసారి ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తాం. కొత్తవాళ్లకు టికెట్ ఇస్తాం. పోలీసుల అక్రమ కేసులు, అరెస్టులకు ఎవరూ భయపడొద్దు. గతంలో వైఎస్ఆర్



హయాంలోనూ మేం ఎన్నికల్లో బలంగా నిలబడ్డాం. ఇప్పుడూ నిలబడతాం. ఎక్కడైనా అధికార పార్టీ నేతలకు తలొగ్గి పోలీసులు వ్యవహరిస్తే అనంత వెంకటరామిరెడ్డి ముందుటాడన్న విషయాన్ని గుర్తుంచుకోండి. నాతో పాటు మన పార్టీ నాయకులంతా మీకు అండగా ఉంటారు.

ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొందాం. అధికార పార్టీ నాయకులు చెప్పినట్టే అనంతపురంలో డివిజన్ల విభజన జరిగింది. అయినా పర్వాలేదు. మనం బలంగా నిలబడి 62 స్థానాల్లోనూ విజయం సాధిద్దాం. మనలో అభిప్రాయ బేధాలు ఉండొచ్చు. గత ఎన్నికల్లో ఓడిపోయాక అందరూ బాధపడుతున్న వాళ్లమే. మళ్లీ అలాంటి పరిస్థితి రాకుండా మనమంతా ఐకమత్యంగా ఉందాం. లి 2029 ఎన్నికల్లో విజయానికి అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే నాంది కావాలి. పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ...అందరి సూచనలు తీసుకునే అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఖచ్చితంగా అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ జెండా ఎగురేద్దాం. గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం నియోజకవర్గంలో రూ.1045 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. ఇక్కడ అభివృద్ధి కోసం నిజాయితీగా పని చేసిన వ్యక్తి అనంత వెంకటరామిరెడ్డి. సంక్షేమం, అభివృద్ధిని అనంతపురం నగరానికి అందించిన వైసీపీ మాజీ కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్లకు ప్రత్యేక అభినందనలు.

మనం చేసిన మంచిని ప్రతి ఇంటికి తీసుకెళ్లండి. చంద్రబాబు చేస్తున్న మోసాలను వివరించండి.

చంద్రబాబు వెనుకబడిన ప్రాంతాలను విస్మరించి అమరావతి జపం చేస్తున్నారు. కూటమికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. కోవిడ్‌లోనే సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది. గత ఎన్నికల్లో జగన్ కంటే సంక్షేమ పథకాలు ఎక్కువ ఇస్తామని చెప్పడంతో చంద్రబాబును ప్రజలు నమ్మారు. రెండున్నరేళ్లలోనే చంద్రబాబు నిజస్వరూపం బయటపడింది. తాము మోసపోయాం అని ప్రజలు గ్రహించారు.

# రూ.3 లక్షలు పలికిన బీరంగూడ గుట్ట వినాయకుడి లడ్డూ!

- లడ్డూ వేలంలో భక్తుల పోటాపోటీ..
- ఐదు సిల్వర్ కాయిన్లకు రూ.2.76 లక్షలు



**బీరంగూడ, సెప్టెంబర్ 24 (ప్రజావాణి):** బీరంగూడ గుట్ట శ్రీ వరసిద్ధి వినాయకుడి లడ్డూకు భారీ డిమాండ్ పలికింది. నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలంపాటలో పెద్ద లక్ష్మణ్ రూ.3 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. బీరంగూడ గుట్ట శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 11 రోజుల పాటు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి.

ఐదు సిల్వర్ కాయిన్లకు నిర్వహించిన వేలంపాటలోనూ భక్తులు పోటాపోటీగా పాల్గొన్నారు. సుల్తాన్‌పూర్‌కు చెందిన శ్రీకాంత్ రూ.70 వేలకు, ఎన్ఆర్ఐ కాలనీకి చెందిన రాజు రూ.58 వేలకు, వికాస్ (లక్ష్మణ్) రూ.42 వేలకు, కేఎస్‌జీకి చెందిన సుజయ్ రూ.60 వేలకు, ఉస్కేబావి తోటకు చెందిన రాజు రూ.46 వేలకు సిల్వర్ కాయిన్లను దక్కించుకున్నారు. దీంతో ఐదు సిల్వర్ కాయిన్ల వేలంలో మొత్తం రూ.2.76 లక్షలు పలికింది.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా బీరంగూడ గుట్టపై వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా లడ్డూ వేలంపాటలో పాల్గొనే భక్తుల సంఖ్య పెరుగుతోందన్నారు. లడ్డూను దక్కించుకున్న పెద్ద లక్ష్మణ్‌తో పాటు సిల్వర్ కాయిన్లను దక్కించుకున్న భక్తులకు విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. నిమజ్జన ఊరేగింపులో వివిధ కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ప్రమాదవశాస్తూ బస్సు కింద పడి విద్యార్థిని మృతి



**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 24, మన ప్రజావాణి:** ప్రమాదవశాస్తు బస్సు టైర్ కిందపడి ఓ విద్యార్థిని మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మండల పరిధి జంగారాయి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన బొమ్మరబోయిన కృష్ణ-లావణ్య దంపతుల మూడవ కుమార్తె కీర్తన(6) చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడీయం స్కూల్లో యూకేజీ చదువుతుంది. గురువారం సాయంత్రం బస్సులో తిరిగి ఇంటికి వస్తూ ,తన ఇంటి దగ్గర బస్సు ఆగడంతో కీర్తన బస్సు దిగి ముందుకు నడుస్తుండగా, బస్సు డ్రైవర్ వెనకాల కి టర్న్ చేస్తూ ముందుకు తీయగా బస్సు బంపర్ తాకి వెనుక టైర్ కింద పడి పోగా తీవ్ర గాయాలైన కీర్తనను ఆసుపత్రికి తగలించగా అక్కడి వైద్యులు చూసి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్టు తెలిపారు.

# ఓపెన్ యూనివర్సిటీ ఎమ్.సి.ఎ. ఎంట్రన్స్ దరఖాస్తు చివరి తేది సెప్టెంబర్ 28




**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** నల్గొండ జిల్లా కేంద్రంలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026-27 విద్యా సంవత్సరానికి ఎమ్.సి.ఎ (మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ ) ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకోవడానికి సెప్టెంబర్ 28 చివరి తేది అని విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ (ఎల్ఎస్ఎస్బి) డా. వై. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఇంటర్మీడియేట్ లో గాని, డిగ్రీలో గాని మ్యాథ్స్ ను ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలన్నారు. డిగ్రీలో 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేయవలసిన విద్యార్థులు www.braouonline.in వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకొని ప్రింట్ తీసుకోవాలని సూచించారు.

# పిల్లలను ఫోన్ కు దూరంగా ఉంచుదాం - భవిష్యత్తును కాపాడుకుందాం

- పిల్లలను ఫోన్ కు దూరంగా ఉంచాలంటే... తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాటించాల్సిన 8 సూత్రాలు!

**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** ప్రస్తుత కాలంలో చిన్న పిల్లల నుండి పెద్దల వరకు సెల్ ఫోన్ కు బానిసలు అవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు గంటల తరబడి ఫోన్ చూడటం వల్ల చదువుపై శ్రద్ధ తగ్గడం, కంటి సమస్యలు, మానసిక ఒత్తిడి పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లలను ఫోన్ కు దూరంగా ఉంచేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే..

1. తల్లిదండ్రులే ఆదర్శంగా ఉండాలి: ఇంట్లో పెద్దలు ఎప్పుడూ ఫోన్ చూస్తూ ఉంటే పిల్లలు కూడా అదే అలవాటు చేసుకుంటారు. కాబట్టి పిల్లల ముందు ఫోన్ వాడకాన్ని తగ్గించాలి.
2. ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి: పిల్లలను మైదానంలో ఆడే ఆటలు, క్యారమ్స్, చెస్, లూడో వంటి ఇండోర్ గేమ్స్ వైపు మళ్లించాలి. సాయంత్రం పూట తప్పనిసరిగా ఆడుకోవడానికి పంపాలి.
3. టైం టేబుల్ పెట్టాలి: రోజులో ఫోన్ ఎంతసేపు చూడాలి, చదువుకోవడానికి, ఆడుకోవడానికి ఎంత సమయం కేటాయించాలి అనే టైం టేబుల్ రూపొందించాలి.
4. పుస్తక పఠనం అలవాటు చేయాలి: కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు, నీతి కథలు చదివే అలవాటు చేయాలి. దీనివల్ల ఊహాశక్తి పెరుగుతుంది.
5. సృజనాత్మక పనుల్లో నిమగ్నం చేయాలి: డ్రాయింగ్, పెయింటింగ్, డ్యాన్స్, సంగీతం, క్రాఫ్ట్ వర్క్ వంటి వాటిలో ప్రోత్సహించాలి.
6. ఉపాధ్యాయుల పాత్ర కీలకం: పాఠశాలలో ఫోన్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి. పిల్లలతో ఎక్కువగా మాట్లాడుతూ, వారిని యాక్టివిటీస్ లో పాల్గొనేలా చేయాలి.
7. బహుమతులు ఫోన్ కాకూడదు: పిల్లలు మంచి మార్కులు తెచ్చుకున్నా, మంచిగా ప్రవర్తించినా బహుమతిగా ఫోన్ ఇవ్వకూడదు. బదులుగా పుస్తకాలు, ఆట వస్తువులు ఇవ్వాలి.
8. కుటుంబంతో సమయం గడపాలి: రోజులో కనీసం ఒక గంట తల్లిదండ్రులు పిల్లలతో కలిసి మాట్లాడటం, కథలు చెప్పడం చేయాలి. దీనివల్ల పిల్లలు ఫోన్ వైపు వెళ్లరు.



పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది. ఫోన్ కు దూరంగా ఉంచి, వారిని చక్కని పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

# ఫైజాబాద్ లో లడ్డూ రూ.67,000 కు వేలం





**చిలిపిచెడ్ - సెప్టెంబర్ 24 - ప్రజావాణి** చిలిపిచెడ్ మండలం ఫైజాబాద్ గ్రామంలో హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గణపతి నిమజ్జనంలో భాగంగా హనుమాన్ దేవాలయం నుండి శోభాయాత్రగా బయలుదేరి ఫైజాబాద్ గ్రామం నడిబొడ్డులో బురుజు వద్ద వేలం పాట నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న మహా ప్రసాద లడ్డూను గ్రామస్తుల సమక్షంలో వేలం వేయగా, అంతిరెడ్డి లక్ష్మీ నరసింహారెడ్డి తండ్రి రాంరెడ్డి రూ.67,000 లకు దక్కించుకున్నారు. అదేవిధంగా దోతుల జత తువ్వాలను వేలం వేయగా ఘనోరే గోపాలరావు తండ్రి నాగేందర్ రావు రూ.3500 లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆచార్య అనుమాండ్ల భూమయ్య సాహిత్య స్వర్ణోత్సవంపై జాతీయ సదస్సు



**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** నాగార్జున ప్రభుత్వ కళాశాల, తెలుగుశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమి సౌజన్యంతో ఈ నెల 26న ఆచార్య అనుమాండ్ల భూమయ్య సాహిత్యస్వర్ణోత్సవం (1976-2026) జాతీయ సదస్సు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దశీడి శ్రీధర్ తెలిపారు. ప్రారంభ సమావేశంలో తెలంగాణ శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా, తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహా రెడ్డి, గౌరవ అతిథిగా, తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి డా. నామోజు బాలాచారి విశిష్ట అతిథిగా, డా. సంగనభట్ల నర్సయ్య ఆత్మీయ అతిథిగా పాల్గొంటారని తెలిపారు. డా. గంధ్ర లక్ష్మణ రావు కీలకోపన్యాసం చేస్తారని అన్నారు. మొదటి సాంకేతిక సదస్సుకు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారు. డా. కోయికోటేశ్వరరావు, డా. బాశెట్టి లత, బూర్ల వెంకటేశ్వర్లు, బి. మహేష్ లు పత్ర సమర్పణచేస్తారు. రెండవ సాంకేతిక సదస్సుకు డా. రావులపాటి సీతారాం అధ్యక్షత వహిస్తారు. డా. సంగిశెట్టి శ్రీనివాస్, డా. పసునూరి రవీందర్, డా. తండు కృష్ణ కౌండిన్య, డా. అరుణధూళిపాళ, డా. వీపూరి వెంకటేశ్వర్లు, డా. డి. లక్ష్మయ్య పత్రసమర్పణ చేస్తారని తెలిపారు. సమాపనోత్సవంలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య తంగెడ కిషన్ రావు ముఖ్య అతిథిగా, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కొప్పులఅంజిరెడ్డి గౌరవ అతిథిగా, ప్రముఖ కథకులు, నవలాకారులు వి. రామమోహన రావు, విశిష్ట అతిథిగా, ఆచార్య పిల్లలమఱ్ఱి రాములు ఆత్మీయ అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఆచార్య అనుమాండ్ల భూమయ్య సాహిత్య వైభవాన్ని, పద్య వైభవాన్ని నేటి తరానికి తెలియజేయడమే లక్ష్యంగా సాగుతున్న ఈ సదస్సును స్థానిక పరిశోధకులు, విద్యార్థులు, సాహితీవేత్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# 23 వేలకు గణేష్ లడ్డు వేలం పాట



**పెద్ద లింగాపూర్:** గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద లింగాపూర్‌లో నిర్వహించిన ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో లడ్డు వేలం పాట ఉత్సాహంగా జరిగింది. ఈ వేలం పాటలో వెగ్గళం సత్యనారాయణ-- పద్మ కుమారులు సంజీవ్ కుమార్, సాయికుమార్ ?23,000లకు గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వారిని అభినందించారు.

# రన్నర్స్ డయేరియా అంటే ఏమిటి.. ఇది ఎందుకు వస్తుంది.. ఏం చేయాలి..?

తీవ్రమైన వ్యాయామం లేదా పరుగు సమయంలో అకస్మాత్తుగా మల విసర్జనకు వెళ్లాలనే తొందర, కడుపులో నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు కొందరు క్రీడాకారుల్లో కనిపిస్తాయి. ఇటీవల బీజింగ్‌లో జరిగిన హైరోక్స్ పోటీలో ఆస్ట్రేలియాకు చెందిన క్రీడాకారిణి జొవానా వియెట్జిక్‌కు పరుగు మధ్యలో మల నియంత్రణ కోల్పోయినట్లు వార్తలు రావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఆమె ఆ తర్వాత కూడా కొంతసేపు పోటీలో కొనసాగినట్లు సమాచారం. ఈ ఘటనతో ఇతర క్రీడాకారులు, ప్రేక్షకుల ఆరోగ్యం, పోటీ ప్రాంగణంలో పరిశుభ్రత వంటి అంశాలపై ప్రశ్నలు తలెత్తాయి. వ్యాయామం సమయంలో వచ్చే జీర్ణవ్యవస్థ సమస్యలు అంటువ్యాధి కారణంగా మాత్రమే వస్తాయని భావించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. రన్నర్స్ డయేరియా అంటే..పరుగు సమయంలో వచ్చే విరేచనాలు, కడుపు మంట లేదా మల విసర్జనకు తీవ్రమైన తొందరను రన్నర్స్ డయేరియాగా పిలుస్తారు. ఎక్కువసేపు లేదా అధిక తీవ్రతతో వ్యాయామం చేయడం, శరీరంలో నీరు తగ్గిపోవడం, వేడి, ఆందోళన, వ్యాయామానికి ముందు తీసుకునే కొన్ని ఆహారాలు, పానీయాలు ఇందుకు కారణం అవుతాయి. తీవ్రమైన వ్యాయామ సమయంలో శరీరం పనిచేస్తున్న కండరాలు, గుండె, ఊపిరితిత్తులకు ఎక్కువ రక్తాన్ని సరఫరా చేస్తుంది. దీంతో జీర్ణవ్యవస్థకు వెళ్లే రక్తప్రసరణ తాత్కాలికంగా తగ్గుతుంది. పరుగు



సమయంలో శరీరానికి పదేపదే కలిగే కుదుపులు, వ్యాయామ తీవ్రతలో ఆకస్మిక మార్పులు కూడా పేగుల కదలికలను పెంచి మల విసర్జనకు తొందర కలిగిస్తాయి. అయితే వ్యాయామం తర్వాత వచ్చే ప్రతి విరేచనాన్ని కేవలం వ్యాయామం వల్లేనని భావించకూడదు. పరిశుభ్రత సమస్యలు వచ్చే చాన్స్..పెద్ద స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో అనేక మంది ఒకే ప్రాంగణం, వ్యాయామ పరికరాలు, నీటి కేంద్రాలు, ఇతర సౌకర్యాలను ఉపయోగిస్తారు. మల పదార్థం సామూహికంగా ఉపయోగించే ప్రదేశంలో పడితే పరిశుభ్రత సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అయితే వ్యాయామం వల్ల వచ్చే మల విసర్జన సమస్యకు, అంటువ్యాధి వల్ల వచ్చే విరేచనాలకు తేడా ఉంది. కలుషితమైన ఆహారం లేదా నీరు, సరైన చేతుల పరిశుభ్రత పాటించకపోవడం వల్ల కూడా విరేచనాలు, వాంతులు వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల పోటీల్లో ఆహారం, నీటిని జాగ్రత్తగా ఎంచుకోవడం, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, ఇతరులతో సీసాలు లేదా ఆహార పరికరాలను పంచుకోకపోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త..

వ్యాయామ సమయంలో అప్పుడప్పుడు మల విసర్జనకు తొందర కలగడం తీవ్రమైన సమస్యకు సంకేతం కాదు. కానీ పదేపదే మల నియంత్రణ కోల్పోవడం, వ్యాయామం చేయకపోయినా ఇలాంటి సమస్య రావడం,మలంలో రక్తం కనిపించడం, నిరంతర విరేచనాలు, తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, అధిక జ్వరం, తల తిరగడం, నీరు తగ్గిపోయే లక్షణాలు లేదా బరువు తగ్గడం వంటి సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. పోటీల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు క్రీడాకారుల ఆరోగ్య పరిస్థితితో పాటు ఇతరుల భద్రత, పరిశుభ్రతను కూడా నిర్వాహకులు పరిగణనలోకి తీసుకోవాలి. కాబట్టి క్రీడాకారులు పోటీకి ముందు కొత్త ఆహారం లేదా పానీయాలను ప్రయత్నించకుండా, శిక్షణ సమయంలో తమ శరీరానికి సరిపడే ఆహారాన్ని గుర్తుంచుకోవడం, తగినంత నీరు తీసుకోవడం, జీర్ణవ్యవస్థకు సంబంధించిన హెచ్చరికలను నిర్లక్ష్యం చేయకపోవడం మంచిది.

# ఖాళీ కడుపుతో ఈ వాటర్ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

ఉదయాన్నే పరగడుపున రకరకాల హెల్తీ డ్రింక్స్ తీసుకోవడం ఈ రోజుల్లో ఓ అలవాటుగా మారింది. మన వంటింట్లో సులభంగా లభించే జీలకర్ర, వాము, సోంపు గింజల మిశ్రమంతో తయారుచేసే నీరు శరీరానికి ఎంతో మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ మూడు సహజసిద్ధ దినుసులలో ఉండే ఔషధ గుణాలు జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా మొత్తం శరీర ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.ఉదయం పూట ఖాళీ కడుపుతో ఉన్నప్పుడు పోషకాలను గ్రహించే శక్తి శరీరానికి ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో వేడివేడి టీ, కాఫీలకు ప్రత్యామ్నాయంగా జీలకర్ర, వాము, సోంపు నీటిని తాగడం వల్ల శరీరానికి తక్షణ హైడ్రేషన్ లభిస్తుంది. ఇందులోని బయోయాక్టివ్ సమ్మేళనాలు సులభంగా జీర్ణమౌతాయి. ఇది ఉదయాన్నే వివిధ జీర్ణ రసాల ఉత్పత్తిని ప్రేరేపించి రోజంతా కడుపును తేలికగా ఉంచడానికి దోహదపడుతుంది.గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి వంటి అసౌకర్య సమస్యలతో బాధపడేవారికి ఈ మూడు గింజల డిటాక్స్ డ్రింక్ అద్భుతమైన ఉపశమనాన్ని ఇస్తుంది. జీలకర్రలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి, అంతర్గత నొప్పులను తగ్గిస్తాయి. అలాగే వాము, సోంపు గింజలు జీర్ణవ్యవస్థ కండరాలను సడలించి తిన్న ఆహారం త్వరగా అరిగేలా చేస్తాయి. ఇది శరీరంలో జీవక్రియ రేటును వేగవంతం చేయడం ద్వారా అదనపు కొవ్వును కరిగించి బరువు తగ్గడానికి కూడా ఎంతగానో తోడ్పడుతుంది.ఈ హెల్తీ డ్రింక్‌ను మన ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు. ఓ గ్లాస్ నీటిలో టీస్పూన్ జీలకర్ర, టీస్పూన్ వాము, టీస్పూన్ సోంపు గింజలను వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని బాగా మరిగించి, వడకట్టుకుని గోరువెచ్చగా తాగాలి. ఒకవేళ రాత్రి నానబెట్టడం మర్చిపోతే ఉదయాన్నే ఈ మూడు గింజలను నీటిలో వేసి కనీసం అయిదు నిమిషాల పాటు బాగా మరిగించి కూడా తీసుకోవచ్చురక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో ఈ హెల్త్ డ్రింక్ సహాయపడుతుంది. ముఖ్యంగా జీలకర్ర.. ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచి, గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచుతుంది. మధుమేహం ఉన్నవారు దీన్ని తీసుకునే ముందు డాక్టర్లను సంప్రదించడం మంచిది. వారి సూచనలకు అనుగుణంగా ఎంత పరిమాణంలో జీలకర్ర, వాము, సోంపు నీటిని తీసుకోవాలనేది తెలుసుకోవాలి. చికిత్సలో భాగంగా దీనిని తీసుకునే ముందు డాక్టర్ల సలహా తీసుకోవాలి.ఈ సహజసిద్ధమైన పానీయం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, కొందరు దీనిని తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

# అండర్-15 ఆసియాకప్ పోటీలకు వరంగల్ క్రీడాకారిణి ఎంపిక



హనుమకొండ చౌరస్తా : అండర్-15 ఆసియాకప్ పోటీల్లో ఇండియన్ సాఫ్ట్‌బాల్ జట్టులో ఆడేందుకు వరంగల్ క్రీడాకారిణి వేల్పుల సాయివర్షిని ఎంపిక అయ్యింది. చైనాలో అక్టోబర్ 12 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న 5వ అండర్-15 ఉమెన్స్?? సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆమె పాల్గొననుందని హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ తాబేటి రాజేందర్ తెలిపారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శ్వేతను మర్యాదపూర్వకంగా కలవడంతో ఆమె క్రీడాకారిణిని అభినందించారు. సీపీ మాట్లాడుతూ ఇండియన్ టీంకు సాయివర్షిని ఎంపిక కావడం అభినందనీయమని కొనియాడారు. సాయివర్షినినీ క్రీడాకారిణిగా ఎదిగేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి, కోచ్ పోలేపాక వినయ్ , సాయివర్షిని తండ్రి అనిల్, అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్ ఉన్నారు.

# మిక్స్‌డ్ రీలేలో రజతం.. మారథాన్‌లో సీమకు చరిత్రాత్మక కాంస్యం..!

ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. ఐదో రోజు షూటర్లు వెండి వెలుగులు విరజిమ్మగా.. అథ్లెట్లు కూడా పోడియంపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. పది వేల మీటర్ల పరుగులో సీమా కుమారి కంచు మోత మోగించింది. సీమ కాంస్యం అందుకున్న ఇరవై నిమిషాల్లోనే మిక్స్‌డ్ రీలే(4ఐ400 మీటర్ల) ఫైనల్లో భారత బృందం రజతం ఒడిసిపట్టింది. ఫలితంగా భారత్ ఖాతాలో 17 పతకాలు చేరాయి.జపాన్‌లోని నగోయలో జరుగుతున్న పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు పతకపోరులో దూసుకెళ్తున్నారు. మిక్స్‌డ్ రీలే (4ఐ400 మీటర్ల) విభాగంలో . మిక్స్‌డ్ విభాగం ఫైనల్లో పూవమ్మ రాజు, విశాల్ థెన్నరసు, విథ్యా రామరాజు, మను టీఎస్‌లు రెండో స్థానంతో రజతం గెలుపొందారు. గురువారం ఫైనల్లో.. విథ్యా, విశాల్ చిరుతలా పరుగెత్తారు. వీరి కృషి ఫలితంగా ఈ టోర్నీలో తమ రికార్డును కాపాడుకుంది మిక్స్‌డ్ రీలే



బృందం. ఇదివరకు 2018లో స్వర్ణం, 2022 ఎడిషన్‌లో భారత టీమ్ రజతం గెలుపొందింది.

# పాకిస్థాన్‌తో ఆఖరి ఓవర్ థ్రిల్లర్.. ఆ ఉద్విగ్న క్షణాలకు 19 ఏళ్లు..!



పురుషుల టీ20 ప్రపంచకప్‌ను ఒకటి కాదు ఏకంగా మూడుసార్లు ముద్దాడింది భారత జట్టు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడం చిన్న విషయమేమీ కాదు. కానీ, అప్పుడప్పుడే పొట్టి క్రికెట్ వైపు అడుగులు పడుతున్న వేళ 'మెన్ ఇన్ బ్లూ' తొలిసారి ఈ ఐసీసీ ట్రోఫీని అందుకున్న క్షణాలు ఎప్పటికీ చిరస్మరణీయమే. తొలిసారి నిర్వహించిన ఈ మెగా టోర్నీలో జులపాల ఎంఎస్ ధోనీ సారథ్యంలోని టీమిండియా అబ్బురపరిచే ఆటతో కప్‌ను ఒడిసిపట్టింది. అది కూడా ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో పాకిస్థాన్‌ను ఓడించి. టీమిండియా, ధోనీ ఘనతల్లో కలకాలం నిలిచిపోయిన ఈ మొట్టమొదటి పొట్టి వరల్డ్‌కప్ విజయానికి సరిగ్గా నేటితో 26 ఏళ్లు.క్రికెట్‌లో ఇప్పుడు టీ20లదే హవా. బ్యాటర్ల వీరకొట్టుడు, ఉత్కంఠ పోరాటాలు, ఆఖరి ఓవర్ థ్రిల్లర్.. అబ్బో ఈ ఆట ఇచ్చే కిక్కే వేరు. అయితే.. 2007లోనే క్రికెట్ ప్రియులకు అసలు సిసలైన టీ20 మజాను పంచింది టీమిండియా. ఆ ఏడాది ఐసీసీ తొలిసారిగా ప్రవేశపెట్టిన పొట్టి వరల్డ్‌కప్‌ను సంచలన ఆటతో లేని ధోనీ సారథ్యంలోని భారత జట్టు గెలుపొందింది. సెమీస్‌కు ముందు ఇంగ్లండ్‌పై యువరాజ్ సింగ్ ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లతో చరిత్ర సృష్టించగా.. పాకిస్థాన్‌తో ఫైనల్ మరింత థ్రిల్‌నిచ్చింది. నరాలు తెగే ఉత్కంఠ రేపిన ఫైనల్లో జోగిందర్ శర్మ వేసిన ఆఖరి ఓవర్‌ను, శ్రీశాంత్ పట్టిన సూపర్ క్యాచ్‌ను భారత అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు.



# భారత్‌లో ఫుట్‌బాల్ సంస్కృతి లేదు.. మమల్ని ఎదుర్కొనే అనుభవమూ లేదు..!

ఫిఫా వర్ల్డ్‌కప్ వేళ టీవీలకు అర్ధ రాత్రిళ్లు మేల్కొని టీవీలకు అతుక్కున్న భారతీయులు స్వదేశంలో బ్రెజిల్‌తో మ్యాచ్‌కోసం కోటి కళ్లతో ఎదురు చూస్తున్నారు. మాజీ ఛాంపియన్ అయిన ఈ దక్షిణ అమెరికా జట్టుతో ఫ్రెండ్లీ పోరు తమకు బోల్డెంత కిక్ ఇస్తుందని అనుకుంటున్నారు. విదేశీ స్టార్లను ప్రత్యక్షంగా చూసే రోజు సమీపిస్తుండగా బ్రెజిల్ కోచ్ కార్లో అన్సెలొట్టి సంచలన వ్యాఖ్యాలు చేశాడు. కోల్‌కతాలో అక్టోబర్ 3న జరుగనున్న మ్యాచ్‌ను ఉద్దేశించి గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన.. భారత్‌లో ఫుట్‌బాల్ సంస్కృతి లేదని అన్నాడు. సాకర్‌లో మనదేశం వెనకబడడానికి గల కారణాలను, కొత్తతరం ఆటగాళ్ల కోసం కీలక సూచనలు చేశాడు.భారత్, బ్రెజిల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు గడువు దగ్గరపడుతోంది. అక్టోబర్ 3వ తేదీన కోల్‌కతాలో ఇరుజట్లు ఫ్రెండ్లీగా తలపడనున్నాయి. ఈ బిగ్ మ్యాచ్ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు బ్రెజిల్ కోచ్ కార్లో అన్సెలొట్టి త్వరలోనే భారత్ రానున్నాడు. కోల్‌కతాను చూసేందుకు ఆతృతగా ఉన్నానని పేర్కొన్న కార్లో.. భారత్‌లో ఫుట్‌బాల్ సంస్కృతి లేదంటున్నాడు. బ్రిస్బేన్‌లో మీడియాతో మాట్లాడిన కార్లో బ్రెజిల్‌లో అంతులేనంతగా ఫుట్‌బాల్ సంస్కృతి ఉందని చెప్పాడు. కానీ, ప్రపంచ స్థాయి జట్లను ఎదుర్కొనేంత అనుభవం టీమిండియాకు లేదని ఆయన కుండబద్ధలు కొట్టేశాడు.

# ముంబై ఇండియన్స్ గూటికి ఆర్సీబీ కోచ్.. మనోడి ట్రాక్ రికార్డు తెలుసా..!



ఫ్రాంచైజీ క్రికెట్‌లో అదరగొడుతున్న ముంబై ఇండియన్స్‌కు కొత్త హెడ్‌కోచ్ వచ్చేశాడు. మహిళల ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ ముంబై తదుపరి కోచ్‌గా ల్యూక్ విలియమ్స్ నియమితుల య్యాడు. కీట్లే లీసా స్థానంలో ఈ ఆస్ట్రేలియా దిగ్గజం త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నాడు. మహిళల క్రికెట్‌పై లోతైన అవగాహన, సుదీర్ఘ కోచింగ్ అనుభవమున్న విలియమ్స్ తమ జట్టును విజయవంతం చేస్తాడని ముంబై యాజమాన్యం భావిస్తోంది. కొత్త కోచ్‌గా అతడి నియామకాన్ని గురువారం ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ ప్రకటించింది.మహిళల ప్రీమియర్ లీగ్‌లో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ ఐదో సీజన్‌లో కొత్త కోచ్ మార్గనిర్దేశనంలో ఆడనుంది. కీట్లే లీసా స్థానంలో ల్యూక్ విలియమ్స్ ముంబై హెడ్‌కోచ్‌గా నియమితులయ్యాడు. డబ్ల్యూపీఎల్‌లో ఆర్సీబీ తొలిసారి ట్రోఫీని ముద్దాడడంలో కీలకమైన విలియమ్స్ ఇకపై ముంబై విజయాల్లో భాగం కానున్నాడు. మహిళల బిగ్‌బాష్ లీగ్‌లోనూ అతడు స్ట్రయికర్స్ జట్టును వరసగా రెండుసార్లు (2022, 2023) ఛాంపియన్‌గా నిలిపాడు.

# బీసీసీఐతో దోస్తీ.. టీమిండియా టైటిల్ స్పాన్సర్‌గా 'ముత్తూట్ ఫిన్‌కార్ప్'..!



ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ పంట పండనుంది. బంగారంపై రుణాలతో అందరికీ చేరువైన ఈ సంస్థ భారత క్రికెట్ నియంత్రణ మండలితో దోస్తీకి సిద్ధమైంది. పలు సంస్థలను వెనక్కి నెట్టి భారత జట్టు టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులు దక్కించుకుందీ సంస్థ. వచ్చే రెండేళ్ల పాటు టీమిండియా జెర్సీలపై ముత్తూట్ పేరు తళుక్కుమననుంది. 'బ్లూ ముత్తూట్' పేరుతో టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుందీ కంపెనీ. అయితే.. స్వదేశంలో టీమిండియా ఆడే మ్యాచ్‌లకు మాత్రమే పరిమితం కానుందని సమాచారం.క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. ప్రస్తుతం ద్వైపాక్షిక సిరీస్‌లో భారత జట్టు టైటిల్ స్పాన్సర్‌గా కంపా, ఎస్‌బీఐ లైఫ్, చాట్‌జీపీటీలు ఉన్నాయి. ఇప్పుడు వీటి సరసన ముత్తూట్ ఫిన్‌కార్ప్ కూడా చేరనుంది. రెండేళ్ల కాలానికి బీసీసీఐతో ముత్తూట్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. అంటే.. 2028 మార్చి 31 వరకూ ఈ హోదాలో కొనసాగనుందీ కొచ్చికి చెందిన ఫైనాన్స్ కంపెనీ. అయితే.. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

# దిల్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్.. కొరియాపై భారత్ విక్టరీ



టోక్యో: ఆసియా క్రీడల హాకీ ఈవెంట్‌లో ఇండియా దుమ్మురేపుతోంది. పూల్ ఏ నుంచి భారత జట్టు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఇవాళ దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా 8-2 గోల్స్ తేడాతో నెగ్గింది. భారత స్ట్రయికర్ దిల్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దిల్‌ప్రీత్‌తో పాటు అభిషేక్, శిలానంద్ లక్రా, సుఖ్‌జీత్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్, రాజిందర్ సింగ్ కూడా గోల్స్ చేశారు. ఆసియా గేమ్స్ చరిత్రలోనే తొలిసారి దక్షిణ కొరియాపై ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ఇండియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ విక్టరీతో ప్రస్తుతం పూల్ ఏ స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శనివారం జరిగే మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు జపాన్‌తో భారత్ తలపడనున్నది.

# మిక్స్‌డ్ టీమ్ స్కీట్‌లో కాంస్యం గెలిచిన అనంత్ జీత్, పరినాజ్



న్యూఢిల్లీ: జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో ఇండియాకు మరో పతకం వచ్చింది. షూటింగ్‌కు చెందిన మిక్స్‌డ్ టీమ్ స్కీట్ ఈవెంట్‌లో భారత జోడి అనంత్ జీత్ సింగ్ నరూకా, పరినాజ్ ధలీవాల్.. పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఆ బృందానికి కాంస్య పతకం వచ్చింది. ఫైనల్ రౌండ్‌లో ఇండియన్ జోడి 44 పాయింట్లు స్కోరు చేసి మూడవ స్థానంలో నిలిచింది. ఆరు సిరీస్‌ల గేమ్‌లో ఇద్దరూ మెరుగైన ప్రదర్శన ఇచ్చారు. ఓపెనింగ్ సిరీస్‌లో 14, 21, 29, 36 స్కోరు చేసిన ఆ జంట ఓ దశలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ చివరి రౌండ్‌లో 44 పాయింట్లు స్కోరు చేసి బ్రాంజ్ పతకాన్ని సొంతం చేసుకున్నారు. 138 సగటు స్కోరుతో అనంత్ జీత్, పరినాజ్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో నాలుగో స్థానంలో నిలిచారు. దీంతో ఆసియా క్రీడల్లో షూటింగ్ విభాగంలో భారత పతకాల సంఖ్య 8కి చేరింది. షూటింగ్ ఈవెంట్‌లో ఇండియాకు నాలుగు సిల్వర్, నాలుగు బ్రాంజ్ మెడల్స్ దక్కాయి.

# 'జార్జ్ క్రిష్' కథానాయిక..

దర్శకుడు శ్రీను వైట్లతో హీరో శర్వానంద్ తొలిసారి సినిమా చేస్తున్నారు. వీరి కాంబోలో 'జార్జ్ క్రిష్' సినిమా పండుగ సీజన్‌లో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరించనుంది. ఏటీవీ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తుండగా, అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 14న సంక్రాంతికి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమాలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'కపుల్ ఫ్రెండ్లీ' తో సూపర్ హిట్ అందుకున్న మానస వారణాసి ఇందులో శర్వానంద్‌కు జోడీగా కనిపించనున్నారు. టైటిల్ పోస్టర్‌ను బట్టి సినిమాలో లవ్ స్టోరీకి కీలక ప్రాధాన్యత ఉండబోతోంది. మానస పాత్ర కథలో కీలకంగా ఉండనుంది. ఫస్ట్ బూస్టర్‌ను రేపు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.





# విడుదల తేదీ వాయిదా

హీరో వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతున్న వినోదాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం -- ఏకే47' విడుదల తేదీ మారింది. తొలుత ప్రకటించిన తేదీ కంటే వారం ఆలస్యంగా, ఈ చిత్రాన్ని అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. వినోదం, కుటుంబ భావోద్వేగాల సమ్మేళనంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్ ఎస్ సంగీతం అందిస్తున్నారు.

# 'పారడైజ్' సినిమా.. కేసీఆర్ పాత్రలో ఆకట్టుకున్న ప్రియదర్శి



హైదరాబాద్ : నాని హీరోగా నటించిన 'ది ప్యారడైజ్' సినిమా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామా ప్రస్తుతం సోషల్ మీడియాలోనూ సందడి చేస్తోంది. ముఖ్యంగా ప్రియదర్శి పోషించిన ఎమ్మెల్యే శంకర్ పాత్రపై చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో ప్రియదర్శి తెలంగాణ రాజకీయ నాయకుడిని పోలిన గెటప్‌లో కనిపించినట్లు అభిమానులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆయన హావభావాలు, మాటతీరు, తెలంగాణ యాస ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.కొన్ని సన్నివేశాల్లో మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పోలినట్లు అనిపిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కేసీఆర్ ప్రసంగాల్లో కనిపించే శైలి, బాడీ లాంగ్వేజ్‌ను గుర్తు చేసేలా ప్రియదర్శి నటన ఉందంటూ అభిమానులు పోస్టులు చేస్తున్నారు. సినిమాలో ఆయన పాత్ర ఎలా సాగుతుంది? ఎలాంటి సన్నివేశాల్లో కనిపిస్తారు? అన్నది తెరపై చూడాల్సిందే. అయితే సినిమా విడుదలైన వెంటనే ప్రియదర్శి పాత్రకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.



# 'ఆ రోజు నాకు రెండో జీవితం దక్కింది'.. ఐదేళ్ల క్రితం ప్రమాదాన్ని గుర్తుచేసుకున్న సాయి దుర్గా తేజ్

మెగా హీరో సాయి దుర్గా తేజ్ జీవితంలో 2021 సెప్టెంబర్ నెలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన.. కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండి చికిత్స తీసుకున్నారు. ప్రమాదం నుంచి క్రమంగా కోలుకుని మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. ఇప్పుడు ఆ ప్రమాదం జరిగి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సాయి దుర్గా తేజ్ చేసిన భావోద్వేగ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితం ఇదే రోజున తనకు జీవితంలో రెండో అవకాశం లభించిందని సాయి దుర్గా తేజ్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు అందించిన అండ తన కోలుకునే ప్రయాణంలో ఎంతో కీలకంగా నిలిచిందని చెప్పారు. వారి ప్రేమ, ప్రార్థనలు, సందేశాలు తనకు కష్టమైన రోజుల్లో ముందుకు సాగేందుకు బలాన్ని ఇచ్చాయని గుర్తుచేసుకున్నారు.ప్రమాదంలో ఎదురైన గాయాల నుంచి తాను దాదాపు 90 శాతం వరకు కోలుకున్నానని సాయి దుర్గా తేజ్ తెలిపారు. అయితే మాటతీరు సహా కొన్ని విషయాల్లో ఇంకా పూర్తిగా మెరుగుపడేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రతిరోజూ ఒక్కో అడుగు ముందుకు వేస్తూ కోలుకుంటున్నానని పేర్కొన్నారు. కష్టమైన ప్రతి రోజు, ఎదురుదెబ్బ తగిలిన ప్రతి సందర్భం, వదిలేయడం సులభంగా అనిపించిన ప్రతి క్షణంలోనూ మీ ప్రేమే నాకు బలాన్ని ఇచ్చింది. ఐదేళ్ల తర్వాత కూడా నేను నిలబడి ఉన్నాను. పోరాడుతున్నాను.

# 'కర్ణ'గా రాఘవ లారెన్స్

పెన్ మూవీస్ అధినేత జయంతి లాల్ గడా సమర్పణలో.. ఆర్‌వీ స్టూడియోస్, శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్ అసోసియేషన్‌లో.. దర్శకుడు రమేష్ వర్మ నుంచి ఐదు భాషల్లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా ఎపిక్ 'కర్ణ'. మహాభారతంలోని మహా వీరుడు కర్ణుడి మహాగాథ మరో సారి ఆవిష్కృతం కానుంది. ఈ మహా యోధుడి పాత్రలో నటుడు రాఘవ లారెన్స్ నటిస్తున్నారు. దర్శకుడు రమేష్ వర్మ తనదైన విజన్‌తో ఈ పురాణగాథను భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరిస్తున్నారు. రూ.150 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళ, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో రూపొందుతోంది. ఐదు భాషల్లో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక ఎపిక్.. అత్యున్నత నిర్మాణ విలువలు, భారీ సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకులకు ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించేందుకు సిద్ధమవుతోంది. భారీ సెట్స్, అద్భుతమైన వరల్డ్ డిజైన్స్, భారీ



యాక్షన్ సన్నివేశాలు, అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్‌తో 'కర్ణ' ప్రపంచాన్ని ఇంతకు ముందెన్నడూ చూడని స్థాయిలో ఆవిష్కరి స్తున్నారు. మహాభారత కాలం నాటి రాజ్యాలు, యుద్ధభూ ములు, భారీ యుద్ధ సన్నివేశాలు.. ఇలా ప్రతి అంశాన్ని అత్యంత గ్రాండ్‌గా రూపొంది స్తున్నారు. నిజమైన సెట్స్ వైభవానికి అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ.. ప్రేక్షకులను కర్ణుడి ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com